అనుదినం... జనస్వరం

www.navatelangana.com


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 14-1-2024

సంపుటి : 10 సంచిక : 14 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + (వెబ్‌లో సోపతి) వెల : 8.00





సంక్రాంతి వేళ..

ఇండియా కూటమి పగ్గాలు ఖర్గే చేతికి!

ఇండియా ఫోరం నేతల వర్చువల్ భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్షాల 'ఇండియా' ఫోరం చైర్మెన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎంపికైనట్లు తెలిసింది. ఈ మేరకు శనివారం వర్చువల్‌గా జరిగిన 'ఇండియా' ఫోరం సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్ (కాంగ్రెస్), ఎంకె స్టాలిన్, కనిమొళి (డీఎంకే), సీతారాం ఏచూరి (సీపీఐ(ఎం), నితీశ్ కుమార్, లలన్ సింగ్ (జేడీయూ), అరవింద్ కేజ్రీవాల్, రాఘవ్ చడ్డా (ఆప్), లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ (ఆర్జేడీ), శరద్ పవార్ (ఎన్సీపీ), డి. రాజా (సీపీఐ), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్) తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో పలు అంశాలపై కూటమి నేతలు చర్చించారు. ప్రధానంగా త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపిణీ, బీజేపీని ఓడించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమగ్ర చర్చల అనంతరం మల్లికార్జున్ ఖర్గేను ఇండియా ఫోరం చైర్‌పర్సన్‌గా ఎంపిక చేసినట్టు జాతీయ మీడియా పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇండియా ఫోరానికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నారని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శనివారం జరిగిన భేటీలో నితీశ్ ఆ పదవిని చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. నితీష్ కుమార్ కన్వీనర్‌గా ఉండాలని సమావేశం డిమాండ్ చేసినప్పటికీ, ఆ పదవిని చేపట్టేందుకు ఆసక్తి లేదని ఆయన తన వైఖరికి కట్టుబడి ఉన్నారు. దీంతో ...13లో

మందిరంపై నిస్సిగ్గు రాజకీయం

ప్రభుత్వ పథకాలను తన గొప్పలుగా ప్రచారం



- అధికారకాంక్ష పతాక స్థాయికి చేరింది : మోడీపై ఏచూరి మండిపాటు 3లో..



నూతన పారిశ్రామిక కారిడార్‌ను ఆమోదించండి

హైదరాబాద్-నాగ్‌పూర్‌కు తుది అనుమతులివ్వండి

రాష్ట్రానికి ఎన్‌డీసీ, మెగా లెదర్ పార్క్ ఐఐహెచ్‌టీ ఇవ్వండి :

కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి పీయూశ్ గోయల్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ వయా మిర్యాలగూడ - విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్ల నిధులు విడుదలవుతాయన్నారు. కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్‌తో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మాసిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉపసంహరించుకుని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ఆయన కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు.ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. బ్రౌన్‌ఫీల్డ్ నుంచి గ్రీన్ ఫీల్డ్‌కు మార్చితే పార్క్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం ...3లో

సంక్షేమ, సౌభాగ్యాలతో తులతూగాలి

రాష్ట్ర ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం సంక్రాంతి శుభాకాంక్షలు 3లో..

రాహుల్,ఖర్గేలతో సీఎం రేవంత్ భేటీ



- ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ
- పార్టీ కోసం త్యాగం చేసినోళ్లకే మొదటి ప్రాధాన్యత
- భారత్ జోడోన్యాయ్ యాత్ర, లోక్‌సభ ఎన్నికల సన్నాహకాలపై చర్చ
- కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలతో సుదీర్ఘ మంతనాలు
- నేడు అగ్రనేతలతో కలిసి మణిపూర్ వెళ్లనున్న సీఎం, డిప్యూటీ సీఎం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం తమ సీట్లను త్యాగం చేసినోళ్లకే ఎమ్మెల్సీ స్థానాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిసింది. అలాగే సామాజిక న్యాయంతో పాటు... విద్యావేత్తలకు స్థానం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ముఖ్యనేతలకు వివరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. శనివారం సాయంత్రం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ...13లో

ప్రాణం తీసిన ప్రమాదాలు

అదుపు తప్పిన వాహనాలు

- బోల్తా పడిన ఓల్వో బస్సు.. చెలరేగిన మంటలు
- మహిళ సజీవ దహనం
- అనంతగిరిలో పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు
- పలువురికి తీవ్ర గాయాలు
- శంషాబాద్‌లో కల్వర్టు గుంతలో పడిన కారు, ఆటో, బైక్
- ఇద్దరు మృతి

వివరాలు 13లో..





(ఫైల్)

ఇటు సీఎం..అటు గవర్నర్...

ఢిల్లీలోనే ఇరువురి మకాం... కేంద్రమంత్రులతో రేవంత్ భేటీలు

సంక్రాంతి వేడుకల కోసం హస్తినకు తమిళి సై

రాజకీయ పర్యటన కాదు : గవర్నర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...ఇరువురూ సంక్రాంతి పండగ పూట దేశ రాజధాని ఢిల్లీలోనే గడపనున్నారు. ఏఐసీసీ పెద్దలు, కేంద్ర మంత్రులతో భేటీ నిమిత్తం సీఎం శుక్రవారం రాత్రే ఢిల్లీ విమానమెక్కిన సంగతి విదితమే.మరోవైపు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళి సై ఆ తర్వాత ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. అయితే తనది రాజకీయ పర్యటన కాదనీ, కేవలం సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తమే హస్తినకు వెళుతున్నానని ఆమె వివరణిచ్చారు. కాగా సీఎం రేవంత్... ఈనెల 21 వరకూ ఢిల్లీలోనే గడపనున్నారు. నామినేటెడ్ పదవులు, ఇతరత్రా అంశాలపై ఆయన చర్చించనున్నారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో పాల్గొననున్నారు. అనంతరం ఈనెల 19న లండన్ వెళ్లి, అక్కడి నుంచి 21న హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఇటు గవర్నర్, అటు సీఎం ఇరువురూ ఒకే సమయంలో ఢిల్లీకి చేరుకోవటం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక కైట్ ఫెస్టివల్

ప్రారంభించిన పర్యాటకశాఖ మంత్రి జూపల్లి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక కైట్ ఫెస్టివల్ అని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు అన్నారు. అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రుల పతంగులను ఎగుర వేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో అంతరించి పోతున్న కళలు, కళారూపాలు, ఆటలను బతికించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ...13లో



పంతంగి టోల్ గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

సింగరేణికి బలం అవుతా

కొత్త గనుల నిర్మాణానికి ఏర్పాట్లు



- మన బొగ్గుకు మంచి డిమాండ్
- ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న థర్మల్ పవర్ ఉత్పత్తి
- డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి చేయాలి
- వర్క్ కల్చర్ పెరిగితేనే అది సాధ్యం : నవతెలంగాణతో సింగరేణి సంస్థ సీఎండీ బలరాం

వివరాలు 6లో..

కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది

ఏడాది చివరికల్లా ఐదు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగు నీరు



- వర్షాకాలంలోపు చెరువుల పూడికతీత పనులు పూర్తి : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్‌పై మరో వైపు ...13లో

బకాయిలు రాక..పెట్టుబడుల్లేక..

మూతపడనున్న సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ

సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమను ఈ నెల 15నుంచి నిరవధికంగా బంద్ చేసేందుకు పరిశ్రమ యాజమాన్యం నిర్ణయించింది. సిరిసిల్లలోని పాలిస్టర్ యజమానుల సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిశ్రమను బంద్ చేస్తున్నట్టు ప్రకటించింది. యజమానుల నిర్ణయంతో ఆసాములు, కార్మికులు అయోమయానికి గురయ్యారు. ఇది సరైన విధానం కాదని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వస్త్ర పరిశ్రమ బంద్‌ను ఆపాలని కోరుతున్నాయి. దేశవ్యాప్తంగా వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతోపాటు కొత్త ఆర్డర్లు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పడం లేదని యాజమాన్యాలు చెబుతున్నాయి.

- గోడౌన్లలో లక్షలాది మీటర్ల వస్త్ర నిల్వలు
- ఈనెల 15 నుంచి బంద్‌కు యజమానుల నిర్ణయం
- అయోమయంలో ఆసాములు, కార్మికులు
- బంద్ పెట్టొద్దని వేడుకోలు

నవతెలంగాణ - సిరిసిల్ల

లక్షలాది మీటర్ల వస్త్రం గోడౌన్‌లలో పేరుకుపోయింది. కొత్తగా నూలు దారాన్ని కొని వస్త్రోత్పత్తి కొనసాగించే పరిస్థితిలో లేమని పాలిస్టర్ యజమానులు చెబుతున్నారు. గతంలో ఉత్పత్తి చేసిన వస్త్రం తాలూకు బకాయిలు గత ప్రభుత్వం నుంచి రాకపోవడంతో కొత్త పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని అంటున్నారు. సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బంద్ నిర్ణయంతో వేలాదిమంది పవర్‌లూమ్, నేత కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడనున్నారు.

కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం

బతుకమ్మ చీరల ఆర్డర్ ముగిసినప్పటి నుంచి సిరిసిల్లలో పవర్‌లూమ్ పరిశ్రమ మందకోడిగా కొనసాగుతోంది. పరిశ్రమలో ...13లో



మరమగ్గాల బంద్ సరికాదు



30సంవత్సరాల నుంచి పవర్ లూమ్స్ నడుపుతున్నాను. ఎన్నడూ లేని విధంగా ఈనెల 15నుంచి నిరవధికంగా యజమానులు బంద్ పెట్టడం సరికాదు. పాలిస్టర్ వస్త్ర పరిశ్రమపై వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. మేము జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉంది. యజమానులు ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలి.

-లక్ష్మణ్, మరమగ్గాల కార్మికుడు

తూచ్... అవన్నీ విదేశీ చిత్రాలే !

- వాటిలో మన పర్యాటక స్థలాలే లేవు
- 'రివర్స్ ఇమేజ్ సెర్చ్'లో బయటపడిన బండారం
- బీజేపీ నేతలు, ప్రముఖుల అత్యుత్సాహంతో పోయిన పరువు





న్యూఢిల్లీ : ఇటీవల ప్రధాని లక్షద్వీప్‌లో పర్యటించి, అక్కడి చిత్రాలను సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన తర్వాత ఆ దీవులకు విపరీతమైన ప్రచారం లభించింది. అనేక మంది లక్షదీవులను మాల్దీవులతో పోల్చడంతో వివాదం కూడా చెలరేగింది. మోడీ లక్షద్వీప్ పర్యటన అనంతరం ఆయనకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంతో ఇప్పుడు రెండు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలోనే పలువురు రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రముఖులు లక్షదీవుల అందాలను తెగ మెచ్చుకుంటూ పలు చిత్రాలను సామాజిక మాధ్యమాలలో షేర్ చేస్తున్నారు. ఒక్కసారి లక్షదీవులకు వెళితే జన్మ ధన్యమైపోతుందంటూ ఊదరకొట్టడం మొదలు పెట్టారు. పనిలో పనిగా కొందరు అండమాన్ నికోబార్ దీవులు, పోర్ట్ బ్లెయిర్ చిత్రాలంటూ కొన్నింటిని షేర్ చేశారు. కానీ అవన్నీ మన దేశంలోని పర్యాటక స్థలాల చిత్రాలేనా అనే విషయంపై 'ఆల్ట్ న్యూస్' పోర్టల్ కూపీ లాగగా బండారం బయటపడింది.

షేర్ చేసింది వీరే

లక్షదీవుల ఫొటోలు అని చెబుతూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు రెండు చిత్రాలను షేర్ చేసి, ఆ తర్వాత వాటిని తొలగించారు. నటుడు రణవీర్ సింగ్ కూడా ఓ ఫొటోను షేర్ చేసి, దేశంలో బీచ్ ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయో చెప్పాలంటూ నెటిజన్లను కోరారు. అయితే ఆయన కూడా ఆ తర్వాత ఆ ఫొటోను తొలగించారు. బీజేపీ ఎంపీ రవి కిషన్, క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా కొన్ని సందర్శక స్థలాల ఫొటోలను షేర్ చేశారు. తామూ తక్కువ తినలేదన్నట్లు మిత వాది అరుణ్ పుదుర్, బీజేపీ నాయకుడు తాజీందర్ బగ్గా కూడా అండమాన్ నికోబార్, లక్ష ద్వీప్, పోర్ట్ బ్లెయిర్ బీచ్ చిత్రాలను పోస్ట్ చేశారు.

అవన్నీ విదేశీ చిత్రాలే

అయితే బీజేపీ నేతలు, ప్రముఖులు షేర్ చేసిన చిత్రాలు ఎక్కడివని 'ఆల్ట్ న్యూస్' పోర్టల్ ఆరా తీసింది. లక్షద్వీప్ చిత్రాలుగా కిరణ్ రిజిజు, అరుణ్ పుదుర్ చెబుతున్నవి అలామీ స్టాక్ వెబ్‌సైట్‌లో ఉన్న ఫొటోలు. అవి ఫ్రాన్స్ పొలినేసియాలోని బోరా బోరా దీవుల నుండి తీసినవి. డ్రీమ్స్‌టైమ్ వెబ్‌సైట్‌లో కూడా ఈ ఫొటోలు ఉన్నాయి. అవి ఫ్రాన్స్ పొలినేసియా చిత్రాలంటూ కింద రాశారు కూడా. ఇక అరుణ్ పుదుర్ షేర్ చేసిన మరో ఫొటోను గూగుల్‌లో 'రివర్స్ ఇమేజ్ సెర్చ్' విభాగంలో వెతకగా అది షట్టర్‌స్టాక్ వెబ్‌సైట్‌లోనూ, అనేక స్టాక్ వెబ్‌సైట్ల లోనూ దర్శనమి చ్చింది. వాస్తవానికి అది థాయిలాండ్‌లోని తోన్సాయ్ బీచ్.

రాజకీయ లబ్ధి కోసమే


ఈ విధంగా లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, పోర్ట్ బ్లెయిర్‌లో తీసినవంటూ బీజేపీ నేతలు, ప్రముఖులు షేర్ చేసిన ఫొటోలలో ఏ ఒక్కటీ మన దేశానికి సంబంధించినది కాదని తేలిపోయింది. మొత్తం పది ఫొటోలను వారు సామాజిక మాధ్యమాలలో షేర్ చేయగా అవన్నీ వేర్వేరు వెబ్‌సైట్ల నుంచి తీసుకున్నవేనని రూఢీ అయింది. ఎన్నికలలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే రాజకీయ నాయకులు, మితవాదులు ఈ నాటకానికి తెర తీశారని, చివరికి మన దేశం పరువు తీశారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇక రణవీర్ సింగ్ షేర్ చేసిన ఫొటో విషయానికి వస్తే దానిని షట్టర్‌స్టాక్ వెబ్‌సైట్ నుండి అప్‌లోడ్ చేసినట్లు తేలింది. ఆ ఫొటో మాల్దీవులకు చెందినది. మరో చిత్రాన్ని రవి కిషన్, కిరణ్ రిజిజు, అరుణ్ పుదుర్ షేర్ చేశారు. ఆ చిత్రం 2013 లో టాప్ డ్రీమర్ అనే మ్యాగజైన్‌లో ప్రచురితమైంది. ఆ ఫొటో కూడా మాల్దీవులకు చెందినదిగా తెలిపారు.

ఈ ఫొటోనే 2012 మార్చి 21న మాల్దీవస్ అనే ఫేస్‌బుక్ పేజీలో కన్పించింది. అదే ప్రదేశంలో వేరే కోణం నుండి మరో చిత్రాన్ని 2012 ఏప్రిల్ 26న తీశారు. ఇది ఫ్లికర్ వెబ్‌సైట్‌లో కూడా కన్పించింది. 2011 నవంబర్ 14న ఈ చిత్రాన్ని తీశారని వెబ్‌సైట్ తెలిపింది.

వీరేంద్ర సెహ్వాగ్ షేర్ చేసిన చిత్రాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లోని ట్రావెల్ పేజీలో అప్‌లోడ్ చేశారు. ఫ్రెంచ్ పాలినేసిస్‌లోని బోరా బోరాలో ఈ చిత్రాన్ని తీశారు. అరుణ్ పుదుర్ షేర్ చేసిన మరో చిత్రం అబోడ్ స్టాక్ వెబ్‌సైట్‌లోనిది. ఇది థాయిలాండ్‌లోని ఫుకెట్ ప్రాంతానికి చెందిన ఫొటో. అరుణ్ పుదుర్ షేర్ చేసిన ఇంకో చిత్రం పింటరెస్ట్ నుండి తీసుకున్నది. ఈ చిత్రం కూడా థాయిలాండ్‌లోనిదే. ఇది ఆ దేశంలోని కో ఫిఫి ప్రాంతానికి చెందిన ఫొటో అని గూగుల్ మ్యాప్ బయటపెట్టింది. బీజేపీ నాయకుడు తాజిందర్ బగ్గా ఓ ఫొటోను షేర్ చేశారు. దీనిని స్టాక్ ఇమేజ్ వెబ్‌సైట్ షట్టర్‌స్టాక్ నుండి అప్‌లోడ్ చేశారని తేలింది. ఇది కూడా థాయిలాండ్‌లోని కో లైప్ బీచ్ ఫొటోయే. అరుణ్ పుదుర్ షేర్ చేసిన మరో ఫొటో అలామీ వెబ్‌సైట్ నుండి తీసుకున్నది. దీనిని 2017 మే 23న ఓ కంట్రిబ్యూటర్ ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ ఫొటో ఇండోనేషియాలోని లెంబాన్‌గన్ దీవుల సమీపంలో హిందూ మహా సముద్రంలోనిదని తేలింది.

రాజకీయ లబ్ధి కోసమే



ఈ విధంగా లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, పోర్ట్ బ్లెయిర్‌లో తీసినవంటూ బీజేపీ నేతలు, ప్రముఖులు షేర్ చేసిన ఫొటోలలో ఏ ఒక్కటీ మన దేశానికి సంబంధించినది కాదని తేలిపోయింది. మొత్తం పది ఫొటోలను వారు సామాజిక మాధ్య మాలలో షేర్ చేయగా అవన్నీ వేర్వేరు వెబ్‌సైట్ల నుంచి తీసుకున్నవేనని రూఢీ అయింది. ఎన్నికలలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే రాజకీయ నాయకులు, మితవాదులు ఈ నాటకానికి తెర తీశారని, చివరికి మన దేశం పరువు తీశారని పరిశీలకులు వ్యాఖ్యా నిస్తున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే!

- ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేయాలని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో కె చంద్రశేఖర్ అధ్యక్షతన ' పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల, ప్రభుత్వ సొమ్మును కార్పొరేట్లకు దారాదత్తం చేసేందుకే కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారనీ, అందుకే దీన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగికి పెన్షన్ అనేది చాలా అవసరమని నొక్కి చెప్పారు. పాత పెన్షన్ విధానం అనేది ప్రభుత్వ బాధ్యతతో ఉంటుందనీ, కొత్త విధానం మార్కెట్ ఒడుదొడుకులపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. దాంతో ఉద్యోగులకు ఉపయోగం లేదన్నారు. గత ప్రభుత్వం ఈ విషయంలో ఉద్యోగులను మభ్యపెట్టిందని విమర్శించారు. పదేండ్లుగా చేసిన పోరాటాల వల్ల ఒక ప్రజాస్వామిక ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ సర్కారులో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు రావటం ఉద్యోగులకు ఎంతో ప్రయోజన కరమని వివరించారు. అందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోనే ఈ అంశాన్ని చేర్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కాకపోతే..బీఆర్ఎస్ నేతలు కేవలం నెల రోజుల ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం 2014నుంచి 18 వరకు ఇచ్చిన 86 హామీలు అమలు చేయలేదనీ,2018నుంచి 23 వరకు 16 హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మర్చిపోయి..నెల రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆ పార్టీ పెద్దలు అనైతిక విమర్శలు చేస్తున్నారని తెలిపారు. దీన్ని ఉద్యోగులు గమనించాలని కోరారు. కార్యక్రమంలో ఇంటర్ జేఏసీ నాయకుడు మధుసూదన్ రెడ్డి, పాత పెన్షన్ సాధన సమితీ కో-ఆర్డినేటర్ కృష్ణమూర్తి, వెంకటనారాయణ,ప్రసన్న కుమార్,టీపీటీఎఫ్ రవీందర్ తదితర ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడారు.

దొంగలున్నారు.. జాగ్రత్త

- కాలనీలు, బస్తీలు, శివారు గ్రామాల వద్ద గస్తీని పెంచాలి :

రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లకు డీజీపీ ఆదేశాలు

నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణాల నుంచి వేలాది మంది గ్రామాలకు తరలుతున్న వేళ దొంగలు విజృంభించే అవకాశ మున్నదనీ, ఈ విషయంలో స్థానిక పోలీసులు అప్రమత్తంగా మెలగా లని రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవిగుప్తా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు రావటంతో హైదరాబాద్ మహానగరమే గాక ఇతర పట్టణాల నుంచి వేలాది మంది గ్రామాలకు తరలి వెళ్తున్న విషయం తెలిసిందే. వారు దాదాపు నాలుగు నుంచి ఐదు రోజుల పాటు తమ ఇండ్లకు తాళాలు వేసి వెళ్తున్న అవకాశాన్ని అదునుగా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశమున్నదని సీఐడీ విభాగం సైతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లకు హెచ్చరికలు జారీ చేసినట్టు సమా చారం. ఈ నేపథ్యంలో కాలనీలు, బస్తీలు, మారుమూల గ్రామాలలో చోరులకు అవకాశమి వ్వకుండా స్థానిక పోలీసులు ప్రతిరోజూ గస్తీని నిర్వహించాలని డీజీపీ కోరినట్టు తెలిసింది. ముఖ్యంగా, దూరంగా విసిరివేసినట్టు ఉన్న ఇండ్లను దొంగలు టార్గెట్ చేసుకునే అవకా శమున్నదని ఆయన హెచ్చరిం చినట్టు సమాచారం. అలాగే, గ్రామాలకు వెళ్తున్నవారు తమ పక్కవాళ్లకు చెప్పటమో, స్థానిక పోలీసులకు సమాచారమివ్వటమో చేయాలని ఆయన సూచించారు. గ్రామాలకు వెళ్లినవారు తిరిగి వచ్చేంత వరకు స్థానిక పోలీసులు అప్రమత్తంగా మెలగాలనీ, ముఖ్యంగా పేరు మోసిన దొంగల ముఠాల కదలికలపై కన్నేసి ఉంచాలని ఆయన అన్ని జిల్లాల ఎస్పీలు, నగర సీపీలను ఆదేశించారు.

రెండూ ఎదురు దెబ్బలే !

తగ్గిన పారిశ్రామిక ఉత్పత్తి

- పెరిగిన ద్రవ్యోల్బణం



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థకు రెండు ఎదురు దెబ్బలు తగిలాయి. గత సంవత్సరం నవంబరులో దేశ పారిశ్రామికాభివృద్ధి ఎనిమిది నెలల కనిష్ట స్థాయికి పడిపోయి 2.4%కి చేరింది. అక్టోబరులో 16 నెలల గరిష్ట స్థాయికి...అంటే 11.6%కి చేరిన పారిశ్రామికాభివృద్ధి ఒక్కసారిగా పడిపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇక ద్రవ్యోల్బణం గత డిసెంబరులో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరి 5.69%గా నమోదైంది.

ఉత్పాదక రంగం పనితీరు అధ్వాన్నం

ఉత్పాదక రంగం పనితీరు అధ్వాన్నంగా ఉండడమే పారిశ్రామిక ఉత్పత్తి తగ్గడానికి ప్రధాన కారణం. గత నవంబరులో ఈ రంగంలో 1.2% వృద్ధి మాత్రమే నమోదైంది. అంతకుముందు ఏడు నెలల కాలంలో నమోదైన వృద్ధితో పోలిస్తే ఇది బాగా తక్కువ. అదే నెలలో వినియోగ వస్తువుల ఉత్పత్తి 5.4% తగ్గిపోయింది. కోవిడ్ మహమ్మారి రెండోసారి విరుచుకుపడిన 2021 జూన్ తర్వాత వినియోగ వస్తువుల ఉత్పత్తి ఇంత దారుణంగా పడిపోవడం ఇదే మొదటిసారి. అదే విధంగా నవంబరులో విద్యుదుత్పత్తి కూడా బాగా తగ్గింది. గత సంవత్సరం ఫిబ్రవరి తర్వాత విద్యుదుత్పత్తి ఇంతగా తగ్గడం కూడా ఇదే మొదటిసారి. అయితే గత అక్టోబరులో విద్యుదుత్పత్తిలో 20.4% వృద్ధి నమోదు కావడం విశేషం.

ఉత్పాదక రంగంలో మొత్తం 23 విభాగాలు ఉండగా వాటిలో ఆరు మాత్రమే నవంబరులో వృద్ధిని నమోదు చేశాయి. వృద్ధి నమోదు చేసిన విభాగాలలో కోక్, రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు (14.2%), ఇతర రవాణా పరికరాలు (9.8%), మోటారు వాహనాలు (9.2%) ఉన్నాయి.

పెరుగుతున్న రిటైల్ ద్రవ్యోల్బణం

గత సంవత్సరం డిసెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం అధికంగానే ఉన్నప్పటికీ రిజర్వ్‌బ్యాంక్ నిర్దేశించిన 6% గరిష్ట పరిమితిలోనే ఉంది. సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకూ రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ పరిమితిలోనే ఉండడం కొంత ఊరట కలిగించే విషయం. ఆహారధాన్యాలు,

9 రాష్ట్రాలలో అధిక ద్రవ్యోల్బణం

జాతీయ సగటుతో పోలిస్తే గత డిసెంబరులో తొమ్మిది రాష్ట్రాలలో అధిక ద్రవ్యోల్బణ రేటు నమోదైంది. 2022తో పోలిస్తే భారతీయుల సగటు జీవన వ్యయం (ద్రవ్యోల్బణం) 5.69% పెరిగింది. ఒడిషాలో 8.73%, గుజరాత్‌లో 7.07%, రాజస్థాన్‌లో 6.95% పెరిగింది. హర్యానా, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర, పంజాబ్, బీహార్ రాష్ట్రాలు కూడా జాతీయ సగటు కంటే అధిక ద్రవ్యోల్బణ రేటును నమోదు చేసుకున్నాయి.

ఈ రాష్ట్రాలలో ద్రవ్యోల్బణ రేటు 5.89% నుండి 6.72% వరకూ నమోదైంది. రాష్ట్రాల వారీగా చూస్తే హర్యానాలో 6.72%, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో 6.65%, మహారాష్ట్రలో 6.08%, పంజాబ్‌లో 5.95%, బీహార్‌లో 5.89% ద్రవ్యోల్బణ రేటు నమోదైంది.

మార్కెట్ పరంగా భారత్‌కు సన్నిహితంగా ఉండే పలు దేశాలలో కూడా ద్రవ్యోల్బణం 4% కంటే అధికంగానే ఉంది. బ్రెజిల్, రష్యా, దక్షిణాఫ్రికా దేశాలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. రష్యాలో 7.5%, దక్షిణాఫ్రికాలో 5.5%, బ్రెజిల్‌లో 4.62% ద్రవ్యోల్బణం నమోదైంది. చైనాలో ధరలు తగ్గడంతో అక్కడ ద్రవ్యోల్బణ రేటు -0.3%గా ఉండడం గమనార్హం. అభివృద్ధి చెందిన దేశాలలో ఫ్రాన్స్ 4% కంటే ఎక్కువ ద్రవ్యోల్బణాన్ని నమోదు చేసింది.

కూరగాయల ధరలు తగ్గినప్పటికీ ఆహార వస్తువుల ధరల్లో పెరుగుదలే రిటైల్ ద్రవ్యో ల్బణం పెరగడానికి కారణమైంది. మొత్తంమీద ఆహార ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గత నవంబరులో 8.70%గా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం డిసెంబరు నాటికి 9.53%కి పెరిగింది.

డామిట్! జాతకం అడ్డం తిరిగితే!?

(18వ శతాబ్దంలో గిరీశం స్వగతం)

గిరీశం పలుకులు...

ఆరెస్బీ



గిరీశం : చక్రవర్తి జాతకం అడ్డం తిరిగితే మొత్తం కథంతా అడ్డం తిరుగుతుంది. లుబ్ధావధాన్లలా మా రాజుకీ జాతకాల పిచ్చి. దాన్ని తప్పుపట్టలేం. దండయాత్ర చేసే ముందు ఏ రాజైనా ముహూర్తాలు గట్రా చూసుకుంటాడు. అయితే మా చక్రవర్తికున్న జబ్బేంటంటే జాతకం ఎలా ఉన్నా దేవుడు తన పక్కనే ఉంటాడని ఆయన నమ్మకం. నీ పూర్వ జన్మ సుకృతాలను బట్టో, ఈ జన్మలో చేసిన కర్మలను బట్టో నీ గెలుపోటములుంటాయని స్వయానా శంకరాచార్యులవారు చెప్పినా నమ్మడు. కర్మేంద్రియాలను, జ్ఞానేంద్రియాలను కంట్రోల్లో పెట్టుకోగలుగుతున్నాను కాబట్టి 'గీత'లో చెప్పినట్టుతాను శ్రేష్ఠుడనంటాడు మా చక్రవర్తి... ఇలా ఆలోచిస్తూ... ఆలోచిస్తూ రామప్పంతులు ఇంటిదాకా వచ్చేశాడు.

రామప్పంతులు: (లోపలుండే వ్యక్తితో పాటు రోడ్డోపోయేవారిక్కూడా వినపడేలా) " కొత్త జాతకాలు బనాయించడం పెద్ద కష్టమేం కాదు" బిగ్గరగా అని ఈ లోపు నన్ను చూసి కొద్దిగా గొంతు తగ్గించి " మా సిద్ధాంతిని కొద్దిగా దువ్వితే చక్రవర్తి జాతకం చూసి 'దేవుళ్ళని ఇంకా ఉపయోగిస్తే విజయలక్ష్మి పట్టుపడ్డట్టేనన్నాడట! రాజుకి చర్రున కోపమొచ్చిందట! " మధ్యలో ఈ విజయలక్ష్మి ఎవత్తయ్యా" అని కసిరాడట!

ఆయన వెనకే బయటికొచ్చిన **మధురవాణి :** ఆయన కూడా ఒకానొక వ్యక్తిలా యాంటి నాచ్చి కాబోలు! అనింది. గిరీశం గతుక్కుమన్నాడు. ఇదంతా విననట్టే రామప్పంతులు చెప్పుకుపోతున్నాడు.

రామప్పంతులు : చక్రవర్తి ఆస్థానంలో ఒక సిద్ధాంతుల టీమే తగులబడింది. దేవుడు మేలు చేయబట్టి ఆ బృందంలో మా వూరి వాడొకడున్నాడు. ఆ శాస్త్రుర్లతో అటువైపు నుండి ఒక ముక్తాయింపు వేయించా. అందరి నోళ్ళలో ఒకే పాట పాడించే సరికి మా చక్రవర్తికి గట్టి నమ్మకం కుదిరింది. రానున్న యుద్ధంలో గెలుస్తానని ! సహజంగానే ఆయన 'పరివారం' ఎప్పట్నుండో అదే పనిలో ఉంది.

మధురవాణి : ఈ యుద్ధంలో రాజు గెలవడం అవసరమా?

రామప్పంతులు: ప్రతిదాన్లో వేలెట్టి కెలికేయకు. ఈ రాచ వ్యవహారాలు ఆడాళ్ళకేం తెలుస్తాయి? అని కసిరాడు.

మధురవాణి : మీకుపయోగపడే సలహా చెప్పినపుడు 'ఆడ బృహస్పతి'వని కీర్తించి, ఇపుడు ఆడదాన్నని తీసి పడేస్తారా? అంటూ గిర్రున వెనక్కి తిరిగింది.

గిరీశం (లోపల) బతికాం రా దేవుడా! ఇది నా మీద పడలేదు అనుకుంటూండగానే " లోనికి దయచేస్తారా శ్రీమాన్ గిరీశంగారూ!" అన్నది. గిరీశం, రామప్పంతులు ఇద్దరూ ఒకే సారి చస్తిమి! కదా అనుకున్నారు.

రామప్పంతులు: మా గిర్రడ్ని పిలిస్తే నన్నూ పిలిచినట్టే! ఎక్కడ్లేని చుట్టరికం కలుపుకుంటూ వగలుపోయాడు రామప్పంతులు. వింతేంటంటే అసలు విషయం అది కాదని ఆ ముగ్గురికీ తెలుసు. ముగ్గురూ లోనికి నడిచారు.

మధురవాణి : పరువు వీధుల్లో పోవడమెందుకని గౌరవ పురుష పుంగవులిద్దరూ లోనికి వేంచేసి నందుకు ధన్యవాదాలంటూ వ్యంగ్యంగా ఓ దెబ్బ కొట్టింది. రూం మధ్యలో ఉన్న బల్లపై పద్మాసనం వేసుక్కూచుని ఆ మధ్య ఒక సినిమా హీరోలా (ఇప్పుడు చెప్పండ్రా అబ్బాయిలూ తప్పు) వాట్ టు డూ? వాట్ నాట్ టు డూ? అని నిలదీసింది.

రామప్పంతులు: మన చక్రవర్తి యుద్ధంలో గెలవడం నీకు ఇష్టం లేదా? శత్రుదేశ ఏజెంటు నా నేనుంచుకున్నది? ఎంత అపకీర్తి నాకు. సాటి కులస్తుల్లో? అంటూ నోరు నొక్కుకున్నాడు.

మధురవాణి : అవునవును! మీ ఇద్దరి కీర్తి గురించి మీ అగ్రహారంలో పెద్ద చర్చే జరుగుతోందట! అన్నది వెటకారంగా. శత్రువులపై కత్తులూ, డాల్లూ పట్టుకు దండెత్తి గెలిస్తే నేనూ ఒప్పుకుంటా. దేవుళ్ళని వాడుకుని యుద్ధమేంటి మహాశయా! అనింది.




రామప్పంతులు : ఇదంతా రాక్షస సంహారార్థమే. క్షీరసాగర మదన కాలం నుండీ జరుగుతున్న వ్యవహారమేనని మొన్న రాత్రంతా నీకు చెప్పినా చెవికెక్కించుకున్నావు కావు. దేవుళ్ళసాయం లేకుండా ఎక్కడైనా రాక్షస సంహారం సాధ్యమైందనుకున్నావా?

మధురవాణి : జరిగే యుద్ధం నిజంగా రాక్షసుల మీదేనా? సాటి మనుషుల మీదనా? మన రాజు ప్రజలకి చేసిన మంచి వారికి అనుభవంలోకొస్తే ప్రజలు శత్రురాజులపై తిరగబడరా? అప్పుడు గెలుపు ఇంకా సులువు కదా. అసలు మనదేశంలో ప్రజలు సుఖంగా ఉన్నారా? పంటల్లేక రైతులేడుస్తూంటే, పనుల్లేక కూలీలు ఏడుస్తున్నారు. దుశ్శాసనులు, కీచకులు దేశంలో పేట్రేగిపోతున్నారు. వీళ్ళ బాధలే దేశ బాధలు మహాశయా! అయినా నాకర్థంకాక అడుగుతున్నా మన రాజుగారి వెనకాల ఆ ఇద్దరు బాన కడుపుల జగత్‌సేట్‌లు ఎవరండి? భక్తిని, పూజనీ కూడా వ్యాపారమయం చేశారు అలాంటి వారందరూ కలిసి. యుద్ధంలో మన చక్రవర్తి గెలుపోటములు మన జనం సమస్యలు పరిష్కారం చేయటంపై ఆధారపడి ఉండాలి. రాజు గెలిచి జనం ఓడిపోవాలనా మీరిద్దరూ కోరేది?

ప్రచారం మీదే ధ్యాస

ఇదే మోడీ తీరు

- తను చదువుకున్న స్కూల్ నుంచి రైళ్ల వరకు.. దేనిని వదలని ప్రధాని
- తన ఫోటోలు, పేరు విపరీతంగా ప్రచారం కావటానికి విపరీత ప్రయత్నాలు
- మోడీని దేవుడిగా కీర్తిస్తూ.. ఆలయాలు నిర్మిస్తూ బీజేపీ నాయకుల వింత చర్యలు



న్యూఢిల్లీ : ప్రధాని మోడీకి ప్రచారం మీద ఉన్న ధ్యాస గురించి వేరే చెప్పనక్కర్లేదు. కార్యక్రమం, ప్రదేశం, సందర్భం ఏదైనా.. తాను హైలట్ అవ్వటమే ఆయనకున్న అలవాటు. కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొదలుకొని ఇప్పటి వరకు మోడీ ఇదే తరహా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ఇందుకు చిన్నతనంలో తాను విద్యనభ్యసించిన పాఠశాలను సైతం మోడీ వదలలేదు. ఆ ప్రాథమిక పాఠశాలకు పవిత్రమైన 'ప్రేరణ స్థల్' (ప్రేరణ ప్రదేశం)గా పేరు పెట్టారు. విద్యార్థులను అధ్యయన పర్యటనలకు వివిధ రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్నారు. మోడీ రేడియో షో మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌కు గుర్తుగా రూ.100 నాణెం తీసుకురావటం గమనార్హం. తన పేరు మీద ఉన్న నమో భారత్ రైలును మోడీ స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. అలాగే, కమలంలో కొత్త జాతికి మోడీ పేరు పెట్టారు. స్వంత రాష్ట్రం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల క్రికెట్ స్టేడియానికి సర్దార్ పటేల్ పేరుండేది. అయితే ఆ పేరును మార్చి మోడీ పేరును పెట్టటం గమనార్హం.

'మోడీ సెల్ఫీ స్టాండ్'లు కూడా ఎక్కువగా కనిపించే మోడీ ప్రచార పర్వంలో ఒక భాగం. రాబోయే కొద్ది నెలల్లో, బీజేపీ నేతృత్వంలోని కార్పొరేషన్‌లు, పౌర సంస్థల వద్ద కూడా ఈ సెల్ఫీ పాయింట్లు వచ్చే అవకాశాలున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద మోడీ బొమ్మ ఉంటుంది. వీటిని ఇప్పటికే రైల్వే స్టేషన్లు, విశ్వవిద్యాలయాలకు వ్యాప్తి చెందించటం గమనార్హం. అయితే, అనేక చోట్ల పౌర, సామాజిక సంఘాల నాయకుల నుంచి ప్రతిఘటన ఎదురైంది. అయితే, అత్యంత ఆందోళనకరమైన విషయమేమిటంటే.. ఈ మోడీ సెల్ఫీలు, ఇతర 'కాషాయ' చిహ్నాలను రాజకీయాలతో సంబంధంలేని మిలిటరీ సంస్థలకూ వ్యాప్తి చేయటం. దేశవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇతర సైనిక సంస్థలు మోడీ ఫోటోను కలిగి ఉండవచ్చనీ, జియో-ట్యాగ్ చేయబడిన 822 సెల్ఫీ పాయింట్లను ఇన్‌స్టాల్ చేయాలని గతేడాది అక్టోబర్‌లో రాసిన లేఖలో రక్షణ మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని వివరించింది.

చివరిసారిగా మోడీ ప్రసంగించిన సంయుక్త కమాండర్ల సమావేశం భోపాల్‌లోని కుషాభౌ ఠాక్రే సెంటర్‌లో జరిగింది. ఇక్కడి గేటు వద్ద మోడీ చిత్రపటం ఉన్నది. భద్రతా బలగాల విషయాల్లో రాజకీయాలు ఉండకూడదనీ, వీటిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఆర్మీ మాజీ చీఫ్ వేద్ ప్రకాశ్ మాలిక్ అన్నారు. సైన్యాన్ని రాజకీయం చేసే ప్రయత్నాలను ఆయన నిలదీశారు. ఇటువంటి పరిణామాలు బలగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని అడ్మిరల్ అరుణ్ ప్రకాష్ అన్నారు.

బీజేపీలో 'మోడీ' నామస్మరణ

ఇక బీజేపీలో 'మోడీ' నామస్మరణ తీవ్రమయింది. పార్లమెంట్‌లో 2021లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా బీజేపీ సభ్యులు మోడీని 420 సార్లు ప్రస్తావించారు. ఒక బీజేపీ ఎంపీ అయితే మోడీని దేవుడి అవతార మని ప్రశంసించారు. అలాగే, యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలోని ఒక సీనియర్ మంత్రి మోడీని దేవుని అవతారంతో పోల్చారు.

యూపీలోని కౌశాంబిలో మరొక ఆలయం ఉన్నది. ఇక్కడ మోడీ శివునితో పాటు పూజించబడ్డారని నివేదించబడింది. ఒక బీజేపీ నాయకుడు పూణెలో మోడీ ఆలయాన్ని నిర్మించాడు. యూపీలోని మీరట్‌లో రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో ఐదు ఎకరాల స్థలంలో 100 అడుగుల మోడీ విగ్రహంతో ఆలయం రాబోతున్నట్టు సమాచారం.జన్ ఔషధి ఔట్‌లెట్‌ల మాదిరిగానే బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని పీఎంజీకేఏవై రేషన్ షాపుల్లో కూడా మోడీ చిత్రాలను ప్రదర్శించే చర్యలు చోటు చేసుకున్నాయి.

మోడీకి ఆలయాలు

మోడీ దేవుడనీ, ఆయన భక్తులు ఆయనకు ప్రార్థనలు చేసి, మొక్కులు చెల్లించుకునే ఆలయాలు కూడా నిర్మించిన ఘటనలున్నాయి. రాజ్‌కోట్‌లో మోడీని ప్రధాన దేవుడిగా భావించి ఒక ఆలయాన్ని నిర్మించారు. అలాగే, ఒక విగ్రహానికి 3,000 డాలర్ల కంటే ఎక్కువ ఖర్చైందని సమాచారం. ప్రధానిగా ఎన్నికైన తొలి నాళ్లలో ఇది జరిగింది. దీనిపై విదేశాల్లో దుష్ప్రచారం రావటంతో మోడీ తన అసంతృప్తిని సైతం వెల్లడించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

దేవుడి అవతారమంటూ..

బీజేపీ జాతీయ కార్యవర్గం తీరు కూడా ఇలాగే ఉన్నది. శివుడిలాగే మోడీ కూడా పార్టీపై ప్రతిపక్షాల దాడిని భరించి, భారత్‌తో పాటు ప్రపంచంలోనే అత్యున్నతమైన, అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడయ్యారని బీజేపీ జాతీయ కార్యవర్గ తీర్మానం పేర్కొన్నది. ప్రజలు మోడీని రాముడు, కృష్ణుడి అవతారంగా భావిస్తారని తిరేంద్ర సింగ్ రావత్ ఉత్తరాఖండ్ సీఎంగా ఉన్న సమయంలో అన్నారు. మోడీ విష్ణువు 11వ అవతారమనీ బీజేపీ అధికార ప్రతినిధి అవధూత్ వాఘ్ తెలిపారు. బీజేపీ నాయకుడు కమల్ పటేల్ మోడీని నిరాశ వాతావరణం అంతం చేయటానికి జన్మించిన భగవంతుని అవతారంగా అభివర్ణించారు. మోడీలో దేవుని జాడలు ఉన్నాయనీ, ఆయన "అతీంద్రియుడు" అని శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెప్పారు. హిమాచల్ మంత్రి ఒకరు మోడీని శివుని అవతారంగా కీర్తించారు. ఇక గుజరాత్‌లో మోడీని బంగారు కడ్డీల్లో పెట్టి పూజించడం మొదలుపెట్టారు. 'అవతార్ పాత్ర'ను ఆమోదిస్తూ..మహిళలకు సాధికారత కల్పించేందుకు దేవుడు నన్ను ఎంచుకున్నాడని మోడీ చెప్పటం గమనార్హం.



సంక్షేమ పథకాలనూ వదల్లేదు

సంక్షేమ పథకాలను సైతం మోడీ విడిచిపెట్టలేదు. పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్ పథకం వంటి రెండు డజన్ల కంటే ఎక్కువ పథకాల పేర్లు 'పీఎం' పేరును కలిగి ఉంటాయి. వీటన్నిటిలోనూ ప్రధాని మోడీ ఫోటో కనబడే విధంగా ప్రచారానికి దిగటం గమనార్హం.

మందిర నిర్మాణంపై నిస్సిగ్గు రాజకీయం

- ప్రభుత్వ పథకాలను తన గొప్పలుగా చెప్పుకుంటున్నారు
- అధికార కాంక్ష పతాక స్థాయికి చేరింది : మోడీపై ఏచూరి మండిపాటు



న్యూఢిల్లీ : రామ మందిర నిర్మాణాన్ని బీజేపీ నిస్సిగ్గుగా, బహిరంగంగా రాజకీయం చేస్తోందని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలను తన గొప్పలుగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కాషాయ పతాకం నేపథ్యంతో ప్రధాని మోడీ ఉన్న ఓ చిత్రాన్ని ఏచూరి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

ఐదు వందల కిలోమీటర్ల మెట్రో, 51 కోట్ల బ్యాంక్ ఖాతాలు, నాలుగు కోట్ల ఉచిత ఇళ్లు, 315 వైద్య కళాశాలలు, 45 కోట్ల ముద్ర రుణాలు, 220 కోట్ల ఉచిత టీకాలు, 11 కోట్ల కుటుంబాలకు పైపుల ద్వారా నీరు, పది వేల జన్ ఔషధి కేంద్రాలు, 10 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లు, 70 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు అందించిన తర్వాత రామమందిరాన్ని నిర్మిస్తున్నారని వివరిస్తూ కాషాయ పతాకం నేపథ్యంతో ప్రధాని మోడీ ఫొటోతో కూడిన చిత్రం వివిధ సామాజిక మాధ్యమ వేదికలలో వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఏచూరి షేర్ చేస్తూ 'ఇది ఎన్నికల ప్రయోజనాల కోసం రామ మందిర నిర్మాణాన్ని నిస్సిగ్గుగా, బహిరంగంగా రాజకీయం చేయడం కాక మరేమిటి? ఇది ప్రజల విశ్వాసాలను, మతపరమైన భావోద్వేగాలను పూర్తిగా దుర్వినియోగం చేయడం, అవమానించడమే' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజల శ్రేయోభిలాషిగా తనను తాను ప్రచారం చేసుకునేందుకు ప్రధాని మోడీ ప్రభుత్వ పథకాలు, నిధులను వాడుతున్నారు. తానో ధార్మికవాదినని చెప్పుకుంటున్నారు. మోడీ ప్రచారానికి మోసపూరిత వాదనలే ఆధారం. అధికారం, ఆధిపత్యం పొందాలన్న ఆకాంక్ష పతాక స్థాయికి చేరింది' అని మండిపడ్డారు.

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అందిన ఆహ్వానాన్ని ఏచూరి గతంలోనే తిరస్కరించారు. మతం అనేది వ్యక్తిగతమని, దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఓ సాధనంగా వాడరాదని సీపీఐ (ఎం) అభిప్రాయపడుతోంది.

కాంగ్రెస్‌కు ఓబీసీల అండ

- కులగణన చేపడతాం : రాష్ట్రాల ప్రతినిధులకు రాహుల్‌గాంధీ హామీ


నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



కాంగ్రెస్‌పార్టీకి ఓబీసీలు మద్దతు ఇవ్వాలనీ, అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. శనివారం 29 రాష్ట్రాలకు చెందిన ఓబీసీ సంఘాల ప్రతినిధులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ అఖిలభారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య నేతృత్వం న్యూఢిల్లీలోని రాహుల్‌గాంధీ నివాసంలో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. జస్టిస్ ఈశ్వరయ్యతో పాటు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కూడా దేశంలో ఓబీసీల స్థితిగతులను వివరించారు. కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం తమ సమస్యల్ని ఏమాత్రం పట్టించుకోకుండా క్రీమీలేయర్ విధిస్తూ అన్యాయం చేస్తున్నదని తెలిపారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉన్నదని ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ భరోసా ఇచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ చంద్రశేఖర్, బెల్లయ్య నాయక్, గోమాస శ్రీనివాస్, డాక్టర్ రవి, జనగాం రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మూత్రం కలిపిన కూల్‌డ్రింక్‌ను తాగించారు !

తమిళనాడు నేషనల్ లా యూనివర్శిటీలో దారుణం



తిరుచి : పెత్తందారి కులాలకు చెందిన తోటి విద్యార్థులు మాయ మాటలతో మోసగించి దళిత విద్యార్థి చేత మూత్రం తాగించిన దారుణ ఘటన తమిళనాడులోని నేషనల్ లా యూనివర్శిటీ (టిఎన్‌ఎన్‌ఎల్‌యు)లో చోటుచేసుకుంది. దీనిపై సదరు దళిత విద్యార్థి చేసిన ఫిర్యాదుపై టిఎన్‌ఎన్‌ఎల్‌యు విచారణ చేపట్టింది. ఫైనల్ ఇయర్ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం సందర్భంగా కాలేజీ ఆవరణలోనే ఈ నెల 6న ఈ దారుణం చోటుచేసుకుంది. మూత్రాన్ని కలిపిన కూల్ డ్రింక్‌ను ఫైనల్ ఇయర్ దళిత విద్యార్థిచే అతని సహచర విద్యార్థులు ఇద్దరు తాగించారు. మరుసటి రోజు జరిగిన మోసం తెలుసుకున్న వెంటనే సదరు విద్యార్థి ఫ్యాకల్టీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ముగ్గురు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో ర్యాగింగ్ నిరోధక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపడుతున్న రిజిస్ట్రార్ బాలకృష్ణన్ తెలిపారు. ఈ నెల 18న కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. నివేదికలోని అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

పారిశ్రామిక కారిడార్‌ను ఆమోదించండి



(మొదటిపేజీ తరువాయి)

చేసినందున రాష్ట్రానికి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్స్/ టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం (ఐఐహెచ్‌టీ) మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్‌టీ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ, సౌభాగ్యాలతో తులతూగాలి

రాష్ట్ర ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మకర సంక్రాంతి పర్వదినాన రాష్ట్ర ప్రజలు సంక్షేమ సౌభాగ్యాలతో తులతూగాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం వారు వేర్వేరు పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం సరికొత్త మార్పుకు నాంది పలకాలనీ, భోగ భాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని కోరారు. వరి ధాన్యం ఇంటికి చేరిన వేళ, కొత్త పంటతో చేసుకునే తీపి పరమాన్నాలను కుటుంబ సభ్యులు ఆనందంగా ఆస్వాదించాలని ఆకాంక్షించారు. హరిదాసుల కీర్తనలు, డూడూ బసవన్నల దీవెనలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, వేకువజామునే జంగమదేవరల జే గంటల మధ్య సంక్రాంతి శోభ ఉట్టి పడేలా ప్రజలంతా సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో తులతూగాలని కోరుకున్నారు.

కూలి పెంచేదెప్పుడు

- గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో హమాలీల వెట్టిచాకిరీ
- ఏడేండ్లుగా పెంచని కూలి రేట్లు
- పొద్దంతా పనిచేసినా గిట్టడం లేదంటున్న కార్మికులు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పండ్ల బస్తాలు మోసీ మోసీ హమాలీ కార్మికుల భుజాలు అరుగుతున్నాయి. బతుకు బండిని లాగడం కోసం ఎంత బరువైనా మోస్తూ హమాలీలు తమ చెమట చుక్కలను చిందిస్తున్నారు. అయినా వాళ్ల కష్టానికి ఫలితం దక్కడం లేదు. అన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నా ఏడేండ్లుగా హమాలీల కూలి రేట్లు మాత్రం పెరగడం లేదు. వారి గోస ఎవరికీ చెప్పుకునే పరిస్థితి కూడా లేదు. ప్రభుత్వం తమ గోడు విని కూలి రేట్లు పెంచాలని హమాలీలు కోరుతున్నారు. గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ హమాలీ కార్మికుల కష్టాలపై 'నవతెలంగాణ' కథనం.

రంగారెడ్డి జిల్లాలోని గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో సుమారు 10వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. రెగ్యులర్‌గా ఆరు వేల మంది హమాలీ కార్మికులు పనిచేస్తారు. ఇక్కడ పనిచేసే కార్మికుల్లో అత్యధికులు వలస కార్మికులు. వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వారే. అయితే మార్కెట్‌లో ప్రతి రెండేండ్లకు ఒకసారి కూలి రేట్లు పెంచాల్సి ఉంది. కానీ కమీషన్ ఏజెంట్లతో కుమ్మక్కైన అధికారులు కార్మికుల సమస్యలను గాలికి వదిలేశారు. కార్మికులతో చర్చలు జరిపి కూలి రేటు పెంచాల్సిన అధికారులు దాటవేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ మార్కెట్ గతంలో కొత్తపేటలో ఉండగా.. బాటసింగారానికి తరలించారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతోంది.

2017లో సంబంధిత అధికారులు కార్మికులతో చర్చలు జరిపారు. అప్పుడు పెంచిన హమాలీ రేట్లే నేటికీ కొనసాగుతున్నాయి. అయితే, కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం కూలి రేట్లు పెంచితే 75 శాతం పెరగాల్సి ఉంది. దాంతో అధికారులు కూలిరేట్ల పెంపుపై స్పందించడం లేదు. మామిడి టన్ను అన్‌లోడు చేస్తే రూ.150, ఆపిల్ రూ.90, బొప్పాయి రూ.100, పనస రూ.64, జామ ఒక్క బాక్స్‌కు రూ.4.67.. ఇలా మార్కెట్ కమిటీ నిర్ణయించింది. అయితే ప్రస్తుతం ఈ రేట్లు గిట్టుబాటు కావడం లేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కూలి రేట్లు 75 శాతం పెరగాలి

కార్మిక చట్టాల నిబంధనల మేరకు ప్రతి రెండేండ్లకు ఒకసారి కూలి రేట్లు పెంచాలి. కానీ ఏడేండ్లుగా పెంచలేదు. ఇప్పటి వరకు 75శాతం కూలి రేట్లు పెంచాల్సి ఉంది. ప్రస్తుతం మామిడి టన్ను అన్‌లోడు చేస్తే రూ.150 ఇస్తున్నారు. కూలి రేట్లు పెంచితే రూ.275 వచ్చే అవకాశం ఉంది. కూలి రేట్లు పెంచాలని కార్మికులు గతంలో చాలా సార్లు మార్కెటింగ్ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం. ప్రభుత్వం తక్షణమే స్పందించి హమాలీ రేట్లు పెంచాలని కార్మికులు కోరుతున్నారు.

కూలి గిట్టడం లేదు

పొద్దంతా పనిచేసినా కూలి గిట్టడం లేదు. ఏడేండ్ల కింద కూలి రేట్లు పెంచారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా పెంచలే. రోజువారీ కూలి రూ.300 కూడా వచ్చే పరిస్థితి లేదు. ఆ డబ్బులతో కుటుంబాన్ని పోషించేది ఎట్లా.. నలభై ఏండ్లుగా హమాలీ పని చేస్తున్న.. ఇప్పటికీ పని చేస్తేనే.. బుక్కెడు బువ్వ. లేదంటే పస్తులే.. మా బతుకులను పట్టించుకునే దిక్కులేదు. మాకు కూలి రేట్లు పెంచి ఆదుకోవాలి.



మసూద్, ఫ్రూట్ మార్కెట్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు

హమాలీ కూలి పెంచాలి

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్‌లో కార్మికుల శ్రమను దోచుకుంటున్న దళారులపై చర్యలు తీసుకోవాలి. కార్మికులకు న్యాయం చేయాలి.



మల్లేపాక వీరయ్య, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

త్వరలో సమస్యలు పరిష్కారిస్తాం

హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపుపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రైతులతో చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలో ప్రభుత్వం నుంచి హమాలీ కార్మికులకు శుభవార్త అందుతుంది. కార్మికులు ఎలాంటి ఆందోళన చెందొద్దు. కార్మికులు కోరుకున్న కూలి రేట్లు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

చిలుక నర్సింహారెడ్డి, ఉన్నతశ్రేణి కార్యదర్శి, గడ్డిఅన్నారం మార్కెట్

సంక్రాంతి పండుగ రాగానే గంగిరెద్దుల ఆట మొదలవుతుంది. తెలుగు ప్రాంతాల ప్రజలందరికీ తెలిసిన విషయమే ఇది. ఎద్దులను అందంగా అలంకరించి, తాము కూడా అలంకరించుకుని గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ ఆటలాడించి బతుకుదెరువును సాగించుటమే గంగిరెద్దుల వారి జీవనం. అంటే ఇందులో వేషాలు, ఆటలు జనాన్ని ఆకర్షిస్తాయి. ఇంకో నైపుణ్యమేమంటే, ఆడించేవాడు చెప్పినట్లు గంగిరెద్దులు ఆడటం. సంప్రదాయంగా ఎప్పటినుండో వస్తున్న ఆట ఇది. మనం ఎవరైనా చెప్పినట్లు తూచ తప్పక వినే వాళ్లను చూసి గంగిరెద్దుల్లా తలలూపుతున్నారని పోలుస్తాము కూడా. ఎందుకంటే ఆడించేవాడు అయ్యగారికి దండం పెట్టు అనగానే ఎద్దు కాళ్లు లేపుతుంది. తలలూపుతుంది. ఎన్నో విన్యాసాలూ చేస్తుంది. "ప్రభువు గారికీ దండం పెట్టూ, పాదం వంచీ భక్తిని పెట్టూ, పట్టుశాలువలు కప్పెదరంటూ, కాసులు మువ్వలు పెట్టెదరంటూ, డూ డూ డూ యెంకన్నా! మోసము చేయను మునసబు గారూ, కక్షలు గట్టను కరణం గారూ, చెట్టు కదిలినా పుట్ట పోదలదూ, నీరు పోయినా నాచు వదలదూ, గుడిపాడయినా గూబవదలదూ గుడిపొలాలు పూజారి వదలడూ... డూ డూ డూ బసవన్నా" అంటూ అడవి బాపిరాజు గంగిరెద్దుల గీతమాలపించారు. ఇప్పుడు కూడా రాజకీయవేశాలు, ఆటలు మొదలయ్యాయి. రోజుకో ఫోటో షూట్‌తో అలంకరణ తిలకిస్తున్నాము. ఇక గంగిరెద్దుల లాగానే అధికార నేతలకు ఇడి, సిబిఐ, ఐటి మొదలైన కేంద్ర విచారణాసంస్థలు, ప్రధాన మీడియా సంస్థలూ తయార య్యాయి. వారెక్కడ దాడి చేయమంటే అక్కడ దాడులు, ఏవి ప్రచారం చేయాలంటే అదే చేయటం అచ్చం గంగిరెద్దు ఆటను తలపిస్తున్నది. పాపం గంగిరెద్దుల వాళ్లు ఆడిస్తున్నది వారి జీవనం కొనసాగటానికి మాత్రమే. కానీ ఈ నేత ఆడించేది అధికారం చెలాయించే దాని కోసం. సంక్రాంతి పండుగ గంగిరెద్దుల వాళ్లకు సందర్భమైతే, ఎన్నికల సమయం ఏలికల సందర్భం.



గంగిరెద్దుల ఆట

సంక్రాంతి వ్యవసాయక పరమైన పండుగ. అందుకే ఇంటి వాకిళ్లలో అందంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో పాటుగా నవధాన్యాలు ఉంచుతారు. చేతికొచ్చిన పంటను ఇండ్లలోకి తెచ్చుకుని సంబరాలు చేసుకుంటారు. ఇది ఒకప్పటి దృశ్యం. ఇప్పుడు మన దేశ ప్రజల కోసం బోలెడన్ని మాటలు చెబుతున్న ప్రభుత్వం, ఆదానీకి ఆహార ధాన్యాల నిల్వల రంగాన్ని అప్పజెప్పి ప్రజల ఆహార భద్రతను ఫణంగా పెట్టింది. 2047 నాటికి అమృతకాల్‌లో దేశం వెలిగిపోతుందని ఆర్థిక మంత్రి, మాత్రం పాటపాడుతూనే వుంది. పాటలిలా వుంటే ఆటంతా ఇపుడు గుడుల చుట్టూ తిరుగుతోంది.

సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణమని ఈ పండుగకు కారణం చెబుతారు పండితులు. సంవత్సరంలో ఆరు నెలలు దక్షిణాయణం, తర్వాత ఉత్తరాయణం. సంక్రమణం అంటే మారటం. రాజకీయాలకు ఎన్నికల ఆయణం మొదలు కూడా ఈ సందర్భమే ఆరంభమయింది. అందుకే వారి ఆటా పాటా మొదలయ్యాయి. మొన్న మోడీ గారు వైబ్రెంట్ గుజరాత్‌లో మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, వచ్చే 25 యేండ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందని సెలవిచ్చారు. ఈ పదేళ్ళలో అభివృద్ధి చెందిన దేశంగా మారలేదు. మరో పాతిక సంవత్సరాలు తమకు అధికారం ఇస్తే చేస్తామని చెబుతున్నారు. ఇక మోడీ గారి హయాంలో అభివృద్ధి చెందిన ఆదాని గారు.. దేశ భవిష్యత్తు గురించే ఆలోచించే ప్రధాని దొరకటం మనకో వరమన్నారు. చరిత్రలోనే మోడీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని ముఖేష్ అంబానీ కితాబిచ్చారు. రక్షణ రంగానికి చెందిన రాఫెల్ డీల్ మధ్యవర్తిత్వంతో అనిల్ అంబానీకి ఏం లాభం చేకూరి వుంటుందనేది ఎవరు చెప్పగలరు! ఇపుడు ఆదానీకి చెందిన ఏరోస్పేస్ విభాగంలో తయారు చేసిన డ్రోన్లను కొనుగోలు చేయటం మనకెంత రక్షణో, లాభాల పంట ఎవరికో, పొగడ్తలను బట్టి అయినా అర్థం చేసుకోవాలి!

సంక్రాంతి వ్యవసాయక పరమైన పండుగ. అందుకే ఇంటి వాకిళ్లలో అందంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో పాటుగా నవధాన్యాలు ఉంచుతారు. చేతికొచ్చిన పంటను ఇండ్లలోకి తెచ్చుకుని సంబరాలు చేసుకుంటారు. ఇది ఒకప్పటి దృశ్యం. ఇప్పుడు మన దేశ ప్రజల కోసం బోలెడన్ని మాటలు చెబుతున్న ప్రభుత్వం, ఆదానీకి ఆహార ధాన్యాల నిల్వల రంగాన్ని అప్పజెప్పి ప్రజల ఆహార భద్రతను ఫణంగా పెట్టింది. 2047 నాటికి అమృతకాల్‌లో దేశం వెలిగిపోతుందని ఆర్థిక మంత్రి, మాత్రం పాటపాడుతూనే వుంది. పాటలిలా వుంటే ఆటంతా ఇపుడు గుడుల చుట్టూ తిరుగుతోంది. ప్రజలకు, ఉపాధిలేక, విద్య, వైద్య సౌకర్యాలు లేక, పెరుగుతున్న ధరలతో బతకలేక, ఆకలి, దారిద్ర్యం చుట్టుముడుతుంటే ఏం చేయాలో అర్థం కాని వాళ్లు దేవునిపైన భారం వేసి ఉపశమనాన్ని పొందుతుంటే, అధినేతలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా, అసలు దాని గురించే ఆలోచించకుండా వొదిలేశారు. ప్రజల సమస్యలను తీర్చాల్సిన బాధ్యత తమదని, అందుకే తమకు అధికారమిచ్చారనే విషయాన్ని మరచి, తిరిగి అధికారం కోసం దేవుణ్ణి, రాముణ్ణి ముందు పెట్టి ఆటకు తెరలు లేపుతున్నారు. గంగిరెద్దుల ఆటగాళ్లకు ఇన్ని బియ్యమో, ధాన్యమో దానంచేస్తే ఏదో కడుపు నింపుకుంటారు. కానీ ఈ ప్రజావ్యతిరేక రాజకీయులకు ఎన్నికల వేళ ఓటు దానం చేస్తే, ఐదేండ్లూ మనపై అధికారం చేస్తూ ఇక్కట్లకు గురి చేస్తారు! జాగ్రత్తగా ఉండాలి.

సంపాదకీయం

> వాస్తవానికి అయోధ్య రామమందిరం పేరిట దేశమంతటా సంఘ్ పరివార్ శాఖలు, అనుబంధ సంస్థలు అక్షింతలు దేశమంతా పంచిపెడుతున్నాయి. బీజేపీ ఎంపీ జివిఎల్ నరసింహరావు విశాఖలో స్వయంగానే ఈ కార్యక్రమం నిర్వహించారు.అన్ని పార్టీల అధ్యక్షులను, కార్యదర్శులను లాంఛనంగా పిలిచినట్టు చేస్తున్నారు. వాటి వాటి కోణాలలో అవి స్పందిస్తున్నాయి. మతం రాజకీయం కలగాపులగం చేయకూడదనే రాజ్యాంగ సూత్రాలను కమ్యూనిస్టులు ఎప్పుడూ పాటిస్తారు.ఇప్పుడూ అదే చేస్తున్నారు. కాంగ్రెస్,తృణమూల్ కాంగ్రెస్, శివసేన, బీఆర్ఎస్,సమాజ్‌వాదిపార్టీ,వైసీపీ,ఆప్ వంటి వివిధ పాలక పార్టీల విషయం చూస్తే అనేక కోణాలు కనిపిస్తున్నాయి.

> రామరథయాత్ర కాలంలో తన సహాయకుడుగా ఉన్న మోడీ అంత ప్రసిద్ధుడు కాకున్నా రాముడు ఆయన్నే తన ఆలయ నిర్మాణానికి ఎన్నుకున్నాడని అద్వానీ వ్యాసం రాస్తున్నారు. వాస్తవానికి అద్వానీని, మోడీని, రాముణ్ణి కూడా ఎన్నుకున్నది సంఘ్‌పరివార్ మాత్రమే.అందుకే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య భారత పరిణామక్రమంలో అయోధ్య రామమందిర ఘట్టాన్ని చాలా నిశితంగా విమర్శనాత్మకంగా పరిశీలించవలసి వుంటుంది. లౌకిక భావాలు గల వారెవరైనా దీన్ని యథాలాపంగా భావిస్తే పొరబాటవుతుంది. హిందూమతం వేరు, హిందూత్వ రాజకీయం వేరు, ఆ రాజకీయం రాజ్యం చేయడం వేరనే స్పష్టత కోల్పోకూడదు.

రామా కనవేమిరా? రాజకీయాలు.. కుటిలకోణాలు!



తెలకపల్లి రవి

జనవరి 22వ తేదీ దగ్గర పడుతున్న కొద్ది అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట హడావుడి తారస్థాయికి చేరుతున్నది. రాజకీయ ప్రచారాలు, వివాదాలూ రామభక్తిని మించి పొంగిపొర్లుతున్నాయి. మొక్కుబడికోసం పిలుపులు అందించి వారు రావడం లేదు చూశారా? అంటూ దాడులు పెరుగుతున్నాయి. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో వారు మొదలుపెట్టిన ఈ ప్రహసనం ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీలపై దాడితో మరింత తీవ్రస్థాయికి చేరింది. రాము అనిపించుకోవడానికే పిలిచి రామ వ్యతిరేకతతో రాలేదనే రాజకీయ దుష్ప్రచారం ఎత్తుకోడంలో ఎత్తుగడ ఎవరికీ తెలియంది కాదు. అయోధ్య సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నాటి నుంచి ఇప్పుడు ప్రాణప్రతిష్ట వరకూ మోడీ సర్కారు కనుసన్నల్లో అధికార కార్యక్రమంగానే అంతా జరుగుతోంది.ఇప్పుడు ఇతరులను భాగస్వాములను కాలేదని నిందించడమూ వ్యూహాత్మకంగానే జరుగుతున్నది. మతవిశ్వాసాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగడం లౌకిక రాజ్యాంగ విరుద్ధమనేది ప్రాథమిక సూత్రం. దాన్ని తోసిపుచ్చి మొత్తం మోడీ భజనగా మార్చడం రెండుమాసాల్లో వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసమే. దేవుడి పెళ్లికి అందరూ పెద్దలే అంటారు. ఇక్కడ మాత్రం బీజేపీ-సంఘ పరివార్‌లు దీనికి కర్త,కర్మ, క్రియ ప్రధాని మోడీ మాత్రమే అన్నట్టు నడిపిస్తున్నాయి. ఇది ఎంతవరకూ పోయిందంటే 1990లలో రథయాత్రతో అయోధ్యను దేశ రాజకీయాలలో కేంద్రస్థానానికి తెచ్చిపెట్టిన అప్పటి బీజేపీ అధినేత లాల్‌కృష్ణ అద్వానీని కూడా దూరం పెట్టేంతవరకూ. లోకాపవాదానికి వెరచి చివరకు రప్పిస్తున్నా రాముడే మోడీని ఎన్నుకున్నాడని ఆయనతో చెప్పిస్తున్నారు. వచ్చే వారం రోజుల్లోనూ ఈ వ్యూహాలు మరెన్ని వింతలకు దారితీస్తాయో చూడవలసిందే. పురాణాల్లో కృష్ణ లీలలుంటాయి గాని రామలీలలుండవు.రామలీలా మైదాన్‌లు కూడా తర్వాత వచ్చినవే. రాముడిపేరిట ఆరెస్సెస్ బీజేపీ లీలలే ఇవన్నీ.

> **సనాతన హిందూ శిబిరంలో వారూ మోడీ హడావుడిని ఆక్షేపిస్తున్నారు.ఆ ధర్మానికి ప్రతీకలుగా పరిగణించబడే నాలుగు శంకరపీఠాల మహాచార్యులు బహిష్కరిస్తున్నారు. వారి కారణాలు సంప్రదాయపరమైనవి. ఆలయ నిర్మాణం పూర్తి కాలేదనీ, అసలు మసీదు శిథిలాల మీద ఆలయ నిర్మాణం శాస్త్ర విరుద్ధమనీ, పూజాదికాలు మోడీయే నిర్వహించడానికి వీలులేదనీ తమతమ కోణాల్లో అభ్యంతరాలు ప్రకటించారు.తమాషా ఏమంటే ప్రతిపక్షాలపై ఇంతగా విరుచుకుపడిన బీజేపీ,సంఘ్‌పరివార్ వారి వూసే ఎత్తడం లేదు. వారి అభ్యంతరాలు విననట్టే నటిస్తున్నది.**

పాలక పార్టీల భిన్న వైఖరులు

వాస్తవానికి అయోధ్య రామమందిరం పేరిట దేశమంతటా సంఘ్ పరివార్ శాఖలు, అనుబంధ సంస్థలు అక్షింతలు దేశమంతా పంచిపెడుతున్నాయి. బీజేపీ ఎంపీ జివిఎల్ నరసింహరావు విశాఖలో స్వయంగానే ఈ కార్యక్రమం నిర్వహించారు.అన్ని పార్టీల అధ్యక్షులను, కార్యదర్శులను లాంఛనంగా పిలిచినట్టు చేస్తున్నారు. వాటి వాటి కోణాలలో అవి స్పందిస్తున్నాయి. మతం రాజకీయం కలగాపులగం చేయకూడదనే రాజ్యాంగ సూత్రాలను కమ్యూనిస్టులు ఎప్పుడూ పాటిస్తారు. ఇప్పుడూ అదే చేస్తున్నారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, శివసేన, బీఆర్ఎస్, సమాజ్‌వాదిపార్టీ, వైసీపీ, ఆప్ వంటి వివిధ పాలక పార్టీల విషయం చూస్తే అనేక కోణాలు కనిపిస్తున్నాయి. మీడియాలోనూ విభిన్న వ్యాఖ్యానాలు కనిపిస్తున్నాయి. ఆయా పార్టీలపై వ్యక్తులపై సంఘపరివార్ ప్రతిస్పందనలోనూ తేడాలున్నాయి. ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా కాంగ్రెస్‌పైన, సైద్ధాంతిక ప్రత్యర్థులైన కమ్యూనిస్టుల పైన తీవ్రంగా దాడి జరుగుతున్నది.ఇన్ని దశాబ్దాలలో లౌకిక సూత్రాల విషయంలో వూగిసలాటలకు గురై బీజేపీ పెరుగుదలకు బాటవేసిన కాంగ్రెస్ నేతలు ఈ దశలోనూ వివిధ స్థాయిల్లో రకరకాలుగా స్పందిస్తూ కొంత గందరగోళం ప్రదర్శిస్తున్నారు. ఇది పక్కా బీజేపీ కార్యక్రమంలా జరుగుతున్నందుకే వెళ్లడం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. వారు అధికారంలో వున్న కర్నాటకలోగాని, బీజేపీకి కీలకమైన యూపీ గుజరాత్‌లలో గానీ కాంగ్రెస్ వేర్వేరు రూపాలలో వ్యవహరిస్తున్నది.అసలు అయోధ్య స్థలం తాళాలు తీసిందే తాము గనక ఈ ఘనత తమదేనన్న ప్రచారం వాటిలో ఒకటి. మేమంతా హిందువులమే మీ అనుమతి ఏమిటన్న ప్రశ్న మరొకటి. మమతాబెనర్జీ కూడా ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు.అసలు అయోధ్యకు వెళ్లకపోవడం ద్వారా కాంగ్రెస్ పెద్ద తప్పు చేసిందని కొందరి మాట. ఇప్పటికైనా ఈ నిర్ణయం తీసుకుని కొంత వాస్తవికత చూపిందని రాజ్‌దీప్ సర్దేశాయి వంటివారి వ్యాఖ్యానం. నెహ్రూ మత విషయాల్లో రాజ్యాంగ బద్ధమైన దూరం పాటించినా 1980 తర్వాత ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు ఆ మార్గం నుంచి వైదొలగడం వల్లనే బీజేపీ రాజకీయ శక్తిగా ఎదగడం సాధ్యమైందనేది ఆయన విశ్లేషణ. వైసీపీ వంటి పార్టీలు రాజకీయంగా ఏం మాట్లాడలేదు గాని టీటీడీ సంస్థ ద్వారా లడ్డూలు, ప్రసాదాలు పెద్ద ఎత్తున పంపించి ప్రచారం చేసుకుంటున్నాయి. పాలక పార్టీల నేతలు చాలామంది వ్యక్తిగత స్థాయిలోనూ, స్థానికంగానూ తాము ఇందులో పాలు పంచుకుంటున్న భావం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ అయితే వారి పత్రికలో అయోధ్యలో కలలు నెరవేరుతున్నట్టుగా సంపాదక వ్యాసం ఇచ్చింది. కాంగ్రెస్ డిఎన్ఎ హిందూవ్యతిరేకమని ఆ పార్టీ ఎంఎల్‌సి కవిత ట్వీట్ చేశారు. ఇప్పుడు దేశవ్యాపితంగా పరివార్ పాడుతున్న పాట ఇదే.తాము తప్ప అందరూ హిందూ వ్యతిరేకులేనన్నట్టు చిత్రించడం ఇక్కడ ఉద్దేశం. మల్లికార్జున ఖర్గే దీనికి సమాధానమిస్తూ భక్తిగల వారంతా రామ మందిర సందర్శనకు ఎప్పుడైనా వెళ్లవచ్చును. దీనికి బీజేపీ అనుమతి అనవసరమనీ విమర్శించారు. మరోవంక సంఘ్ పరివార్ ప్రతినిధులు. మదర్ థెరెసా సాధుకరణ సందర్భంలో సోనియా గాంధీ పోప్‌కు రాసిన లేఖనూ, రాహుల్‌గాంధీ బాబరు సమాధి సందర్శననూ ఈ సమయంలో పోటీ పెట్టి మాట్లాడుతున్నారు. అయితే నెహ్రూ గతంలో సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించారనీ, హోంమంత్రి సర్దార్ పటేల్‌ను అక్కడకు వెళ్లవద్దని సలహా ఇచ్చారని, ఆ సమయంలో బీజేపీ సిద్ధాంతకర్తలు చరిత్ర తవ్వితీస్తున్నారు. అధికార హోదాలో నాటిరాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆ ఆలయం ప్రారంభించడం లౌకికసూత్రాలతో సరిపడదని నెహ్రూ చెప్పిన మాట సరైందే. అయితే స్వతహాగా మితవాదులైన పటేల్, ప్రసాద్ ఆయన మాటలు ఆలించలేదు. ఇక్కడ రాజ్యాంగ స్ఫూర్తి ఏదన్న సంగతి వదలిపెట్టి నెహ్రూ పొరబాటు చేసినట్టు చెప్పడం గడుసుతనం మాత్రమే.



శంకర పీఠాధిపతులు దూరం!

ఇప్పటి వరకూ మనం రాజకీయ పార్టీల గురించి మాట్లాడాం. కానీ మరోవైపున సనాతన హిందూ శిబిరంలో వారూ మోడీ హడావుడిని ఆక్షేపిస్తున్నారు. ఆ ధర్మానికి ప్రతీకలుగా పరిగణించబడే నాలుగు శంకరపీఠాల మహాచార్యులు బహిష్కరిస్తున్నారు. వారి కారణాలు సంప్రదాయపరమైనవి. ఆలయ నిర్మాణం పూర్తి కాలేదనీ, అసలు మసీదు శిథిలాల మీద ఆలయ నిర్మాణం శాస్త్ర విరుద్ధమనీ, పూజాదికాలు మోడీయే నిర్వహించడానికి వీలులేదనీ తమతమ కోణాల్లో అభ్యంతరాలు ప్రకటించారు. తమాషా ఏమంటే ప్రతిపక్షాలపై ఇంతగా విరుచుకుపడిన బీజేపీ, సంఘ్‌పరివార్ వారి వూసే ఎత్తడం లేదు. వారి అభ్యంతరాలు విననట్టే నటిస్తున్నది. బీజేపీ ఎంపీగా పనిచేసిన సుబ్రహ్మణ్య స్వామి మరో విధమైన అభ్యంతరం లేవనెత్తారు. హిందూ సంప్రదాయంలో ఏదైనా భార్యాసమేతంగా చేయాలనీ, రాముడు అశ్వమేధయాగం స్వర్ణసీతతో చేసిన గాథలు గుర్తు చేశారు. ఆమెను రావణుడు అపహరిస్తే రాముడు అన్వేషిస్తూ వెళ్లాడనీ, కానీ మోడీ వ్యవహారం అందుకు పూర్తి భిన్నంగా వుందని అపహాస్యం చేశారు. ఇవన్నీ ఆమోదించాలని కాదు గానీ, సంప్రదాయం, సనాతనం అనేవారు ఆ వర్గాల మాటలనూ బేఖాతరు చేయడం గమనించదగింది. మోడీ బృందానికీ, సంఘ్‌పరివార్‌కు 2024 ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలు తప్ప మరేమీ కనిపించవు.నిజానికి అవి వారికి ముఖ్యం కాదు కూడా! కనుక ఇక్కడ సమస్య రాజకీయమైంది తప్ప రాముడికీ ఆయన భక్తులకూ సంబంధించింది కానేకాదు. ఇప్పుడు పరిష్కారం కూడా బీజేపీ రాజకీయ ఉద్యమాలు, సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సాధ్యం చేయబడింది. బాబ్రీ మసీదు డిసెంబర్6న కూల్చబడింది గనకే అక్కడ అవకాశమేర్పడింది. ఆ కూల్చివేత ఏ విధంగానూ సరైంది కాదనీ నేరపూరిత చర్య అనీ కోర్టు అభిశంసించింది. మసీదుకు మరోచోట స్థలం ఇవ్వాలనీ నిర్దేశించింది. అయితే అంతిమంగా తీర్పు మాత్రం ఏకపక్షంగా వుందనే విమర్శలు పున:సమీక్షించాలన్న అభ్యర్థనలూ కూడా చాలా వున్నాయి. అసలు అయోధ్య వివాదం రాజేసిందే బ్రిటిష్ అధికారులు అన్న వాస్తవాలు చాలాసార్లు చెప్పుకున్నవే. అయోధ్య మందిరానికి మరో కోణం కూడా వుందని మాత్రం గుర్తుంచుకోవాలి.

మూడు పదుల ముప్పేట దాడి

1992లో బాబ్రీ మసీదు విధ్వంసం జరిగింది. 2002లో గుజరాత్ మారణకాండ సాగింది. 2012-13లో మోడీ ప్రధాని అభ్యర్థిగా ముందుకొచ్చారు. 2020 ఆగస్టు5న మోడీయే భూమిపూజ చేశారు. ఈ జనవరి24న ప్రాణప్రతిష్ట జరుగుతుందని ఆరెస్సెస్ చీఫ్ మోహన్‌భగవత్ గత సెప్టెంబరులోనే ప్రకటించారు. ప్రధాని కార్యాలయంలో కీలక అధికారిగా పనిచేసిన నృపేంద్ర మిశ్రా అయోధ్య ఆలయం కోసం ఏర్పాటు చేసిన శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు చైర్మన్‌గా వున్నారు.దాదాపు రూ.18 వేల కోట్ల బడ్జెట్‌తో ఈ నిర్మాణం సాగుతున్నది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా మధ్యమధ్య కొన్ని క్రతువులు నిర్వహించారు. ఈ క్రమంలో అయోధ్యలో రియల్ మాఫియాలు, టూరిస్టు కేంద్రాలు విపరీతంగా పుట్టుకొచ్చాయి. ఈ ప్రారంభోత్సవ సమయంలోనైతే హోటల్ గది లక్ష రూపాయలు కూడా వున్నట్టు కథలు వస్తున్నాయి. మితవాద, మతవాద రాజకీయాలు ఉధృతమైన ఈ కాలానికి హిందుత్వ రాజధానిగా అయోధ్య వెలుగొందుతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బుల్డోజర్ రాజ్ నడిపిస్తున్న యోగి యూపీని పాలిస్తుండడం దీనికి అదనపు అంశంగా వుంది.గాంధీని హతమార్చి గాడ్సేను ఆరాధ్యుడుగా చూపే సంఘ్ పరివార్ చరిత్ర కొత్త కాదు. ఆయన జీవితమంతా 'రఘుపతి రాఘవ రాజారాం' అని పాడేవారని బీజేపీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది ఉవాచ. గాంధీజీ 'ఈశ్వర్ అల్లా తేరేనామ్' అని కూడా పాడిన గాంధీ తర్వాతి వాక్యాలను ఆయన కావాలనే వదిలేశారు. కానీ భిన్న మతాలు, సంప్రదాయాలను అనుసరించేవారందరూ భారతీయులేనన్న కనీస అవగాహన గలవారెవరైనా జాతిపిత జాడలనే అనుసరిస్తారు. రామరథయాత్ర కాలంలో తన సహాయకుడుగా ఉన్న మోడీ అంత ప్రసిద్ధుడు కాకున్నా రాముడు ఆయన్నే తన ఆలయ నిర్మాణానికి ఎన్నుకున్నాడని అద్వానీ వ్యాసం రాస్తున్నారు. వాస్తవానికి అద్వానీని, మోడీని, రాముణ్ణి కూడా ఎన్నుకున్నది సంఘ్‌పరివార్ మాత్రమే.అందుకే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య భారత పరిణామక్రమంలో అయోధ్య రామమందిర ఘట్టాన్ని చాలా నిశితంగా విమర్శనాత్మకంగా పరిశీలించవలసి వుంటుంది. లౌకిక భావాలు గల వారెవరైనా దీన్ని యథాలాపంగా భావిస్తే పొరబాటవుతుంది. హిందూమతం వేరు, హిందూత్వ రాజకీయం వేరు, ఆ రాజకీయం రాజ్యం చేయడం వేరనే స్పష్టత కోల్పోకూడదు. నడుస్తున్నది మోడీ రాజ్యమే గానీ, రామరాజ్యం కాదని తెలియజెప్పక తప్పదు.

వరాల సింగిడి



జంధ్యాల రఘుబాబు
9849753298

సింగిడి చాలా సైలెంటు, సప్పుడే ఉండదు. అసలు వర్షం ఆగిపోయాక అంతా నిశ్శబ్దంగా మారినాక వస్తుంది సింగిడి. ఒక పక్క సింగిడి ఆకాశంలో కనిపిస్తుంటే ఇంకో పక్క నెమలి నాట్యం చేస్తుంటుంది. కొండలు, చెట్లు ఆకాశం అన్నిటినీ కలిపి చూసినప్పుడే మనకు ఆనందం వేస్తుంది. ఇవన్నీ ఫొటోలు, వీడియోలు తీసి పెట్టుకోండి. ఎందుకంటే కొండలు తరిగిపోతున్నాయి. ఎన్నో వేల, లక్షల సంవత్సరాల ముందు ఏర్పడిన ఈ కొండల్ని యంత్రాలతో నిముషాల్లో కొట్టేస్తున్నారు. కట్టడం చాలా కష్టం, పడగొట్టడం చాలా సులభం. సింగిడికే నోరుంటే ఓరి మానవులారా ఈ ప్రకతిని ఎందుకిలా నాశనం చేస్తున్నారు? అని నిలదీసేది.

ఎన్నికలొచ్చినాయి, పోయినాయి. ఎన్నికల్లో వరాలతో, వాగ్దానాలతో పార్టీలన్నీ ఊదర పెట్టినాయి. అప్పుడు పెట్టిన పొగ ఇంకా పోలేదు, వస్తూనే ఉంది. తమాషా ఏమిటంటే ఈ వాగ్దానాలు తీర్చడానికి సమయం ఉండాలి, వస్తూనే నీవుచెప్పిన మాట నిలబెట్టుకోలేదు అంటే అవతల నుంచి కూడా మాంచి సమాధానాలొస్తాయి. అప్పుడు నీ ముక్కులో, కళ్ళలో, గొంతులో పొగచేరి ఉక్కిరిబిక్కిరి అవుతావు. ఎందుకంటే ఊదరపెట్టేటప్పుడు పొగలేస్తుంది బాగా. అధికారంలోకి వచ్చినాక ఓ పెద్ద భవనం కడతా అని చెప్పొచ్చు. ఓ వారానికే ఎక్కడుంది భవనం? అంటే ప్రజలు తమాషాగా చూస్తారు.ఏ అల్లావుద్దీన్ అద్భుత దీపమో, లేదా మాయల పకీరు మంత్రదండమో, పాతాళభైరవి సినిమాలో మాదిరి హాంఫట్ మంత్రమో ఉండాలి. అవి నిజం కాదు కాబట్టి టైం ప్రకారం చేయాలి చెప్పిన పనులు. చెప్పేటోడికి చేసేటోడు లోకువ కావచ్చు కాని ప్రజలు చూస్తూ ఉంటారు.

వరాలు ప్రకటించేటప్పుడు ఏవి నిజమవుతాయి, ఏవి వికటిస్తాయి అన్న కొద్దిపాటి జ్ఞానం నాయకులకు అవసరం. ప్రజలు అజ్ఞానులు వాళ్లు ఇవన్నీ చూడరు అనుకుంటే మూర్ఖత్వమే అనుకోవాలి. ఒక ముఖ్యమంత్రి అవి ఇవి అన్నీ చేసేస్తాం అని అధికారంలోకి వచ్చాక ప్రకటిస్తుంటే, ఆర్థికమంత్రి మాత్రం ఖజానా ఖాళీగా ఉంది ఇవన్నీ ఎలా చేస్తాడు? అని బహిరంగానే అన్నాడొకసారి. ఏమైనా ఆర్థిక మంత్రికి కష్టాలు ఎక్కువే. ఇక కేంద్రంలో ఆర్థిక మంత్రి లేచిన దగ్గరినుండి ఏయే ప్రభుత్వ సంస్థల్ని అమ్మాలి, వాటి ద్వారా ఎంత సంపాదించాలి, కార్పోరేట్లకు ఎంత సేవ చేయాలి వాళ్ళ జీవితాల్లో ఎలా రంగులు నింపాలి అన్నది వారి ఆలోచన. ఎవరి వాగ్దానాలు వారికుంటాయి, ఎవరి ముఖ్యులు వారికుంటారు మరి.

ఇచ్చిన, వరాలు, వాగ్దానాలలో కొన్నిటిని వెంటనే చేసేసి, ఇక్కడ చేసేసి అంటే ఆ జీవో పై సంతకం పెట్టడం మాత్రమే అని గుర్తుపెట్టుకోవాలి. అది అక్కడితో ఐపోతుంది. ఎవరైనా మాటాడితే అట్ల సీఎంగా సంతకం పెట్టుడు, ఇట్ల జీవో పై సంతకం పెట్టుడు ఒకేసారి చేసేశాం అనొచ్చు. నెలా రెండునెలలు, ఆరు నెలలు ఇలా కాలం పరుగులు పెడుతూ ఉంటుంది. సంవత్సరమే కాదు ఐదు సంవత్సరాలూ ఐపోతుంటాయి. ఇచ్చిన ఆ మాట ఏం చేశాం, ఈ మాట ఏం చేశావ్? అని అడిగేవారు ఒంటారు. నీవు చెప్పినప్పుడు మాత్రం నువ్వు చేశావా, ఎన్నో ఎగ్గొట్టావు కదా అన్నది సమాధానం కాదు. నేను ఎందుకు చేయలేకపోయాను అని చెప్పాలి. ఒకవేళ సమయం ఉంటే చేయాలి, ఐతే డబ్బులూ ఉండాలి కదా! అందుకే ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి సమయముండాలి, పైసలూ ఉండాలి. వాళ్లు అంతా ఖాళీ చేసి పోయినారని చెబితే సరిపోదు, నువ్వు ఎలా నింపుతావో చెప్పాలి. పాత పాచి పాట రోజూ పాడితే జనాలకు నచ్చదు.



> **నమ్మించగలిగే సత్తా ఉండాలే కాని ప్రజలను మభ్యపెట్టడం కొందరు నాయకులకు సులువుగా అబ్బుతుంది. ఈ ఐదేండ్లలో చేయలేకపోయిన పనులను, రానున్న ఐదు సంవత్సరాల్లో చేసేస్తాం అందుకే మమ్మల్ని మళ్ళీ ఎన్నుకొండి అని అడుగుతారు ఆ తెలివిమంతులు. అన్ని పనులూ సగంలో నిలబడ్డాయి వాటిని పూర్తి చేసే అవకాశం ఇవ్వండి మాకు మరోసారి అధికారం ఇవ్వండి, మాకోసం కాదు మీకోసం అడుగుతున్నాము అనొచ్చు. అట్లా రెండోసారి చేయొచ్చేమో కాని మోడోసారి ప్రజలు నమ్మరు. మస్తు చూసినాంలే నీ మాటలు, చేతలు అని రివర్సులో ఉంటుంది వ్యవహారం. అందుకే జాగ్రత్త పడాలి.**

సురుకు

నమ్మించగలిగే సత్తా ఉండాలే కాని ప్రజలను మభ్యపెట్టడం కొందరు నాయకులకు సులువుగా అబ్బుతుంది. ఈ ఐదేండ్లలో చేయలేకపోయిన పనులను, రానున్న ఐదు సంవత్సరాల్లో చేసేస్తాం అందుకే మమ్మల్ని మళ్ళీ ఎన్నుకొండి అని అడుగుతారు ఆ తెలివిమంతులు. అన్ని పనులూ సగంలో నిలబడ్డాయి వాటిని పూర్తి చేసే అవకాశం ఇవ్వండి మాకు మరోసారి అధికారం ఇవ్వండి, మాకోసం కాదు మీకోసం అడుగుతున్నాము అనొచ్చు. అట్లా రెండోసారి చేయొచ్చేమో కాని మోడోసారి ప్రజలు నమ్మరు. మస్తు చూసినాంలే నీ మాటలు, చేతలు అని రివర్సులో ఉంటుంది వ్యవహారం. అందుకే జాగ్రత్త పడాలి.

అసలు తెలుపంటే ఏడురంగుల మిశ్రమమని సైన్సు చెబుతుంది. ఒక గుండ్రని అట్టపై ఏడురంగులు వేసి ఫ్యాను తిప్పినట్టు తిప్పితే తెలుపురంగు కనిపిస్తుంది. రాజకీయ నాయకులు తెల్ల బట్టలు వేసుకొని ఉంటారు. అంటే వారిలో అన్ని "రంగులు", హంగులు ఉంటాయన్నమాట. దానికంటే ఏదో ఒక రంగుమాత్రమే వేసుకునేవాళ్ల మేలు కదా!

ఇక ఏడు రంగుల సింగిడి కనిపించిపోతుంది తప్ప అక్కడ ఆ ఇంద్రధనస్సు అనేది నిజంగా లేదు, కంటికి కనిపించే భ్రమ మాత్రమే అన్న విషయం చాలా మందికి తెలియదు. ఆ భ్రాంతిని చూసి ఆనందించాలి, ఫొటోలు తీసుకోవాలి తప్ప ఇతరత్రా అది పనికి రాదు. ఇచ్చిన వాగ్దానాలు కూడా అన్నీ నిజం కాదు, అలా కనిపించి ఇలా పోతాయి అన్న విషయం మనమూ తెలుసుకోవాలి. నిఖార్సుగా చెప్పినవి చెప్పినట్టు చేసేవాళ్లూ ఉంటారు, వాళ్లు ప్రజలకోసం ఎప్పుడూ పనిచేస్తుంటారు. వాళ్లెవరో ప్రజలు తెలుసుకోవాలి. తరతరాలు గడిచిపోతున్నా ఇంకా ప్రజలు తెలుసుకోవడం లేదని అరిస్తే లాభం లేదు. వాళ్లకు అర్థమయ్యేలా చెప్పాలి అప్పుడే ఫలితం వచ్చేది.

వి'చిత్రాలు'

సంక్రాంతి పండుకు కొత్త అల్లుళ్లు వచ్చినట్టే కొత్త సినిమాలు వస్తుంటాయి. ఈ సందర్భంగా విడుదలైన చిత్రాలపై భారీ అంచనాలు ఉంటాయి. కలెక్షన్ల వర్షం కురుస్తుందనే విశ్వాసం. ప్రేక్షకులు ఈ పండుగను థియెటర్లలో జరుపుకుంటారనేంతగా ప్రచారమవుతున్నది. కానీ కొన్ని చిత్రాలు ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తున్నాయి. ఒక్కొక్కసారి చిన్నచిత్రాల దెబ్బకు భారీ బడ్జెట్ చిత్రాలు గిలగిల కొట్టుకుంటాయి. ఒక్కొక్కసారి పెద్ద హీరోల చిత్రాలు, భారీ బడ్జెట్ సినిమాలు కూడా ప్రేక్షకుల ముందు బలాదూరే. ప్రేక్షకుల అభిరుచికి తగ్గినట్టుగా ఉంటేనే, ఆ సినిమా హిట్ అవుతుంది. లేకపోతే ఫట్టే. సంక్రాంతి పండుగకు సినిమా విడుదలైతే అది అఖండ విజయం సాధి స్తుందనే విశ్వాసం బలంగా ఉన్నది. కొంతమంది దర్శకులకు, హీరోలకు, నిర్మాతలు కూడా అదే భావిస్తుంటారు. తాజాగా త్రివిక్రమ్, మహేష్‌బాబు కామినేషన్‌లో వచ్చిన గుంటూరు కారం చిత్రం సప్పగా ఉందనే టాక్. కొత్త హీరో, చిన్న సైజ్ బడ్జెట్... వెరసీ హనుమాన్ చిత్రం దూసుకుపోతున్నది. బండ్లు ఓడలౌతాయి. ఓడలు బండ్లు అవుతాయి అనే నానుడి. సినిమాలకు కరెక్టుగా సరిపోతాయి. పెద్దగా ఊహిస్తే ఢమాల్ మంటున్నాయి. ఏదోలే అనుకున్న సినిమాలు కూడా పెద్ద హిట్ ఇస్తున్నాయి. ఇటీవల బలగం సినిమా చిత్ర పరిశ్రమలకు పెద్ద సవాల్ విసిరింది. గతంలో శతమానం భవతి చిత్రం కూడా పెద్ద చిత్రాలను షేక్ చేసింది. సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్, మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ ఒకే సమయంలో విడుదలయ్యాయి. జైలర్ దెబ్బకు బోళాశంకర్ పరార్ అయ్యాడు. బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి ఊగ్రూతలూగించింది. మిగతా సినిమాలు రేసు నుంచి తప్పుకున్నాయి. అదే సినిమాల్లో జరిగే చిత్ర, వి'చిత్రం'

- గుడిగ రఘు

రిపోర్టర్స్ డైరీ

'అవిశ్వాసం'

'పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం' అన్న చందంగా తయారైంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పరిస్థితి. అధికార మార్పిడి కాస్త తమ పదవులకు ఎసరు పెడుతుం డటంతో మున్సిపల్, జిల్లా పరిషత్ చైర్మెన్లు, ఎంపీపీలు, కార్పొరేషన్ మేయర్లు మొదలగు పరోక్షంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. నిన్నటి వరకు హంగు ఆర్భాటంతో ఒక వెలుగు వెలిగిన వీరు నేడు అవి శ్వాసం దెబ్బకు హడలిపోతున్నారు. మంచిర్యాల, ఆర్మూర్, నల్లగొండ మున్సిపాల్టీలు, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మెన్, రామగుండం కార్పోరేషన్, మహదేవ్‌పూర్ ఎంపీపీ ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్టవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. గత పదేండ్లుగా అధి కారంలో ఉండటంతో బీఆర్ఎస్‌కు చెందిన వారే మెజార్టీ స్థానిక సంస్థలను ఏలుతున్నారు. అవిశ్వాస గండం నుంచి గట్టెక్కేందుకు చాలా మంది హస్తం గూటికి చేరేందుకు మంతనాలు జరుపు తుండగా, మరికొంతమంది తమను తాము కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.


- ఊరగొండ మల్లేశం

నవ్విపోదురుగాక మాకేటి సిగ్గు..!

సావిత్రీబాయి పూలే. గొప్ప సంఘ సంస్కర్త. పితృస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత. మహిళల హక్కుల కోసం మనుధర్మంపై తిరుగుబాటు చేసిన అగ్గిపిడుగు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాన్నే ఫణంగా పెట్టి పోరాడిన యోధురాలు. 18వ శతాబ్దంలోనే ఆడపిల్లల విద్య, వారి హక్కులకు గొంతెత్తి ఆనాటి సమాజానికి ఎదురొడ్డి పోరాడిన చైతన్య వంతురాలు. ఇది జగమెరిగిన సత్యం. 18వ శతాబ్దంలో మహిళల కోసం సావిత్రీబాయి పూలే కొట్లాడితే..20వ శతాబ్దంలో మహిళలను మనుధర్మం ప్రకారం నడుకోవాలని చెప్పే పార్టీ బీజేపీ. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అయితే 'మహిళలు వంటింటికే పరిమితం కావాలి. ఇంటి పనులను చేస్తూ పురుషులను సంతృప్తిపరిస్తే చాలు' అని బాహాటంగానే వ్యాఖ్యానించాడు. 'మహిళలు చీరలోనూ, సల్వార్ కమీజ్ సూట్‌లోనూ అందంగా ఉంటారు. వారు దుస్తువులు ధరించకున్నా బాగానే ఉంటారు' అంటూ ఓ బాబా తన నోటికొచ్చినట్టు మాట్లాడాడు. 'మహిళలు పొట్టి దుస్తువులు ధరించడం, ఇష్టానుసారంగా రోడ్లెక్కడం వల్లనే అత్యాచారాలు పెరిగిపోతు న్నాయి' అంటూ మరో బీజేపీ నేత కొత్త నిర్వచనం చెప్పేశాడు. ఇదీ బీజేపీ నేతల నిజ స్వరూపం. కడుపునిండా వారిపై అక్కసు, తమ మూల సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారనే కోపం ఉన్నా పైకి ఓట్ల కోసం భలే నటించేస్తారు. ఇందుకు సావిత్రీబాయి పూలేనీ వదలట్లేదు. పెక్కు జనం నవ్విపోదురుగాక మాకేటి సిగ్గు నాలుగు ఓట్లు రాలితే చాలు అని సంతృప్తి చెందుతున్నారు. అనుకున్నట్టుగానే ఇటీవల బీజేపీ లీడర్ ఓ వేదికపై తన ప్రసంగాన్ని ఇరగదీశాడు. 'స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజానికి గొప్ప ఆదర్శనీయులు సావిత్రిబాయి పూలే. వితంతువులను దగ్గరకు తీసి అందరూ సమానంగా బతకాలని తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి' అంటూ తన ఉపాన్యాసాన్ని దంచేశాడు.

- ప్రశాంత్

'మంచి చావు కావాలి'



క్రూర బుల్లెట్ బాంబులతో
వికారంగా వడిపెట్టబడి
పాశవికంగా పోతపోయబడ్డ
మన శరీరాలకు...

రేడియోలలో, టీవీలలో
బద్‌నాం చేయబడుతూ
అమానవీయంగా
పిలవబడుతున్న
మన పేర్లకు...

ఇంటి గోడలకు
అతికించబడి
వెలిసి పాలిపోయిన
మన ఫొటోలకు...

పక్షి రెట్టలతో కప్పబడి
సమాధిరాళ్ళపై
మాయం చేయబడిన
మన శాసనాక్షరాలకు...

జాలిపడి నీడనిచ్చే
చెట్లక్కూడా నీళ్లపోయ
ఒక్కగానొక్కరూ లేని
మన సమాధులకు...

వెలుగే సూరీడే
ఎవరికి కన్పించనీయకుండా
అమాంతం పాతేసిన
కుళ్లిన మన శరీరాలకు...

మంచి చావు కావాలి

Mosab Abu Toha
(Palestinian poet)
రాసిన We Deserve A Better Death కి
అనువాదం : అమృతరాజ్

బిజినెస్



త్వరలో 5జీ ధరల మోత..!

- 10 శాతం మేర అదనపు చార్జీ
- టెలికం కంపెనీల యోచన

న్యూఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికల తర్వాత సెల్‌ఫోన్ వినియోగదారులకు ధరల మోత మోగనుంది. 5జీ వాడేవారిపై 10 శాతం మేర అదనపు బాదుడు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం దేశంలో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లు 5జీ సేవలను అందిస్తున్నాయి. ఇవి ప్రస్తుతం అందిస్తున్న తమ అపరిమిత 5జీ డేటా ప్లాన్‌లను ఉపసంహరించుకునే అవకాశం ఉందని ఎకనామిక్ టైమ్స్ ఓ కథనంలో తెలిపింది. ఆదాయ వృద్ధిని పెంచుకోవడానికి 2024 ద్వితీయార్థం నుంచి 4జీతో పోలిస్తే 5జీ సేవలకు కనీసం 5-10 శాతం ఎక్కువ చార్జీ విధించే అవకాశం ఉందని ఈ రంగం నిపుణులు పేర్కొంటున్నారు. 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో రెండు టెలికం కంపెనీలు కూడా మొబైల్ టారీఫ్‌లను 20 శాతం పెంచిన ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని అంచనా వేస్తున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో దేశంలోని తొలిసారి 5జీ సేవలను జియో, ఎయిర్‌టెల్‌లు ప్రారంభించాయి. దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి.

"టెలికం కంపెనీలు ప్రస్తుత 5జీ ప్లాన్లను ఉపసంహరించుకోనున్నాయి. ఆదాయాలను పెంచుకోవడానికి, వినియోగదారుల నుంచి సగటు రాబడిని పెంచుకోవడానికి ఈ ఏడాది ద్వితీయార్థంలో కొత్త ప్లాన్లను ప్రకటించనున్నాయి. 4జీ ప్లాన్లను ఉపసంహరించుకుని ప్రత్యేకంగా 5జీ ధరలను ప్రకటించే అవకాశం ఉంది." అని గ్లోబల్ బ్రోకరేజీస్ సంస్థ జెఫరీస్ ఓ పరిశోధన నోట్‌లో తెలిపింది. ప్రస్తుతమున్న రూ.200 సగటు వినియోగదారుడి రెవెన్యూను రూ.250కి చేర్చుకోవాలని నిర్దేశించుకున్నామని భారతీ ఎయిర్‌టెల్ ఎండీ గోపాల్ విట్టల్ గతేడాది నవంబర్‌లో పేర్కొన్నారు. దేశంలో జియో, ఎయిర్‌టెల్‌లకు దాదాపు 12.5 కోట్ల 5జీ వినియోగదారులున్నారు. ఈ సంస్థ 2024 ముగింపు నాటికి 20 కోట్లకు చేరనుందని అంచనా.

2025 మార్చి ముగింపు నాటికి దేశ వ్యాప్తంగా 5జీ సేవల ఆధునీకరణ జరగనుందని బీఓఎఫ్ఏ సెక్యూరిటీస్ అంచనా వేస్తోంది. 4జీ సైట్లను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నాయని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా చివరి సారిగా 2023 నవంబర్‌లో 19-25 శాతం మేర టారీఫ్‌లను పెంచాయి. "ఎయిర్‌టెల్ తొలుత టారిఫ్ పెంచొచ్చు. అదే బాటను విఐ, జియో అనుసరించే అవకాశం ఉంది. భారత మొబైల్ రంగ ఆదాయం, టారిఫ్ పెంపుదల, పెరుగుతున్న డేటా వినియోగం ద్వారా 2024లో టెలికం రంగం మరింత వృద్ధి చేయనుంది." అని సీఎల్ఎస్ఏ ఓ నోట్‌లో పేర్కొంది. సీఎల్ఎస్ఏ అంచనా ప్రకారం.. 2023-24లోని రూ. 2.46 లక్షల కోట్ల మొబైల్ రంగ రెవెన్యూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2.77 లక్షల కోట్లకు, 2025-26లో రూ.3.07 లక్షల కోట్లకు పెరగొచ్చు.

సిటీగ్రూపులో 20వేల ఉద్యోగులకు ఎసరు

న్యూయార్క్ : ప్రముఖ విత్త సంస్థల సంస్థ సిటీ గ్రూప్‌లో వచ్చే రెండేండ్లలో 20,000 మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు ఆ సంస్థ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ మార్క్ మసోన్ వెల్లడించారు. ఈ బ్యాంక్ 2023 డిసెంబర్ త్రైమాసికంలో 1.8 బిలియన్ డాలర్ల నష్టాలను చవి చూసిన నేపథ్యంలో మార్క్ తొలగింపులు ప్రకటన చేశారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సిటీ గ్రూపులో 2,39,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇందులోంచి 20వేల మందికి ఉద్వాసన పలనున్నట్లు మార్క్ మీడియాతో తెలిపారు. కాగా.. ఈ సంస్థ భారత్‌లో రిటైల్ కార్యకలాపాల నుంచి వైదొలిగింది.

హైదరాబాద్‌లో నివాసాలకు డిమాండ్ : స్కేర్ యార్డ్

హైదరాబాద్ : నగరంలో నివాస విక్రయాలకు డిమాండ్ పెరిగిందని స్కేర్ యార్డ్ తెలిపింది. గతేడాది అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో 16.808 యూనిట్ల గృహాలు విక్రయమయ్యాయని తెలిపింది. వీటి విలువ రూ.9,497 కోట్లుగా ఉందని పేర్కొంది. అపర్ణ కన్‌స్ట్రక్షన్, సుమధుర ఇన్‌ఫ్రాకాన్ అమ్మకాల్లో ముందున్నాయని వెల్లడించింది. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్ మార్కెట్ ఆశాజనకంగా ఉందని స్కేర్‌యార్డ్ పార్ట్‌నర్ భట్టాచార్య పేర్కొన్నారు.

తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి : వరుసగా ఏడు వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు జనవరి 5తో ముగిసిన వారాంతానికి తగ్గాయి. సమీక్షా వారంలో ఫారెక్స్ రిజర్వులు 5.90 బిలియన్ డాలర్లు తగ్గి 617.30 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని ఆర్‌బీఐ వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ తరిగిపోవడానికి ప్రధాన కారణమని పేర్కొంది. పసిడి రిజర్వులు కూడా 839 మిలియన్ డాలర్లు తగ్గి 47.49 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

ప్లేటు ధర 12 శాతం పైకి

- ఎఫ్ఎంసీజీ అమ్మకాల్లో స్తబ్దత

న్యూఢిల్లీ : దేశంలో శాఖహారం ధరలు పెరిగాయి. ఏడాదికేడాదితో పోల్చితే 2023 డిసెంబర్‌లో థాలీ (ప్లేట్) భోజనం ధర 12 శాతం భారమైందని రీసెర్చ్ సంస్థ క్రిసిల్ వెల్లడించింది. మరోవైపు మాంసహార ప్లేట్ ధర 4 శాతం తగ్గిందని వెల్లడించింది. శాఖాహారం థాలీలో రోటీ, కూరగాయలు (ఉల్లిపాయ, టొమాటో మరియు బంగాళాదుంప), అన్నం, పప్పు, పెరుగు , సలాడ్ ఉంటాయి. మాంసాహార థాలీలో పప్పునకు బదులుగా చికెన్ ఉంటుంది.

గడిచిన డిసెంబర్ మాసంలో ఉల్లి, టమాటా ధరలు వరుసగా 82 శాతం, 42 శాతం పెరగడంతో శాఖాహారం థాలీ ధర గణనీయంగా పెరిగిందని క్రిసిల్ పేర్కొంది. వెజ్ థాలీలో 9 శాతం వాటా కలిగిన పప్పుల ధరలు కూడా సంవత్సరానికి 24 శాతం పెరిగాయని పేర్కొంది. అధిక ఉత్పత్తి వల్ల బ్రాయిలర్ చికెన్ ధరలు 15 శాతం తగ్గుదల కారణంగా మాంసహార థాలీ ధర తగ్గిందని పేర్కొంది. మరోవైపు గతేడాది జులై- సెప్టెంబర్ కాలంలో ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల అమ్మకాల్లో స్తబ్దత చోటు చేసుకోవడంతో ఆ కంపెనీల ఆదాయాల్లో యథాతథంగా నమోదయ్యాయి.

భార్య ఆత్మహత్య

- ఆగ్రహంతో భర్తను కొట్టి చంపిన అత్తింటివారు

నవతెలంగాణ - కందనూలు

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకోగా.. అందుకు భర్తనే కారణమంటూ అత్తింటివారు అతన్ని కొట్టి చంపారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగింది. అచ్చంపేట ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాలు ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన సింధు(26), ఖమ్మం జిల్లాకు చెందిన నాగార్జున(30) మూడేండ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. నాగార్జున అచ్చంపేటలోని శ్రీరామ్ సరియన్ పనిచేస్తున్నాడు.

అచ్చంపేట మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య గొడవలు అయ్యాయి. క్రమంలో శుక్రవారం రాత్రి సింధు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కొన ఊపిరితో ఉన్న ఆమెను అచ్చంపేటలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. దాంతో ఆగ్రహానికి గురైన ఆమె కుటుంబీకులు సింధు భర్త నాగార్జును వాహనంలోనే తీవ్రంగా కొట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్ సమీపంలోకి రాగానే అతను మృతిచెందాడు. తమ కూతురు ఆత్మహత్యకు నాగార్జున కారణమని, ఆయనకు డాక్టర్ కృష్ణ, అతని భార్య అండగా ఉన్నారనిమృతురాలి తల్లి ఆరోపించింది. అచ్చంపేట ఎస్ఐ గోవర్ధన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యతోనే సమాజ మార్పు

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి

- కాంగ్రెస్ మ్యానిఫెస్టోను అమలు చేయాలి: విద్యాపరిరక్షణ కమిటీ నేతలు హరగోపాల్, చక్రధర్‌రావు డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కె చక్రధర్‌రావు, ప్రధాన కార్యదర్శి జి హరగోపాల్ అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ సర్కారుకు సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల వరకు విద్యారంగంపై విస్తృతంగా చర్చ జరుపుతామని చెప్పారు.

ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, యువజన సంఘాలతోపాటు విద్యావేత్తలు, రాజకీయ పార్టీల నాయకులను భాగస్వాములను చేస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధర్‌రావు, హరగోపాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్లపాటు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సరిపోయినన్ని నిధులు కేటాయించలేదనీ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని చెప్పారు. ప్రయివేటు విద్యారంగాన్ని ప్రోత్సహించిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యావిధానంలో మార్పు రావాలని ఆకాంక్షించారు. ప్రయివేటు విద్యారంగాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. విద్యాకమిషన్‌ను వేయాలన్నారు. తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కె లక్ష్మినారాయణ, నాయకులు వై అశోక్‌కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, కెఎస్ ప్రదీప్, ఎంఎన్ కిష్టప్ప, ఎం పరశురాం, పి మహేష్, పెద్దింటి రామకృష్ణ, అల్లూరి విజయ్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యాలయానికి చెందిన వందెకరాలను హైకోర్టు నూతన భవనానికి కేటాయించడం సరైంది కాదన్నారు. ప్రస్తుతమున్న హైకోర్టు అందరికీ అందుబాటులో ఉందనీ, ఆ స్థలం సరిపోతుందని చెప్పారు. నూతన భవనాన్ని నిర్మించాలంటే వర్సిటీ భూమి కాకుండా ఇతర చోట కట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులపై తీవ్రమైన పనిభారం ఉందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావను ఉపాధ్యాయులే పర్యవేక్షించాలనీ, తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలకు సంబంధించిన రిపోర్టులను పంపించాలని అన్నారు. ఇవన్నీ చేస్తే ఉపాధ్యాయులు చదువెప్పుడు చెప్పాలని ప్రశ్నించారు. అందరికీ ఉచిత, సమానమైన విద్య అందేవరకు పోరాడతామని చెప్పారు.

డిమాండ్లు :

- ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో తక్షణమే విద్యా వాలంటీర్లను, స్కావెంజర్లను నియమించాలి.
- రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి. ఆ నిధులను ప్రభుత్వ విద్యాసంస్థల కోసమే ఖర్చు చేయాలి.
- రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి. పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి.
- విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారంతోపాటు సాయంత్రం అరటిపండ్లు, పాలు ఇవ్వాలి. హోంవర్క్‌ను పాఠశాలలోనే చేయించిన తర్వాత పిల్లలను ఇంటికి పంపాలి.
- మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలి. అవసరమైన వంట మనుషులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. వందేమాతరం ఫౌండేషన్‌కు ఇచ్చిన కాంట్రాక్టును సమీక్షించాలి.
- ఉన్నత పాఠశాలలన్నింటినీ కేంద్రీయ విద్యాలయాల స్థాయిలో మౌలిక వసతులతోపాటు హాస్టల్ వసతి, ఇతర విద్య, వైద్య అవసరాలను కల్పించి అభివృద్ధి చేయాలి. స్టాఫ్ ప్యాటర్న్ ప్రకారం అన్ని సబ్జెక్టులకూ రెగ్యులర్ ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించాలి.
- తరగతి గదికొక టీచర్, బడికి ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలి. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే నింపాలి.
- అన్ని జిల్లాలకు డీఈవో, డిప్యూటీఈవో, అన్ని మండలాలకు ఎంఈవోలను నియమించాలి.
- హేతుబద్ధీకరణ, రీలొకేషన్, ఏకీకరణ పేరుమీద మూసిన పాఠశాలలన్నింటినీ వెంటనే తెరిపించాలి.
- కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లను వారి అర్హతలు సర్వీసు ప్రాతిపదికన సామాజిక న్యాయాన్ని పాటిస్తూ రెగ్యులరైజ్ చేయాలి.
- ప్రతి ప్రభుత్వ కళాశాలకు దగ్గరగా ఉచిత హాస్టల్, ఉచిత మెస్ వసతులు కల్పించాలి. విద్యార్థులకు విద్యాసంబంధ అవసరాల కోసం ఉపకార వేతనాలను మంజూరు చేయాలి.
- కొత్తగా ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వరాదు.
- ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి వంటి అశాస్త్రీయ ప్రయోగాలను విడనాడాలి.
- బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి.

ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం

పేదలకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్దతు



ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బాధితులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆపొద్దని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని న్యూశాయంపేట ప్రాంతం కందులబండ భూపోరాట కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్సీ సందర్శించారు. సర్వేనెంబర్ 575, 591, 599లోని ప్రభుత్వ భూమిలో ఏడాది కాలంగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. ఏడాదిగా ఈ ప్రాంతంలోని గుడిసెలను అధికారులు, పోలీసులు కలిసి నాలుగుసార్లు కూల్చివేసి, మరో మూడుసార్లు దగ్ధం చేశారు. ఈ క్రమంలో గుడిసెవాసులను నర్సిరెడ్డి కలిసి మట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా భూపోరాట కన్వీనర్ ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ.. గుడిసెలను దగ్ధం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు లేఖ రాయనున్నట్టు వివరించారు. ప్రభుత్వ భూమి దక్కే వరకు పోరాడాలని, మీకు ఎల్లవేళలా మా మద్దతు వుంటుందని పేదలకు హామీనిచ్చారు. గత భూపోరాటాల అనుభవం ప్రకారం పోరాడకుండా ఏ ఒక్కరికీ పట్టా రాదన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ .. గుడిసెలు దగ్ధం చేసిన వారిని ఈనెల 15లోగా అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి బాధితులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా నాయకులు గాదె ప్రభాకర్‌రెడ్డి, తేలూరి ఉప్పలయ్య, కందులబండ భూపోరాట నాయకులు బచ్చు భాగ్యలక్ష్మీ, గుగులోత్ శిరీష, జంపాల మురళి, ఉమా, రజిత, స్వరూపలక్ష్మీ, తులసి రేణుక, అనూష తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - ముషీరాబాద్

గౌడల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, జనగామ జిల్లాకు తక్షణమే సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం తెలంగాణ కల్లుగీత కృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైన్స్‌లో 25 శాతం గౌడ్స్‌కు రిజర్వేషన్లు అమలు చేస్తామని, గీత వృత్తి రక్షణకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు. బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, బడుగు బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయిలి వెంకన్నగౌడ్, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ చైర్మెన్ యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మెన్ గడ్డమీద విజయ్ కుమార్‌గౌడ్, హరిచరణ్ గౌడ్, ఐలన్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ప్రేమ్ దాస్ గౌడ్, బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రొ. కంచ ఐలయ్య 'మా జాతి సూర్యుడు'

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచ మేధావి ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్ తమ జాతి సూర్యుడు అని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. శనివారం ఆ రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా తింతని బ్రిడ్జ్ దగ్గర, కనకపీఠం ఆధ్వర్యంలో సీఎం సిద్ధరామయ్య చేతుల మీదుగా 'మా జాతి సూర్యుడు అవార్డును' ఐలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య మాట్లాడుతూ ఐలయ్య సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పుస్తకాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. ఈ కులాధిపత్య అసమాన సమాజంలో ఆయన లాంటివారి అవసరం చాల ఉందన్నారు. బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా నేటి పరిస్థితులకు అనుగుణంగా వై ఐయామ్ నాట్ ఏ హిందు, బఫెల్లో నేషనలిజం లాంటి అనేక రచనలు చేశారని గుర్తు చేశారు. అవి కులాధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, ఆధునిక శూద్ర సమాజ పురోగతికి, సమసమాజ స్థాపనకు ఎంతగానో దోహదపడేలా ఉన్నాయన్నారు.వీటిని కనక పీఠం కొనియాడిందని తెలిపారు. అనంతరం కనక పీఠం పీఠాధిపతి శ్రీ సిద్ధారామానంద మహాస్వామి ఐలయ్యకు తలపాగా తొడిగి రూ. 50వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కర్నాటక ప్రభుత్వం తమ రాష్ట్రంలోని దళిత బహుజనుల పిల్లలందరికీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ప్రారంభించాలనీ, అగ్రకులాల పిల్లల చదువులకు బహుజనుల పిల్లలు ఏ మాత్రం తీసిపోకుండా చూడాలని సిద్ధరామయ్యని కోరారు. ఈ సభలో కేంద్ర ఎరువులు, రసాయన శాఖ మంత్రి భగవంత్ ఖుబా, కర్నాటక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బైరతి సురేష్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ విప్లవ్, దాసరి శ్రీనివాస్, ఉస్మానియా విద్యార్థులు కొంగల పాండు, గురునాథ్, సురేందర్, దయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు డీవైఎఫ్ఐ కృషి

రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

- సంక్రాంతి వేడుకల్లో భాగంగా క్రీడోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మంచాల

దేశ ఐక్యత కోసం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని నోముల, ఆరుట్ల గ్రామాల్లో సంక్రాంతి వేడుకల్లో భాగంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలను వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్, చేగువేరా ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. ఇలాంటి క్రీడా పోటీలతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. దేశ అభ్యున్నతిలో యువత పాత్ర కీలకం అన్నారు. ప్రతి ఏడాదీ క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, కో-ఆప్షన్ మాజీ సభ్యులు యూసుఫ్ ఆలీ, నాయకులు సిలివేరు రాజు, పల్లాటి జగన్, మార బుగ్గరాములు, పుల్లగల్ల గోపాల్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త ఆందోళన

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మతతత్వ, కార్పొరేట్ అనుకూల, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలని సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం. సాయిబాబు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన ఆ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గ పరిస్థితిలు రోజురోజుకు దిగజారుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం అవుతున్నాయన్నా రు. అంతర్జాతీయంగా యూరోపియన్ దేశాలలో అనేక సమ్మెలు జరుగుతున్నాయనీ, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా, అర్జెంటీనా మొదలగు దేశాలలో విజయవంతంగా సమ్మెలు జరిగాయని చెప్పారు. ప్రపంచవ్యాప్త పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఫిబ్రవరి 16న బీజేపీ కార్పొరేట్ - మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకోలు, రైల్ రోకోలు, చక్కాజామ్, ముట్టడులు, పికెటింగ్‌లు చేయాలనీ, అదే సందర్భంలో రైతు - వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో బంద్‌ను పాటించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో ఆకలి, ఉపాధి, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి చావులు, ఆత్మహత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని వాపోయారు. కార్పొరేట్, మతోన్మాద విధానాలను కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలనీ, కార్మికులు, రైతులు కలిసి ఫిబ్రవరి 16 కార్యక్రమ జయప్రదానికి రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు కార్యక్రమాలు చేయాలని ఆ యూనియన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాల్లో, మండలాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. బీజేపీ మతోన్మాద విధానాలను ఎండగడుతూ కార్మిక, కర్షకులను చైతన్యపర్చాలనీ, 2024 పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక వర్గం నిర్ణయాత్మక పాత్రను పోషించి బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

చెత్తకుప్పలో పసికందు

- నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలో ఘటన



నవతెలంగాణ- తెలకపల్లి

అప్పుడే పుట్టిన పసికందును చెత్త కుప్పలో పడేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో శనివారం వెలుగు జూసింది. సర్పంచ్ భాస్కర్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం.. ఇంకా కండ్లు కూడా తెరవని పసికందును గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో హరిజనవాడలోని మామిళ్ళపల్లి సాయిలు ఇంటి సమీపంలో చెత్త కుప్పలో వదిలేశారు. పసికందను గమనించిన గ్రామస్తులు సర్పంచ్ భాస్కర్ గౌడ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే పసికందును చేరదీసి అధికారులకు, పోలీసులకు తెలిపారు.

గాలిపటం ఎగరేస్తుండగా కరెంట్ షాక్.. బాలుడు మృతి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

సంక్రాంతి పండుగ ముందు రోజు ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు కరెంటుషాక్ తగిలి బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన తనీష్(11) స్నేహితులతో కలిసి లక్ష్మీవాణిటవర్స్ అపార్ట్‌మెంట్ పైన గాలిపటాలు ఎగరవేశారు. ఈ క్రమంలో ఏసీ సరఫరా అయ్యే కరెంటు వైర్‌కు తనుష్ చేతులు తాగిలాయి. దాంతో విద్యుద్ఘాతానికి గురై కింద పడిపోయాడు. తోటి పిల్లలకు వెంటనే కుటుంబీకులకు, అపార్ట్‌మెంట్ వాసులకు చెప్పడంతో ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లగా బాలుడు మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలతో నష్టాలే ఎక్కువ

- పోలీసులకు విశేషాధికారాలు..బెయిలూ కష్టమే
- న్యాయసమ్మతంగానిరీతిలో శిక్షలు : ఐలూ వర్క్‌షాపులో క్రిమినల్ లాయర్ ఎల్.హరీశ్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల వల్ల ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువని ప్రముఖ క్రిమినల్ లాయర్ ఎల్.హరీశ్ అన్నారు. కొత్తచట్టంలో పోలీసులకు విశేష అధికారాలు కల్పించారని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సుందర్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్రిమినల్ చట్టాలపై వర్కుషాపు నిర్వహించారు. దీనికి ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి అధ్యక్షత వహించారు. అందులో భారత న్యాయ సంహిత–2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత–2023, భారతీయ సాక్ష్యా అధినీయం 2023లపై న్యాయవాదులు చర్చించారు. ఈ సందర్భంగా ప్రముఖ క్రిమినల్ న్యాయవాది ఎల్.హరీశ్ మాట్లాడుతూ.. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టులకు ప్రత్యామ్నాయంగా కేంద్రం తీసుకొచ్చిన మూడు చట్టాలు ప్రజలకు లాభం చేకూర్చడం కంటే నష్టాన్నే ఎక్కువ కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాత చట్టాల్లోని సెక్షన్లను, కొత్త చట్టంలోని సెక్షన్లను పోల్చుతూ వివరించారు. చిన్నచిన్న నేరాలకు పెద్దపెద్ద శిక్షలున్నాయనీ, అదే సమయంలో కొన్ని నేరాల్లో పెద్ద నేరాల నుంచి కూడా సులువుగా తప్పించుకునేలా చట్టాలున్నాయని విమర్శించారు. నేరాలకు తగ్గట్టుగా విధించే శిక్షలు విచక్షణాపూరితంగా, న్యాయసమ్మతంగా లేవని ఆందోళన వెలిబుచ్చారు. నేరారోపణకు గురైన నిందితులు తమకు తాము నిరూపించుకునే వెసులుబాటు కూడా సరిగా లేదనీ, నిందితుల హక్కులను హరించేలా చట్టాలున్నాయని వివరించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రమాదానికి కారకులెవరు? వాస్తవ పరిస్థితులేంటి? అనే దానితో సంబంధం లేకుండా పూర్తిగా డ్రైవర్లనే బాధ్యులుగా చూపెడుతూ కఠిన చర్యలు తీసుకోవడం సబబు కాదన్నారు. బాధితులు హక్కులను కూడా కాలరాసేలా కొన్ని అంశాలున్నాయని చెప్పారు. ఉన్న వ్యవస్థలో సరైన రక్షణ కల్పించకుండా కఠిన చర్యలు తీసుకుంటూ పోవడం సరిగాదన్నారు. కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాలకు సంస్కృత, హిందీ పదాలను వాడటంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. వర్క్‌షాపులో ఐలూ గౌరవాధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.రామచంద్రారెడ్డి, శైలజ, వై.శ్రీనివాసరావు, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- మాజీ సీఎం కేసీఆర్, శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా,ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. ఇద్దరు యువకులు మృతి

- పెయింటింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద ధర్నా
- పత్తిపాక ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యుల రాస్తారోకో




నవతెలంగాణ–శాయంపేట

పెయింటింగ్ పని కోసం వెళ్లి.. తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా చెట్టును ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బంజారా ఎల్లాపూర్, నాంపల్లి గ్రామాల మధ్యలో మూలమలుపు వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పోతుగంటి సుధాకర్ ప్రభుత్వ కార్యాలయానికి పెయింటింగ్ చేయడానికి ఒప్పందం చేసుకున్నాడు. పత్తిపాకకు చెందిన పోతుగంటి వంశీ(23), ఎల్లారి పవన్ (22), మామిడి భాస్కర్‌తో పెయింటింగ్ పని చేయిస్తున్నాడు.


శుక్రవారం పని ముగిశాక ముగ్గురు ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా తాడ్వాయి మండలం నాంపల్లి గ్రామ సమీపంలో చెట్టును ఢీకొట్టారు. దాంతో వంశీ, పవన్ అక్కడికక్కడే మృతిచెందగా.. భాస్కర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. భాస్కర్ ను ములుగు ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి మృతదేహాలకు ములుగు సివిల్ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. బాధిత కుటుంబీకులు మృతదేహాలను పత్తిపాక గ్రామంలోని పోతుగంటి సుధాకర్ ఇంటి ముందు వేసి ఆందోళన చేపట్టారు. అదేవిధంగా శాయంపేట – పత్తిపాక ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ దేవేందర్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. సుధాకర్‌ను సంఘటన స్థలానికి పిలిపించాలని ఎస్ఐతో వాగ్వివాదానికి దిగారు. ఆందోళన పెరుగుతుం డటంతో శాయంపేట సర్కిల్ సిఐ మల్లేష్, దామెర, ఆత్మకూరు, పరకాల ఎస్ఐలు అశోక్, ప్రశాంత్, శివకృష్ణ కూడా అక్కడికి వచ్చారు.

కూలీలు మృతిచెందితే సుధాకర్ ఎందుకు బాధ్యత వహించడం లేదని, ఇంటికి తాళం వేసి ఎందుకు పారిపోయాడని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతన్ని పిలిపించి మాట్లాడాలని పట్టుబట్టారు. అయితే, సుధాకర్‌పై పిటిషన్ ఇస్తే.. అతను ఎక్కడ ఉన్నా పట్టుకుంటామని సీఐ మల్లేష్ హామీ ఇచ్చారు. దాంతో వారు ఆందోళన విరమించి మృతదేహాలకు దహనసంస్కారాలు చేశారు. పోతుగంటి వెంకటేశ్వర్లు–అనిత దంపతులకు కుమారుడు వంశీ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎల్లారి మొగిలి–జయలక్ష్మి దంపతులకు కుమారుడు పవన్, కుమార్తె సంతానం. రెండు కుటుంబాల్లో ఇంటి బాధ్యతలు చూడాల్సిన కొడుకులు మృతిచెందడంతో తల్లిదండ్రులు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,950	▲	120
22 క్యారెట్లు	57,700	▲	100
కిలో వెండి	77,500	-	---



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	92
రిటైల్ (లైవ్)	రూ.	114
స్కిన్‌తో	రూ.	165
స్కిన్‌లెస్	రూ.	188

సింగరేణికి బలం అవుతా..

"బొగ్గు ఉత్పత్తిలో దేశంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఖ్యాతి పొంది, దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ మనుగడ కోల్పోకుండా ఆ సంస్థను కాపాడుకునే బలాన్ని అవుతా.. ప్రపంచ వ్యాప్తంగా థర్మల్ పవర్‌కు డిమాండ్ పెరుగుతోంది. దేశంలో సింగరేణి బొగ్గుకు మంచి డిమాండ్ ఉంది. శతాబ్దాధిక చరిత్ర కలిగిన సింగరేణి కాపాడుకునేలా రక్షణ చర్యలు చేపడతా" అని సింగరేణి సంస్థ సీఎండీ బలరాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఈ సంస్థ రెండో సీఎండీగా బాధ్యతలు చేపట్టి, గనుల పరిశీలన, కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు మొదటిసారిగా రామగుండం ప్రాంతానికి వచ్చిన బలరాంతో 'నవతెలంగాణ' ముఖాముఖి నిర్వహించింది.



నవతెలంగాణ – కోల్‌సిటీ

నవతెలంగాణ :సింగరేణిలో మీరు గుర్తించిన సమస్యలు ?

సీఎండీ : సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటు అవసరం. ఇప్పుడు ఉన్న గనుల నుంచి 2029 –30 వరకు బొగ్గు ఉత్పత్తి చాలా అధిక స్థాయిలో ఉంటుంది. 80 నుంచి 90 మిలియన్ టన్నుల వరకు ఉత్పత్తి కొనసాగి.. అనంతరం ఉత్పత్తి తగ్గిపోయే అవకాశం ఉంది. అప్పటిలోగా కొత్త గనులను గుర్తించాలి. కొత్తగనుల నిర్మాణంపై అధ్యయనం కొనసాగుతోంది. ఇప్పటికే ఇల్లందు, కోయగూడెం, శ్రావణపల్లి, సత్తుపల్లి ప్రాంతాన్ని సందర్శించి కొత్త బొగ్గు బ్లాకుల నిర్మాణంపై పరిశీలన చేస్తున్నాం. ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే గనుల వేలానికి వెళ్లే ఆలోచన సైతం చేస్తున్నాం. నష్టాలు లేకుండా సంస్థను నడిపించేలా కృషి చేస్తున్నాం. రష్యా, ఉక్రెయిన్‌తోపాటు యూరోపియన్ దేశాల్లో ప్రస్తుతం థర్మల్ పవర్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ నెలకొంది.

నవతెలంగాణ: గత ప్రభుత్వం సింగరేణికి పెట్టిన బకాయిలపై దృష్టి సారించారా?

సీఎండీ : గత ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి చేసిన విద్యుత్‌తోపాటు బొగ్గుకు సంబంధించిన బకాయిలు రావాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వంతో చర్చించాం. మంత్రుల ఆధ్వర్యంలో సమీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకెళ్తాం. ప్రస్తుతం ఎప్పటికప్పుడూ ప్రభుత్వం నుంచి రావాల్సిన నగదు అందుతోంది.

నవతెలంగాణ : సింగరేణి గనులను పెంచుకునే అవకాశం ఉందా?

సీఎండీ : తెలంగాణలోని కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, బొగ్గు వెలికితీతపై హక్కు ఇక్కడి స్థానిక సంస్థ అయిన సింగరేణికే ఉంటుందని నిజాం హయాంలో చేసుకున్న త్రైపాక్షిక ఒప్పందాలు ఉన్నాయి. ఆ మేరకు కృషి చేస్తే కొత్త గనులకు అవకాశం ఉంది. చాలా బొగ్గు బ్లాకులు మనకు అందుబాటులో ఉన్నాయి. కోయగూడెంలాంటి ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. బయటవారి కంటే సింగరేణి బొగ్గును ఉత్పత్తి చేయడం ఇక్కడ చాలా సులువు. పాత గనులకు అనుబంధంగా చాలా కొత్త బ్లాకులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే ఉపాధి, బొగ్గుకు కొదువలేదు. ఒరిస్సా ప్రభుత్వం అక్కడి నైనీ బొగ్గు బ్లాకులను సింగరేణి ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోంది.

నవతెలంగాణ : కార్మికుల సంఖ్యను పెంచేందుకు ఏ చర్యలు చేపట్టబోతున్నారు?

సీఎండీ : అండర్ గ్రౌండ్ గనుల్లోనే కార్మికుల సంఖ్య అధికంగా ఉంది. ఈ మైన్లలో ఆదాయం కంటే బొగ్గు ఉత్పత్తికే అధిక వ్యయం అవుతోంది. రూ.10 వేలు ఖర్చు చేస్తే రూ.4వేలలోపే ఆదాయం వస్తోంది. కోల్ ఇండియాలో సైతం రోజురోజుకూ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ప్రత్యామ్నాయ ఉపాధి, ఆదాయ వనరుల మార్గాలను అన్వేషిస్తున్నాం. దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచే అవకాశం ఉంది. కార్మికులు వర్క్ కల్చర్‌ను అలవర్చుకొని, పనిలో నాణ్యత పెంచితే సంస్థను అందరం కలిసి కాపాడుకోవచ్చు.

నవతెలంగాణ: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోబోతున్నారు?

సీఎండీ : కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్ గ్రీవెన్స్ ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నాం. దీంతో కార్మికులు ఎవరూ కొత్తగూడెం వరకు వచ్చే అవసరం ఉండదు. శిథిలమైన క్వార్టర్లను పరిశీలించాం. రామగుండం రీజియన్ పరిధిలో 4వేల వరకు శిథిలమైన క్వార్టర్లు ఉన్నాయి. 18వందల వరకు పూర్తిగా పనికి రాకుండా పోయాయి. వాటిపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటాం. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం.

నవతెలంగాణ : సింగరేణి ఆస్పత్రులపై ఆధునీకీకరణకు ఎం చేయబోతున్నారు.

సీఎండీ : సింగరేణి ఆస్పత్రుల్లో ఉన్న సౌకర్యాలను మరింత మెరుగు పర్చుతాం. ప్రైవేటు ఆస్పత్రులకు రెఫర్ చేసే కేసులను తగ్గించేలా సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తాం. దీనికి అనుగుణంగా క్యాథల్యాబ్, ఈఎమ్ఆర్ ఐ, సిటీ స్కాన్, కార్డియాలజీ లాంటి సేవలు అందేలా గోదావరిఖని, కొత్త గూడెంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా చర్య తీసుకుంటాం. ఆరు నెలల్లో దీనిని అమలు చేయాలన్న ఆలోచనలో ఉన్నాం.

నవతెలంగాణ : 80శాతం స్థానికులకే కాంట్రాక్టు ఉద్యోగాలు ఎలా అమలు చేయబోతున్నారు ?

సీఎండీ : ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగా 80 శాతం కాంట్రాక్టు ఉద్యోగాలను స్థానికులకు ఇస్తాం. దానికి అనుగుణంగా స్కిల్ డెవెలప్‌మెంట్ ప్రొగ్రాంలను రూపొందిస్తున్నాం. దీనిలో భాగంగా నవభారత్, జీఎంఆర్ సంస్థలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలను పరిశీలించాం. వాటిలో హౌస్ హోల్డ్ సర్వీసెస్‌లో భాగంగా ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, ఏసీ, రిఫ్రిజిరేషన్ రిపేరింగ్, మోటర్ మెకానిక్, డీటీపీ, బ్యూటీఫికేషన్, ఎంబ్రాయిడరీ, సోలార్ టెక్నీషియన్, డ్రోన్ టెక్నీషియన్, జ్యూట్ బ్యాగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటిలెజెన్సీ, సోలార్ టెక్నీషియన్, ఈవీ వెకిల్స్, ఆటో క్యాడ్ లాంటి 20కోర్సులను గుర్తించాం దానికి అనుగుణంగా 10కోర్సులను మొదట ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని యువతకు స్టైఫండ్ సైతం అందేలా చర్య తీసుకుంటాం.

కొత్త గనుల నిర్మాణానికి ఏర్పాట్లు

- మన బొగ్గుకు మంచి డిమాండ్
- ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న థర్మల్ పవర్ ఉత్పత్తి
- డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి చేయాలి
- వర్క్ కల్చర్ పెరిగితేనే అది సాధ్యం
- స్థానిక యువతకు ఉపాధి కల్పన కార్యక్రమాలు
- స్కిల్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాంపై అధ్యయనం : 'నవతెలంగాణ'తో సింగరేణి సంస్థ సీఎండీ బలరాం

సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో పర్యటించిన సీఎండీ

- ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి : సీఎండీ ఎన్.బలరాం నాయక్

సింగరేణి సీఎండీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాంనాయక్ పెద్దపల్లి జిల్లాలోని ఆర్జీ–1 ఏరియాలో శనివారం విస్తృతంగా పర్యటించారు. ఆయనను బంగ్లాస్ ఏరియా వద్ద ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ పూలబొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం జీడీకే–2వ భూగర్భ గనికి వెళ్లి అక్కడ బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల గురించి చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంస్థ ఎల్లప్పుడూ పాటు పడుతుందని, ఉద్యోగుల అవసరాలకు తగ్గట్టు అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతుందని అన్నారు. కార్మికులకు శాశ్వత తాగునీటి కోసం త్వరలో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు.

సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి మ్యాపు ద్వారా చర్చించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పీ, శ్రీరాంపూర్ ఏరియాల జీఎంలతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను తెలుసుకొని సూచనలు, సలహాలు ఇచ్చారు.వారి వెంట జీఎం పర్సనల్ (ఐఆర్‌పీఎం) బి.హనుమత్‌రావు,ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ. సూర్యనారాయణ, ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఎపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవ రెడ్డి, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, ఎస్ఓటు జీఎం రాం మోహన్, ఎజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఇతర అధికారులు తదితరులున్నారు.

గురుకుల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్
- సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో గురుకుల ఉపాధ్యాయులు ఆరేండ్లుగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారాన్ని తొలగించాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డి ఎల్లయ్య అధ్యక్షతన టీఎస్‌యూటీఎఫ్ అనుబంధ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు గురుకుల సొసైటీలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖలో 40 వేల పాఠశాలలు ఒకే డైరెక్టర్ పరిధిలో ఉన్నప్పుడు వెయ్యి గురుకులాలకు ఐదు సొసైటీలు, ఐదుగురు కార్య దర్శులు, ప్రత్యేక యంత్రాంగం అవసరమా?అని ప్రశ్నించారు. నూతనఉపాధ్యాయుల నియామకాలకు ముందుగానే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయిలో సాధిస్తున్న విజయాలను ప్రశంసించే అధికారులు అందుకు కృషిచేస్తున్న ఉపాధ్యాయులను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనాలివ్వాలని చెప్పారు.అన్ని గురు కులాలకూ శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ సింహాచలం, వివిధ గురుకులాల నుంచి హాజరైన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎల్లయ్య, శశిధర్ ఎన్నిక

సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా డి ఎల్లయ్య (ఆసిఫాబాద్), ప్రధాన కార్యదర్శిగా ఎస్ శశిధర్ (నల్లగొండ), కోశాధికారిగా ఎండి అనీసా (సిద్దిపేట), ఉపాధ్యక్షులుగా వి బోస్, ఎ ప్రేమ్ కుమార్, పి నరేందర్, టి మాధవి, వసీఫ్ అజమ్, రహీమ్ పాషా, కార్యదర్శులుగా శాంసన్, ఎం జనార్ధన్, పుష్ప, కృష్ణయ్య మరో పది మంది కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కరెంటు వైర్లతో జాగ్రత్త

- టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ



నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్‌లైన్లకు దూరంగా బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగుం వేయాలని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ జాగ్రత్తలు చెప్పారు. సంక్రాతి పండుగకు పతంగులు ఎగురవేయడం ఆనవాయితీ అనీ,ఎలాంటి ప్రమాదాలు జర క్కుండా సురక్షిత ప్రాంతాల్లో వీటిని ఎగురేయాలని సూచించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేస్తే,మాంజాల వల్ల ప్రమాదాలు జరిగి, విద్యుత్ అంతరాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. కొద్దిపాటి సాధారణ జాగ్రత్తలు పాటిస్తే, పండుగను సంతోషంగా జరుపుకోవచ్చని సూచించారు. బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లోనే పతంగులు ఎగురవేయాలనీ, కాటన్, నైలాన్, లెనిన్‌తో చేసిన మాంజాలను మాత్రమే వాడాలని సూచించారు. మెటాలిక్ మాంజాలు విద్యుత్ వాహకాలు అయినందున, అవి లైన్లపై పడితే విద్యుత్ షాక్‌కు గురువుతారని హెచ్చరించారు. కరెంటు వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై మాంజాలు పడితే వాటిని వదిలేయాలనీ, తీసే ప్రయత్నంలో ప్రమాదాలకు గురికావద్దని హితవు చెప్పారు. బాల్కనీలు, గోడల మీది నుంచి పతంగులు ఎగురవేయొద్దనీ, పెద్దలు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తక్షణం 1912 కాల్‌సెంటర్ లేదా సమీప విద్యుత్ కార్యాలయం, సంస్థ మొబైల్ యాప్ లేదా ఎష్ఎష్.ంశీబ్‌ప్రవతీఅజూశీఎవతీ.ఎశీఎ ద్వారా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేస్తే, తక్షణ రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ధరల దోపిడీ.. 'జీరో' దందా..!

ఖమ్మం మార్కెట్ ఆదాయానికి భారీ గండి

- నిలకడ లేని మిర్చి ధరలతో రైతుల్లో ఆందోళన
- వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి తుమ్మల సమీక్ష
- అవకతవకలకు పాల్పడితే చర్యలని హెచ్చరిక



నవతెలంగాణ– ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం మిర్చి మార్కెట్లో 'జీరో' వ్యాపారం జోరుగా నడుస్తోంది. ఓవైపు ధరలు తగ్గించి దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు మరోవైపు ఈ జీరో దందాను కొనసాగిస్తున్నారు. రోజుకు కనీసం రూ.3 లక్షల వరకు మార్కెట్ ఆదాయానికి గండికొడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. రోజుకు 30వేల బస్తాలు అమ్మకానికి వస్తే వాటిలో సగం, అంతకన్నా తక్కువ సరుకును మాత్రమే చూపించి మార్కెట్‌కు రావాల్సిన ఆదాయాన్ని వ్యాపారులు కాజేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. మార్కెట్‌కు వచ్చిన సరుకును బయటే బేరమాడి కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు ధరలను తగ్గించి కొనుగోలు చేస్తుండటంతో రైతులు కూడా నష్టపోతున్నారు. మార్కెట్లో చోటుచేసుకుంటున్న దోపిడీపై రైతులు ఆందోళన నిర్వహించారు. ఖమ్మం మార్కెట్ విషయంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. అధికారులను హైదరాబాద్ పిలిపించి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్లలో జెండా పాటలు, రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెట్లకు వస్తున్న ఆదాయంపై నాలుగు రోజులుగా సీరియస్‌గా దృష్టి సారించారు. శుక్రవారం ఆకస్మికంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను మంత్రి సందర్శించారు. రైతులతో మాట్లాడారు. ధరల్లో వ్యత్యాసాలు, మార్కెట్ ఆదాయానికి గండికొట్టే చర్యలపై వ్యాపారులు, అధికారులను సీరియస్‌గా హెచ్చరించారు. పండుగ తర్వాత ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఊరుకునేది లేదని చెప్పారు.

జెండాపాటతో పొంతన లేని ధరలు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జెండాపాటతో పొంతన లేకుండా ధరలు ఉంటాయి. తద్వారా రైతులు నష్టపోవాల్సి వస్తోంది. పంట విక్రయాలు పెరిగే కొద్దీ ధరలు తగ్గుతుండటంపై రైతుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. నెల రోజులుగా మిర్చి ధర దాదాపు రూ.3,500కు పైగా తగ్గింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సోమవారం క్వింటాల్ మిర్చి గరిష్ఠంగా రూ.21వేల ధర పలకగా మంగళవారం నాటికి రూ.500 తగ్గింది. మంత్రి సమీక్షలు, హెచ్చరికల నేపథ్యంలో ధరను కొంతమేర పెంచారు. శుక్రవారం క్వింటాల్ మిర్చి గరిష్ఠంగా రూ.21,300 ధర పలికింది. గత నెలలో రూ.24,500 పలికిన మిర్చి ధర ఈ నెల ఆరంభంలో 23,600కు చేరింది. 3వ తేదీన రూ.23వేలున్న ధర 8వ తేదీ నాటికి క్రమేణా క్షీణించి.. రూ.21వేలుగా నమోదైంది. ఒకటి, రెండు లాట్లకే జెండాపాట ధరలు పెట్టి మిగిలిన మొత్తానికి రూ.20వేల లోపే ధరలు పెడుతుంటంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

విదేశాల్లో డిమాండ్ ఉన్నా..

తేజా రకం మిర్చికి విదేశాల్లో డిమాండ్ ఉన్నా.. నాణ్యత పేరు చెప్పి వ్యాపారులు దగా చేస్తున్నారు. మొదటి కోత మిరపకాయలు కావడంతో తేమ అధికంగా ఉందని, మిర్చి నాణ్యత లేదని తక్కువ ధరకు కొంటున్నారు. రెండేండ్లుగా తామర పురుగు ప్రభావం ఉండటంతో రైతులు ఈ ఏడాది ముందస్తుగా మిరప సాగు చేశారు. ఆగస్టులో సాగు ప్రారంభించాల్సిన పంటను జులైలోనే మొదలు పెట్టడంతో.. ఫిబ్రవరిలో రావాల్సిన పంట జనవరి నుంచే వస్తోంది. ఇదే సమయంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లోనూ మిర్చి కోతలు ప్రారంభించడంతో ధరలు తగ్గుతున్నాయనే వాదనను వ్యాపారులు ముందుకు తెస్తున్నారు.

సరుకు తక్కువ పేరుతో ఆదాయానికి గండి...

మార్కెట్‌కు ఈ నెల ఆరంభం నుంచి రోజుకు పదివేల బస్తాలకు పైగానే వస్తున్నాయి. కానీ వ్యాపారులు, అధికారులు ఏకమై సరుకు తక్కువగా వస్తుందని సాకు చూపించి మార్కెట్ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈనెల ఆరంభంలో ఏడువేల బస్తాలు, ఐదో తేదీ నాటికి 8,600 బస్తాలు చూపించారు. మంత్రి తుమ్మల దృష్టి సారించే వరకు పదివేల లోపు బస్తాలనే చూపించారు. సోమవారం నుంచి 14వేలకు పైగా బ్యాగ్‌లు వచ్చినట్లు చూపుతున్నారు. కానీ ఇప్పటికి కూడా వచ్చిన సరుకులో సగం మాత్రమే మార్కెట్ గణాంకాల్లో నమోదవుతుందనే ఆరోపణలున్నాయి.

పర్యవేక్షణ నిమిత్తం ప్రత్యేక బృందాలు...

తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతశాఖల మంత్రి

మిర్చి కొనుగోళ్లలో అవకతవకలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. ధరల్లో వ్యత్యాసం రాకుండాచూస్తున్నాం.అదనపు సిబ్బందిని కూడా నియమించాలని ఆదేశాలిచ్చాం. పంట సీజన్‌లో అదనపు ఉద్యోగులను నియమించి దళారులు, లైసెన్స్‌లు లేనివారు మార్కెట్లోకి రాకుండా చూడాలని చెప్పాం. రైతులతో పాటు మార్కెట్ ఆదాయానికి కూడా గండిపడకుండా చర్యలు చేపట్టాం.

చైతన్యపురి స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ



నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ నూతన డీసీపీ సిహెచ్. ప్రవీణ్ కుమార్ శనివారం చైతన్య పురి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. తర్వాత వారికి తగు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాల గురించి ఆరా తీశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు సొంత ఊర్లకు వెళ్ళేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. నేరాల నివారణకు పెట్రోలింగ్, రాత్రి గస్తీ పటిష్టం చేయాలని ఇన్‌స్పెక్టర్ నాగార్జునకు సూచించారు. అనంతరం స్టేషన్ అంతా కలియ తిరిగి, రికార్డులను పరిశీలించారు. డీసీపీ వెంట ఇన్‌స్పెక్టర్ బోయ నాగార్జున, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ- బడంగ్ పేట్

విద్యార్థి అదృశ్యమైన ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండలం సర్దార్ నగర్ గ్రామానికి చెందిన గుట్టకాడి జంగమ్మ భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరి పిల్లల్లో ఒకరు జి.రాకేష్ ఈ నెల 12న మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతనికి ఫోన్ చేయడా స్విచ్ఛాఫ్ రావటంతో ఆందోళనకు గురైన తల్లి జంగమ్మ పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇండ్లల్లో వెతికారు. అయినా అతని ఆచుకీ లభించకపోడంతో తల్లి జంగమ్మ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేను కలసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మిక సంఘం నాయకులు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ మాట్లాడుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో చెత్త డంపింగ్ యార్డ్ లేకపోవడంతో చెత్తను డంప్ చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనివార్య పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఉప్పల్, నాగోల్, రామాంతపూర్ లాంటి ప్రాంతాలకు వెళ్లి అక్కడి అధికారులకు, సూపర్ వైజర్లకు లంచాలు ముట్టజెప్పి మరి చెత్తను డంప్ చేయాల్సి వస్తోందని ఆరోపించారు. 5 ఏండ్ల నుండి ఇంటింటికీ తిరిగి ఆయా ఇంటి యజమానులు ఇచ్చే కేవలం వంద రూపాయలతోనే జీవనం సాగిస్తున్నారనీ, పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వచ్చే ఆదాయం పెట్రోల్, డీజిల్ ఇతర ప్రయాణపు ఖర్చులకే సరిపోవడం లేదని అన్నారు. ఈ నూతన సంవత్సరం నుండి స్వచ్ఛ కార్మికులకు ఇంటికి రూ.150 చొప్పున పెంచేందుకు మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయించాలని, తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో శాశ్వత డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏం. సత్యనారాయణ, స్వచ్ఛ ఆటో కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వస్రయ్య, ఏ రామకృష్ణ కోటయ్య, సిద్ధూ, జహంగీర్, రాజు, సీతారాములు, సతీష్, కళ్యాణ్, చిన్న బాలు, భీమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల చోరీలు..పట్టుబడిన నిందితులు

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

వయస్సు31..23 ద్విచక్ర వాహనాలు చోరీ





నవతెలంగాణ-హయత్ నగర్

మెట్రోస్టేషన్ల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న రాయుడు చైతన్య సాయికుమార్(31) అనే వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం నిందితుడి వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మీడియాకు వెల్లడించారు. సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో నివాసం ఉంటున్న రాయుడు చైతన్య సాయి కుమార్ స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం. చెడు అలవాట్లకు బానిసై మెట్రో వద్ద పార్కింగ్ చేసిన వాహనాలను దొంగలించి, నెంబర్ ప్లేట్ లను మార్చి, నకిలీ రిజిస్ట్రేషన్‌ల సాయంతో ఓఎల్ఎక్స్ లో అమ్మకానికి పెట్టేవాడు. శనివారం నాగోల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ వద్ద ఉప్పల్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించగా అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. తొమ్మిది పోలీస్ స్టేషన్ పరిధిలో 23 బైక్‌ల చోరీల్లో 19 కేసుల్లో హస్తం ఉన్నట్లు తేలింది. నిందితుని వద్ద నుండి 23 ద్విచక్ర వాహనాలు, ప్రింటర్, ల్యాప్ టాప్, ఫేక్ రిజిస్ట్రేషన్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ నిందితుడిపై వివిధ క్రైమ్ కేసులు ఉన్నాయి. పోలీసులు దొంగలను పట్టుకోవడం కోసం ఎంత టెక్నాలజీ వాడుతున్నామో..అంతే స్థాయిలో నిందితులు కూడా టెక్నాలజీ వాడుతున్నారు. ఉప్పల్ స్టేషన్‌లో 7 కేసులు. గోపాలపురం, ఎస్ఆర్ నగర్, కొత్తగూడెం, విజయవాడ, మియాపూర్ లలో కేసులు నమోదయ్యాయి. గతంలో పలు కేసుల్లో జైల్‌కు వెళ్లి వచ్చిన దొంగ బుద్ధి మార్చుకోలేదు. కమిషనర్ వెంట మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఏసీపీ చంద్ర శేఖర్, ఉప్పల్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న యువకుడు అరెస్ట్...

జల్సాలకు అలవాటు పడి, తాళాలు వేసి ఉన్న ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని కుషాయిగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుడి వివరాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. కుషాయిగూడలోని మార్కెట్ వెనుక నివాసం ఉంటున్న కొంతం సాయి కిరణ్ రెడ్డి అలియాస్ చింటూ. ఇతని స్వస్థలం నాచారం మల్లాపూర్. మధ్యాహ్నం నాచారం, కీసర, మేడిపల్లి, మల్కాజిగిరి, కుషాయిగూడలలో 2021లో కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లాడన్నారు. 2023 జులై లో విడుదల అయ్యాక చర్లపల్లిలోని ఓ కంపెనీ లో పనిచేసేవాడు. నిందితున్ని అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 30తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం, ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం వాటి విలువ రూ.18,50,000 ఉటుందని చెప్పారు. ఆయన వెంట మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఏసీపీ చంద్ర శేఖర్, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ సాయి ప్రకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ ట్రాలీలు దొంగతనం చేసే ఇద్దరు అరెస్ట్...

రైతులు పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్ ట్రాలీలను దొంగలించిన ఇద్దరిని మాడ్గుల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం రాచకొండ సీపీ సుధీర్ బాబు నిందితుల వివరాలు మీడియాకు వెల్లడించారు. నల్గొండ జిల్లా లోహాలియా మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేష్.. నల్గొండ జిల్లా కనగల్ మండలం, చర్ల గౌరారం గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్నలు కూలి పని చేసేవారని తెలిపారు. వారి కుటుంబాలకు సరిపడా డబ్బులు రాకపోవడంతో ట్రాక్టర్ ట్రాలీలను ఇంజన్ సహాయంతో దొంగలించేవారన్నారు. మాడ్గులకు చెందిన బాధితుడి ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకుని, నిందితుల వద్ద నుండి 13 ట్రాక్టర్ల ట్రాలీలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మొత్తం వాటి విలువ 20లక్షల రూపాయలు ఉంటుందన్నారు. మొత్తం వారిపై 12కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాసరావు, మాడ్గుల ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం



- సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఫుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్ హెచ్చరించారు. సంతోష్ నగర్ డివిజన్ ఓవైసీ చౌరస్తా లక్కీ హోటల్ నుండి వెంకటేశ్వర ఆలయ కమాన్, యాదగిరి థియేటర్ వరకు ఉన్న ఫుట్‌పాత్‌లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, ఆ వ్యాపారస్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాదచారులు, వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. సీఐ వెంట సంతోష్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటప్ప మొజిరం, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

లబ్దిదారులకు
డాక్యుమెంట్లను అందజేయాలి

బీజేపీ కేంద్ర సెంట్రల్ డిసిప్లినరీ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్



నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 58, 59 ప్రకారం వేల సంఖ్యలో ప్రజలు తమ భూములను క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకున్నారని బీజేపీ కేంద్ర సెంట్రల్ డిసిప్లినరీ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ క్రమబద్దీకరించిన భూముల డాక్యుమెంట్లను లబ్దిదారులకు వెంటనే అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకొని ప్రభుత్వానికి చలాన్ చెల్లించి, రిజిస్ట్రేషన్ కాకుండా కొంతమంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. వారందరికీ న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై అధికారులకు స్పష్టత లేదని, లబ్దిదారులు అధికారులను నిలదీస్తే.. జీఓ 58, 59 సైట్‌ను ప్రభుత్వం నిలిపివేసిందని, ఎప్పుడు సైట్ ఓపెన్ చేస్తారో తెలియదని అధికారులు బదులిస్తున్నారని చెప్పారు. చలాన్ చెల్లించిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంక్రాంతి సంబరాల్లో కమలా సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని రెడ్డి బ్రదర్స్ గల్లీలో శనివారం ముగ్గుల పోటీ, కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది అన్నారు. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయని చెప్పారు. ఈ సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు, ముచ్చట గొలుపు గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు తదితర వాటితో మొదలవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, గండి సన్నీ ప్రకాష్ రెడ్డి, శైలజ, యదా శంకర్, విక్కీ, శశిధర్, విజయ లక్ష్మీ, ఆదిలక్ష్మి, ప్రమీల, ఉష, పరమేశ్వరి, సుధీర్, ప్రదీప్, వర్షిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో 27వ డివిజన్‌లో శ్రీ వివేకానంద స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

'మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, శశికళ, కవిత, సీఐటీయూ చాంద్రాయన్‌గుట్ట కార్యదర్శి ఎస్ కిషన్ అన్నారు. ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో చాంద్రాయన్‌గుట్టలోని గౌస్ నగర్ ఈడబ్ల్యూఎస్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని అన్నారు. అదేవిధంగా ఐద్వా మహిళా సంఘం నిరంతరం మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. మహిళలపై దాడులు, లైంగిక దాడులు జరిగితే ముందుగా స్పందించేది ఐద్వా మహిళా సంఘం అని అన్నారు. మహిళల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు వెంకటేష్, స్వామి, రాజేశ్వరి, జీవన్, లతా, మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ - ధూల్ పేట్

ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం, జుమ్మెరాత్ బజార్‌లోని దేవినగర్ బస్తీలో సంక్రాంతి సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్.ఆశాలత, ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకురాలు పి.శశికళలు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలకు అసాధ్యమైనది ఏమి లేదన్నారు. అనంతరం పోటీలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.స్వరూప, ఎల్.కవిత, ఎ.కృష్ణ, బస్తీ నాయకులు జి.హర్సింహ, కే.రాజేశ్వర్, కె.గోపి, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు పి.నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాన్ని
ఎగరేయడానికి వెళ్లిన బాలుడు మృతి



నవతెలంగాణ - నాగోల్

గాలిపటాన్ని ఎగురవేయడానికి మేడ పైకి వెళ్లిన బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన నాగోల్ డివిజన్‌లో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఒంగోలు జిల్లా దర్శి మండలం బండి వెలగల్లే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు 12 ఏండ్ల కిందట జీవనోపాధి కోసం వచ్చి నాగోల్‌లో నివాసం ఉంటున్నాడు. అతడు తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు. వెంకటేశ్వర్లు, మల్లేశ్వరికి ముగ్గురు సంతానం. వీరికి మృతుడు శివకుమార్(13)తోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. శివకుమార్ నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. నాగోల్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో శివకుమార్ తోపాటు మరొక బాలుడు గాలిపటాన్ని ఎగురవేయడానికి మూడంతస్తుల భవనం పైకి వెళ్లారు. కానీ ఆ భవనంపై గాలి రాకపోవడంతో పక్కనే ఉన్న మరో భవనం పైకి దూకారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న కుక్క వాళ్లను వెంబడించడంతో శివకుమార్ ఆ భవనం పైనుండి కింద ఉన్న రేకుల ఇంటిపై దూకడంతో పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే ఆ రేకుల ఇంట్లో ఉన్నవారు భయపడుతూ వచ్చి చూసే సరికి తలకు, కాళ్లకు బలమైన గాయాలు, రక్తస్రావంతో శివకుమార్ మృతి చెంది ఉన్నాడు. వెంటనే మృతుడి తల్లీదండ్రులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వస్థలానికి తరలించినట్లు తెలిసింది.

బ్యాలెట్ పేపరు తెండి.. ఈవీఎంను తొలగించండి



- ఎంపీజే (తెలంగాణ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ - ధూల్ పేట్

ఎన్నికల్లో ఈవీఎంను తొలగించి, బ్యాలెట్ పేపరును తీసుకురావాలని వక్తలు పేర్కొన్నారు. మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జనరల్ సెక్రెటరీ సలీమ్ అల్ హిందీ అధ్యక్షతన శనివారం పాతబస్తీ పురానీహవేలిలో ఎంపీజే ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 'బ్యాలెట్ పేపర్ను తెండి - ఈవీఎంను తొలగించండి' శీర్షికన జరిగిన ఈ సమావేశానికి ఎంపీజే జిల్లా స్థాయి నాయకుల తోపాటు పలు సామాజిక సంస్థల ప్రతినిధులు, మేధావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరగాలంటే బ్యాలెట్ పేపర్ను తీసుకురావడం అవశ్యమని అందరూ ముక్తకంఠంతో నొక్కి వక్కాణించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సార్వత్రిక ఎన్నికలకు బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగిస్తుండగా, మన దేశంలో ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. ఇప్పటికే మన దేశంలో ఉపయోగిస్తున్న ఈవీఎం మెషీన్లపై మేధావులు, న్యాయవాదులు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి పక్షాలు సైతం వీటి పట్ల సుముఖంగా లేవని వారు చెప్పారు. ఎంపీజే జనరల్ సెక్రెటరీ సలీముల్ హిందీ ఈ సమావేశానికి కన్వీనర్‌గా వ్యవహరించారు. రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, హైకోర్టు సీనియర్ న్యాయ వాది కరుణాకర్ రెడ్డి, డాక్టర్ ఆతిఫ్ ఇస్మాయిల్ (సర్జన్, నిమ్స్ హాస్పిటల్), షహనాజ్ ఫాతిమా, రాజారావు పాల్గొన్నారు.

ఘనంగా సామిడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హయత్ నగర్

సీపీఐ హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మన్సూరాబాద్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శనివారం కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు కందుల సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి సామిడి శేఖర్‌ను శాలువాతో సత్కరించారు.తర్వాత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాల వలనే పేదలకు భూములు, ఇండ్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. పేదల కోసం పోరాటం చేసేది ఎర్ర జెండా అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని ఆశిద్దాం అని అన్నారు. అనంతరం మన్సూరాబాద్ సీపీఐపార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదులో వారు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి'

నవతెలంగాణ - ధూల్ పేట్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ నేషనల్ కో ఆర్డినేటర్ విజయ రాజు గడ్డపాటి అన్నారు. పాతబస్తీ మైనారిటీ క్రైస్తవ నాయకులు శనివారం విజయ రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చర్చెస్ కన్వీనర్ బుర్ర గళ్ళ ఆనందం మాట్లాడుతూ క్రైస్తవ సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటులో లేవనెత్తి నాయకులు క్రైస్తవుల నుంచి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల నాయకులు రామ్నాథ్, ప్రేమ్ కుమార్ పాస్టర్, జాషువా కాలేబ్ రాజ్, నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

మంద సంజీవరెడ్డికి మాతృవియోగం


వెంకటమ్మ (ఫైల్)

- నివాళులర్పించిన నాయకులు, కాలనీవాసులు

నవతెలంగాణ-బోడుప్పల్

ఘటకేసర్ మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి మాతృమూర్తి మంద వెంకటమ్మ (85) శుక్రవారం రాత్రి పరమావదించారు. ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, కాలనీల వాసులు వెంకటమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బోడుప్పల్ వైకుంఠ దామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఉప్పల్ ప్రజలకు
భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు : కార్పొరేటర్ బన్నాల

నవతెలంగాణ-ఉప్పల్



ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బోగి, సంక్రాంతి, కనుమ పండగను శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.

భారత్ జోడో న్యాయ్ యాత్రతో అన్ని వర్గాలకు మేలు



- టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టబోయే భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం, స్వేచ్ఛా దొరుకుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం భారత్ జోడో న్యాయ్ యాత్ర కోసం రూపొందించిన పోస్టర్‌ను తన కారుకు అతికించిన యాత్రకు మద్దతు తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్యం కాపాడేందుకు చేస్తున్న న్యాయ యాత్ర లో ప్రతి ఒక్కరూ పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

విద్యా వాలంటీర్లకు వేతనాలు చెల్లించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్లుగా పని చేస్తున్న సునీత, మంజులకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జీతాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, శోభా రెడ్డి, విజయ్ కుమార్, గురు నందన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని ఎదులాబాద్ గ్రామానికి చెందిన మాచర్ల పాండు (గురు స్వామి) ఆధ్వర్యంలో శుక్రవారం రామాలయ ఆలయంలో స్వాములు ఇరుముడిని ధరించి భక్తిశ్రద్ధలతో పూజ చేసి శబరిమలకు బయలుదేరారు. శబరిమలకు వెళ్లిన వారిలో నరసింహ గురు స్వామి, వెంకట్ గురు స్వామి, అఖిల్ గురు స్వామి, అనీల్ గురు స్వామి, మహేష్ స్వామి, సాయి స్వామి, జగన్ స్వామి, విజయ్ స్వామి, రిత్విక్ స్వామి, మచ్చ సందీప్, మంత్రి బాబు మహేష్, వినీత్ పాల్గొన్నారు.

నిజాం అసఫ్ జాహీ రాజవంశం
ఆస్తులను కాపాడుకుందాం



- రాజకుటుంబం చట్టపరమైన ఆస్తులపై సమావేశం
- రాజవంశ కుటుంబాలకు ఆస్తులపై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిజాం అసఫ్ జాహీ రాజవంశం ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకుని, చట్టపరంగా వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత రాజవంశ కుటుంబీకులకు తెలియపరుస్తూ వారికి అవగాహన కల్పించారు. బేగంపేటలోని అసఫ్ జాహీ రాజవంశస్తుల 9వ నిజాం నవాబ్ రౌనక్ యార్‌ఖాన్ ఫంక్షన్ విల్లాలో అసఫ్ జాహీ రాజవంశం సమావేశం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశ్యం రాజకుటుంబానికి అవగాహన కల్పించడం, వారి చట్టపరమైన హక్కులు, ప్రస్తుత భారతీయ ముస్లిం చట్టానికి అనుగుణంగా రాష్ట్రాలు, కొన్ని విదేశాల్లో వేలాది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వారి విస్తారమైన ఆస్తిని రక్షించడంలో, తిరిగి పొందడంలో మార్గదర్శకత్వం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ స్వరంజిత్ సేన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ దినేష్‌రెడ్డి సహా గౌరవ అతిథులు ఈ సమావేశంలో ప్రసంగించారు. నవాబ్ రౌనక్ యార్‌ఖాన్ స్థాపించిన సొసైటీకి చెందిన ఈ విశిష్ట అతిథులు, అసఫ్ జాహీ రాజవంశం 9వ నిజాంగా నవాబ్ రౌనక్ నియామకాన్ని సమర్థిస్తూ, వారి చట్టపరమైన హక్కుల పరిరక్షణ కోసం వాదిస్తూ రాజకుటుంబాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. "హైదరాబాద్ నిజాం"తో అనుబంధించబడిన అధికారిక బిరుదులను తొలగించిన ప్రభుత్వ ధ్రువీకరణతో సంబంధం లేకుండా కుటుంబ పెద్ద ఎంపిక స్వతంత్రంగా ఉండాలని చెప్పారు. సమావేశ సమయంలో కీలకమైన వాస్తవాల గురించి హాజరైన వారికి అవగాహన కల్పించడంపై కీలక చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో తెలంగాణ మాజీ హోమ్ కార్యదర్శి, ప్రస్తుత రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ అజయ్ మిశ్రా, మాజీ జనరల్ రాజేష్ కుంద్రా, అంతర్జాతీయంగా బోధకుడు, జనాబ్ సాదత్ పీర్, ప్రఖ్యాత ముస్లిం సంఘం నాయకుడు జనాబ్ ఇఫ్తేకర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లుల పోటీలతో మహిళల్లో మరింత ఐక్యత

- బోడుప్పల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే రంగవల్లుల పోటీలతో మహిళల ఐక్యత దోహదపడు తుందని బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి జెన్న రాజు అధ్వర్యంలో దేవేందర్‌నగర్ సర్కిల్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక ఆటల పోటీలు నిర్వహిస్తారని అందులో మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు ఆట విడుపు కలిగించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర స్పందన, కాలనీ వాసులు నర్సమ్మ, భగవంతు,రాజన్న యువసేస నాయకులు శశి,సుధాకర్, దయ్యాల మహేష్, భైరుగోండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఆదిత్యనగర్‌లో



కాప్రాలో..

కాప్రా డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను కాప్రా కాలనీస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు నారెడ్డి సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని మహిళల మధ్య ఐక్యత రావడానికి ముగ్గుల పోటీలు దోదపడుతుందని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి రామాచారి పాల్గొన్నారు.

గాంధీ నగర్‌లో ..

సంక్రాంతి పండుగ సందర్భంగా కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, విఠల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

విజేతలకు నగదు బహుమతులను పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి అందజే శారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి, అంజిరెడ్డి, నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్, పెద్ది నాగరాజ్ ,టిల్లు యాదవ్, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాకేష్, పూర్ణ యాదవ్, ప్రవీణ్, లింగం, శివానంద్, కిషోర్, సత్యనారాయణ, గడ్డం ప్రసాద్, అజీజ్, యాదగిరి, పోచయ్య ,శివ, రామకృష్ణ పాల్గొన్నారు.

మెరిడియన్ పాఠశాలలో ఉత్సవాలు

బోడుప్పల్..

విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరం విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంగా తమపై ఉందని మెరిడియన్ పాఠశాల ఉప్పల్ బ్రాంచ్ చైర్మెన్ పెసరు మాధురీరెడ్డి అన్నారు. శనివారం మెరిడియన్ పాఠశాల ఉప్పల్ శాఖలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ సంప్రదాయ వస్త్రాధారణతో పాఠశాలకు హాజరై సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంట్లో తయారు చేసిన వంటకాలను స్టాల్స్ ఏర్పాటు చేసి పాఠశాల ప్రాంగణంలో విక్రయించారు. విద్యార్థులు పాటలు, నాట్యాలతో అలరించారు. గంగిరెద్దులు, బొమ్మలకొలువు, హరిదాసు వేషాధారణతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల తల్లులు ముగ్గులు వేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి మెరిడియన్ పాఠశాల యాజమాన్యం బహుమతులను అందచేశారు. ఈ వేడుకలో ప్రిన్సిపాల్ రోజా పాల్ మాట్లాడుతూ విద్యార్థులలో మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించాల్సిన బాధ్యత అందరిలో ఉందని గుర్తు చేసి, మెరిడియన్ పాఠశాల తరపున అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి, ఫ్రెషర్ డే వేడుకలు

మేడ్చల్‌లో..

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకొయ్య సీఎంఆర్ సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి, ఫ్రెషర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..తెలుగు సాంప్రదాయానికి ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ నిలుస్తుందన్నారు. సంక్రాంతి పండుగ అనగానే మనకు భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, రకరకాల పిండి వంటలు, గాలిపటాలు, పల్లె వాతావరణం గుర్తొస్తాయన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా అయోధ్య శ్రీరామ మందిరం నిర్మాణాన్ని ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ నారాయణ, దేవదాసి, రవికుమార్, రోహిణి రెడ్డి, కళాశాల సీఈవో అభినవ్‌రెడ్డి, హెచ్ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.







మున్సిపల్ ప్రజలు పన్నులు చెల్లించి
అభివృద్ధికి సహకరించాలి

- కమిషనర్ త్రిలేశ్వర్ రావు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ ప్రజలు పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ త్రిలేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటి పన్ను, నల్లా బిల్లులు చెల్లించాలని కోరారు. పన్ను చెల్లింపుదారులు పిటిన్ నెంబర్, ఇంటి నెంబర్ లను ఉపయోగించి https://emunicipal.telangana.gov.in లింక్ ద్వారా, మున్సిపల్ కార్యాలయ సిటిజెన్ సర్వీస్ సెంటర్, మీ సేవ, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, మున్సిపల్ బిల్ కలెక్టర్‌ల ద్వారా పన్ను చెల్లింపులు చేయవచ్చుని పేర్కొన్నారు. పన్ను బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని, లేని ఎడల జరిమానాలు విధించడంతో పాటు చట్ట పరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు. అదే విధంగా పట్టణంలోని వ్యాపారస్తులు, దుకాణాల యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్టరిత్యా నేరమని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణదారులు, వ్యాపారస్తులు త్వరితగతిన సంబంధిత పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారాలు, దుకాణాలపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గౌడవెల్లిలో ఘనంగా గోదాదేవీ కల్యాణం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెళ్లి గ్రామంలోని రామానుజ స్వామి ఆలయంలో శనివారం గోదాదేవీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శాస్త్రోయుక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏటా గోదాదేవి కల్యాణాన్ని ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు జ్యోతి, గణేశ్, ఉమారాజు, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ యాదవ్, నాయకులు సింహాల్ యాదవ్, నరేంద్ర చారి, సింగిరెడ్డి మహేందర్ రెడ్డి, వడ్ల వెంకటేశ్, కోరని సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ తూంకుంట నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా ఆయనను శనివారం ఆయన స్వగృహంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ చిర్రాబో యిన రాంచందర్ యాదవ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికార ప్రతినిధి మల్లేష్ యాదవ్, నాయకులు మహమ్మద్ గౌస్ పాషా, నక్క పెంటయ్య గౌడ్, పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగిని వరించిన
నృత్య శిరోమణి అవార్డు

- అభినందనలు తెలిపిన సహచరులు



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ హకీంపేట డిపోలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మురారి రాంమోహన్‌కు కూచిపూడి నృత్యంలో నృత్య శిరోమణి అవార్డు వరించింది. శనివారం మహతి ఆర్ట్ థియేటర్స్ వారి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సహస్రవధాని డాక్టర్ శ్రీ మాడుగుల నాగఫణిశర్మ చేతుల మీదుగా కూచిపూడి నృత్యంలో నృత్య శిరోమణి అవార్డును రాంమోహన్ అందుకున్నారు. ఈ అవార్డు రావడంతో సహచర ఉద్యోగులు, హకింపేట ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ భవభూతి, విలేజ్ బస్సు ఆఫీసర్ గోపు శ్రీనివాస్‌లు ఆయనను అభినందించారు. ఈ విషయాన్ని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్తామని డిపో మేనేజర్ భవభూతి తెలియజేశారు.

నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

భోగి భోగభాగ్యాలతో, సంక్రాంతి సిరిసంపదలతో, కనుమ కనువిందుగా జరుపుకోవాలని కోరుకుంటూ నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి నగరవాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంక్రాంతి మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, రంగు రంగుల ముగ్గులతో సంబరాలను జరుపుకోవాలని కోరారు.



ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(నోఫా) క్యాలెండర్‌ను వైస్ ఎంపీపీ యకా నారాయణ, రిటైర్డ్ తహసీల్దార్ బాల్ రాజ్ ఆవిష్కరించారు. టీఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ జంపాల రాజేష్ , నాయీ బ్రాహ్మణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ తిమ్మనగరం ఉపాధ్యక్షులు సతీష్ మురహరి వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రాంబాబు, ప్రముఖ కవి డాక్టర్ రాపోలు సుదర్శన్, రిటైర్డ్ ఎస్ఐ గుర్రప్ప, మల్లేశం, శ్రీధర్ , ఫౌండర్ మెంబర్ డాక్టర్ దయానంద్, ఎం నర్సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్



గాంధీనగర్ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ - ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గాంధీనగర్‌లోని ఆంధ్ర కేఫ్ చౌరస్తా సమీపంలో సురభి పార్కులో నూతన బోర్ నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోర్ పనులతో పాటు పార్క్ అభివృద్ధి పనులను కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సురభి పార్క్‌తో పాటు డివిజన్ లో ఉన్న పార్క్‌ల్లో మరికొన్ని పెండింగ్‌లో ఉన్న ఇతర అభివద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, సత్తి రెడ్డి, ఆకుల సురేందర్,నర్సింహ, సాయి కుమార్, స్థానికులు రాజశ్రీ, రవి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ విద్యార్థులకు తినుబండారాలు పంపిణీ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని శనివారం బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ ఫ్లోర్ లీడర్ జి.శంకర్ యాదవ్ ఉస్మాన్ గంజ్ లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి, కొల్సావాడి అనాథ ఆశ్రమంలో అనాథ బాల బాలికలకు పిండి వంటలతో చేసిన మురుకులు, షకీనాలు, గర్జలు, నువ్వుల,లడ్డులు అరిసెలు అందజేశారు కార్యక్రమంలో యువ నాయకుడు జి.తరుణ్ యాదవ్, జెల్ల శ్యామ్ యాదవ్, మహేష్,సుదీర్ సింగ్, లచ్చయ్య, అశోక్ యాదవ్, కట్ట రమేష్ ముదిరాజ్, అర్జున్ యాదవ్, రమేష్ గుప్త,శక్తి సింగ్ సతీష్ , దుర్గ యాదవ్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ ఆలయం వద్ద స్వచ్ఛతా కారక్రమం చేపట్టాలి

- చింతల శ్రీనివాస్ ముదిరాజ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఆలయం ప్రారంభోత్సవం నేపథ్యంలో సంక్రాంతి నుంచి వారం రోజుల పాటు ప్రతీ దేవాలయం పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత చేపట్టే విధంగా అందరూ కృషి చేయాలని జైస్వాల్ గార్డెన్ రిసిడెంట్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. జైస్వాల్ గార్డెన్‌లోని శ్రీమైసమ్మ దేవాలయంలో ఆయన మాట్లాడారు. ఆలయ కమిటీ చైర్మెన్ జి. ప్రసన్నాంజనేయులు, కాలనీ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ ఏ. రామాగౌడ్, జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆలయం కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



'22న సీతారాంబాగ్ ఆలయంలో వేడుకలు'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 22వ తేదీన అయోధ్య రాంలాలా 'ప్రాణ్ ప్రతిష్ఠ' మహోత్సవం సందర్భంగా సీతారాంబాగ్ ఆలయంలో శ్రీ సీతారామ్ మహారాజ్ సంస్థాన్, దేవాలయ రక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీరామ ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు దేవాలయ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కంభలేకర్ సందీప్ కుమార్ వెల్లడించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగాకమలేష్ ఆచార్యజీ మహంత్, ఆచార్య గంగోత్రి రామానుజాదాస్ జీలతో కలిసి ఆయన మాట్లాడారు ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి సీతారాంబాగ్ ఆలయానికి రావాలని కోరారు. శ్రీ హనుమాన్ దేవాలయం దత్తాత్రేయ పహాడ్ సమీపంలో బ్రిజ్మోహన్ సింగ్ చేత సాయంత్రం 4 గంటలకు దీపోత్సవం, 4:30 గంటలకు కైలాష్ లాల్ చేత హనుమాన్ దేవాలయం మాలకుంట దీపోత్సవం, సాయంత్రం 5 గంటలకు హనుమాన్ మందిర్ విజయనగర్ కాలనీలో అభిషేక్ అగర్వాల్ గారిచే దీపోత్సవం, సాయిబాబా మందిర్ గుడి మల్కాపూర్ ద్వారా శ్రీనివాస్ చేత దీపోత్సవం, హనుమాన్ మందిర్ గౌలిగూడలో శాంతమ్మ చేత దీపోత్సవం, పంకజ్ కుమార్ చేత నాంపల్లిలోని హనుమాన్ మందిర్ లో దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



'ముగ్గుల పోటీకి ఎంతో చరిత్ర'

నవతెలంగాణ-అంబర్‌పేట

సంక్రాంత్రి పండగ అంటేనే ముఖ్యంగా గుర్తుకు వచ్చేది ముగ్గుల పోటీలు అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలోని పటేల్ నగర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేసిన అనంతరం వారు మాట్లాడారు. ముగ్గుల పోటీలను నిర్వహించడం ద్వారా మహిళలలో నూతన శక్తి అవతరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పోరేటర్ అమృత, బీజేపీ అంబర్‌పేట అధ్యక్షులు నాగభూషణ్ చారి, శ్రావణ్,ఆర్తి,జ్యోతి, శిరీష, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాలే హైదరాబాద్ పోలీసుల బలం

- నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి
- నగర సాయుధ దళం, శిక్షణ వింగ్స్‌ను సందర్శించిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజధాని నగర రక్షణలో హైదరాబాద్ నగర సాయుధ బలగాల పాత్ర కీలకమైందని, సాయుధ బలగాలే హైదరాబాద్ పోలీసుల బలం అని నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం నగర సాయుధ దళం విభాగంతోపాటు శిక్షణ వింగ్స్‌ను సీపీ సందర్శించారు. పేట్లబుర్జు మైదానంలో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ బలగాలతో సెరిమోనియల్ పెరేడ్ శనివారం నిర్వహించారు. ఈ క్రమంలో జాయింట్ సీపీ వీ. సత్యనారాయణతో కలిసి సీపీ పరేడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, అధికారులనుద్దేశించి సీపీ మాట్లాడారు. 1932లో 'ఆఫ్ఘన్ సిటీ పోలీస్' సాయుధ వ్యవస్థగా ప్రారంభించారని, ఇప్పుడు నగర సాయుధ దళాల వ్యవస్థగా రూపాంతరం చెందిందని గుర్తు చేశారు. ఎంతోరూపాంతరం చెంది నగరంలో శక్తివంతమైన పోలీస్ ఫోర్స్‌గా మారిందని చెప్పారు. వీఐపీ సెక్యూరిటీ, చీఫ్ మినిస్టర్, గవర్నర్లకు రక్షణ వ్యవస్థ మారిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్, ఐపీఎస్, పీఎస్ఓ, క్యూఆర్‌టీ, సీఆర్ఏఎఫ్, సీఎస్‌జీ, డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్స్‌తోపాటు నాలుగు ట్రైనింగ్ సెంటర్లు, హెచ్‌జీఓల్లో పటిష్టంగా విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. వీళ్లంతా నిరంతరం నూతన సాంకేతికను, శారీరక సామర్థ్యాన్ని పెంచుకుని రాజధానికి మరింత మంచి పేరుతే వాలని కోరారు. వివిధ దళాల పనితీరుకు ప్రశంసిస్తూ సలహాలు, సూచనలు చేశారు. భద్రత విషయంలో ఎలాంటి అలాస్యతానికి తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు. వెల్ఫేర్ విషయంలో మహిళా పోలీసులకు కావలిసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. డ్రైవర్లు విధులు నిర్వహిస్తున్నపుడు నూతన సాంకేతికతను వినియోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ బాపు రావు, డీసీపీ సీఎస్ డబ్ల్యు అలెక్స్, అడిషనల్ డీసీపీలు ఎం. మాణిక్ రాజ్, లక్ష్మి నారాయణ, భాస్కర్, కృష్ణ రెడ్డి, వినోద్ కుమార్, విజయ్ కుమార్, ఎం. వెంకట్ రావు, ఏసీపీలు సీఎచ్. వై. శ్రీనివాస్ కుమార్, విక్రమ్ దేవ్, వై. మట్టయ్య, టీ. నరేందర్ రావు, బీ. యాకుబ్ రెడ్డి, కే.వీ.ఆర్. సత్యనారాయణ, జీ. శ్రీను, పీ. భాస్కర్, ఉదయ కృష్ణ, ప్రసన్న లక్ష్మి, బీ. మురళి తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేవీపీఎస్ క్యాలెండర్ మనందరికీ స్ఫూర్తి దాయకమని సుందరయ్య పార్క్ వాకర్స్ క్లబ్ సభ్యులు అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంటర్ సభ్యులు కేవీపీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పార్కు మాజీ ప్రెసిడెంట్లు సలిపెల రమేష్ రెడ్డి , అంబటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మహనీయులు మనందరికీ మార్గదర్శ కులని, ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ప్రచురించిన క్యాలెండర్ అభినంద నీయమన్నారు. మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొంది స్తున్నాయని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కేవీపీఎస్ నిర్వహించిన పోరాటాలు అభినందనీయమన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, సామాజిక అణిచివేతలను రూపుమాపడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, సీఐటీయూ నగర నాయకులు రమేష్, కిరణ్ వాకర్స్ క్లబ్ సభ్యులు చందు, మాణిక్ రావు, నిమ్మల రాజశేఖర్ రఘురాం రెడ్డి ప్రమోద్ రెడ్డి సత్యనారాయణ, కృష్ణ ఓబా నాయక్, తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- నాంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ఎన్ మారనత

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ఎన్ మారనత అన్నారు. శనివారం నాంపల్లి ఏరియా ఆస్పత్రి ఆవరణలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడారు. తమ ఆరోగ్య కేంద్ర పరిధిలో 45 వేల పైచిలుకు జనాభా ఉన్నట్టు తెలిపారు.వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల నేపథ్యంలో రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తున్నామన్నారు. ప్రజలు చుట్టు పక్కల ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో గర్భిణులు, చిన్నపిల్లలు, వద్దులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అయోడిన్ లోపం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు, విటమిన్ లోపం, ఓరల్ క్యాన్సర్, థైరాయిడ్, ఫోలిక్ యాసిడ్, ఒబెసిటీ, వంటి దీర్ఘకాలిక రుగ్మతలకు చికిత్స అందిస్తున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తున్నామన్నారు. తమ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ బుధవారం, శనివారం చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు విద్య ,శోభ, ఏఎన్ఎంలు మాలతి, ఎన్ శారద, జి మాధవి, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి శ్రద్ధ తీసుకోవాలి



- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పరుశురాం
- ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ - ముషీరాబాద్

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ విద్యా రంగం బలపడేలా తగు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పరుశురాం డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని సీపీభవన్ పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్యారంగం మొత్తం కుంటుపడి అరకోర నిధులు కేటాయింపుతో సమస్యలకు నిలయాలుగా మారి విద్యాభివృద్ధికి నోచుకోలేదన్నారు తాను అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్యారంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయిస్తానని మాటిచ్చిన రేవంత్ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ గురుకులాలకు వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రేయంబర్స్ మెంట్ బకాయిలు రూ. 5,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ ,డైట్ కాలేజ్ లెక్చరర్ ,పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ వసతి గృహాల సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రియాజ్ ,నాగరాజు, సతీష్ రమేష్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీనమైన చిప్స్ పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలి

- మైగ్రేన్ సంస్థను కన్సల్టెన్సీగానే ఉపయోగించుకోవాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్

అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత ప్రాచీనమైన చిప్స్ తయారీ పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించి ప్రతిపాదిత మైగ్రేన్ సంస్థను కన్సల్టెన్సీగానే ఉపయోగించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ శనివారం పత్రిక ప్రకటన ద్వారా సూచించారు. బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాల ఫలితం గానే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా అంతర్జాతీయంగా వచ్చిన సాఫ్ట్‌వేర్ విప్లవం వల్ల నైపుణ్యాత్మకమైన మానవ ముడి సరుకు లభ్యమై నేడు హైదరాబాద్ ఐటీ హబ్ గా రూపొందిందని గుర్తు చేశారు. ఇదే నైపుణ్యాన్ని పారిశ్రామికవేత్తలు తమ స్వార్థ ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఈ చిప్స్ పరిశ్రమ ద్వారానే వచ్చే పారిశ్రామిక ఆర్థిక లాభాలను గమనించి కేంద్ర ప్రభుత్వం గతంలోని సబ్సిడీ రుణాలు రూ. 8000 కోట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. సరికొత్త పారిశ్రామిక విప్లవంలో కొరతతో ఉన్న ఈ పరిశ్రమ తైవాన్‌లో ఉందని అందువలన తమ సామ్రాజ్య విస్తరణకు చైనా అమెరికా ప్రచండ యుద్ధం చేస్తుందని గుర్తు చేశారు. అందుకు అవసరమైన మానవ ముడి సరుకు హైదరాబాద్‌లో లభిస్తున్న కారణంగా అందరి దృష్టి పరిశ్రమపై ఉందన్నారు. ఈ రాష్ట్రంలో తిరుగులేని ఆర్థిక శక్తిగా ఎదగడానికి తామే తగు ప్రభుత్వ పరిశ్రమ ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న సహజ నైపుణ్యంతో ఉన్న బహుజనులను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్మికులకు అండగా బీఆర్‌టీయూ నాయకత్వం



- బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికుల సమస్యలు పరిష్కారానికి బీఆర్‌టీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో బీఆర్‌టీయూ అనుబంధ జి ఫోర్ ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మెన్ పి నారాయణ గౌడ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సెక్యూరిటీ సర్వీస్ విభాగంలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్‌టీయూ నాయకత్వం అండగా ఉంటుందన్నారు. జి ఫోర్ ఎస్ కార్మికులకు సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషి చేయాలని తెలిపారు. కార్మిక వర్గానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారయ్య, జి ఫోర్ ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్ ,కార్యవర్గ సభ్యులు పి. శ్రీనివాస్, వీరన్న ,ఏ రవి కుమార్ , పీజే రాజు, బి రాజు, రవికుమార్, నరసిం హులు, యాదగిరి, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు

'దళిత బంధు వద్దు..అంబేద్కర్ అభయ హస్తం ముద్దు'



- అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల, మాదిగ సంఘాల జేపీసీ నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ రూ.10 లక్షల దళిత బంధు వద్దని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న రూ.12 లక్షల అభయ హస్తం ముద్దు అని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ అన్నారు. మాల, మాదిగ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో శనివారం ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వద్ద గత ప్రభుత్వ ఎమ్మెల్యేల ద్వారా స్వీకరించిన దళిత బంధు పథకం దరఖాస్తులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల రాంప్రసాద్ మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్‌లోని అంబేద్కర్ అభయహస్తాన్ని అమలు చేయాలని, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు పూర్తిస్థాయి కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రట రీలను నియమించాలని డిమాండ్ చేశారు.ఇవన్నీ సజావుగా జరగాలంటే వెంటనే షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు.గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎస్సీల సంక్షేమం సంక్షోభంలోకి నెట్టేసి తీరని అన్యాయం చేశారని విమర్శించారు.చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో 12 ప్రత్యేక పథకాలను ప్రకటించారని, అందులో ప్రధానంగా అర్హత గల ప్రతి ఎస్సీ లబ్దిదారునికి రూ.12 లక్షల చొప్పున అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలని, వెంటనే గత ప్రభుత్వ దళిత బంధు పథకం రద్దు చేసి, ఆ పథకానికి కేటాయించిన నిధులను అంబేద్కర్ అభయ హస్తం పథకానికి బదలాయించి ఎస్సీలకు ఆ నిధులను ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.అందుకు వెంటనే అన్ని శాఖల మాదిరిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సమీక్ష సమావేశం నిర్వహించి అంబేద్కర్ అభయ హస్తం పథకానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని ఏల్లేష్ మాదిగ, నాయకులు జి. అమరేందర్, ఆర్.సుమన్ కుమార్, లావణ్య రమేష్, ఆదర్శ కుమార్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'భారత్ జోడో న్యాయ యాత్రలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో అట్టడుగు వర్గాలకు మేలు జరిగేలా వారిలో ఆత్మవిశ్వాసం పెంపు చేసేలా ప్రజలందరూ భారత్ జోడో యాత్రలో ఉత్సాహంగా పాల్గొనాలని నేషనల్ ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్, భారత్ జోడో అభియాన్ ల సంయుక్త సమావేశం 8 గంటల పాటు సుదీర్ఘంగా జరిగిందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ సమా వేశానికి వచ్చిన ప్రముఖులు పలు విజ్ఞప్తులు, సూచనలు చేశారని తెలిపారు.ప్రియంకాగాంధీతో పాటు అనేక సార్లు తెలంగాణకు వచ్చి, ఎంతో ప్రాయాసపడి కాంగ్రెస్ ను గెలిపించినందుకు తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ గాలులు పీలుస్తూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలనలో మిక్కిలి ఆనందంగా ఉన్నారన్నారు. ఎలక్షన్ మ్యానిఫెస్టో ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీలు కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ పెంపు, తొలగించబడిన 26 బీసీ కులాలను వెంటనే తిరిగి బీసీ జాబితాలో కలుపుట తదితర హామీలు వెంటనే నెరవేర్చాలని, అవే పార్లమెంట్ ఎలక్షన్ లలో ఘన విజయం చేకూర్చుతాయని విజ్ఞప్తి చేశారు.దానికి రాహుల్ గాంధీ బదులిస్తూ ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని, ముఖ్యంగా బీసీల హామీలను వెంటనే నెరవేర్చే చర్యలు తీసుకుంటామని, కులగణన చేపట్టేలా తక్షణ చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆళ్ల రామకృష్ణ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లోపు కుల గణన ప్రకటన చేయాలి



- రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని, జన గణనలో కులగణన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్ర బడ్జెట్‌లో బీసిల అభివృద్ధికి రూ. రెండు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5, 6 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. హైదరాబాద్ కాచిగూడలో బీసీ సంఘాల సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొని చలో ఢిల్లీ ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ప్రధానమంత్రి ఉన్నా కూడా బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. రాజ్యాంగ సవరణ చేసి కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

'ప్రధాని హెూదాలో రాముని విగ్రహం ప్రతిష్ట చేయడం రాజ్యాంగ వ్యతిరేకం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అయోధ్యలో రామజన్మ విగ్రహం ప్రతిష్ట ప్రధాని హెూదాలో చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు కూడిన ఇండియా సమాజంలో ప్రభుత్వం సెక్యులర్ విధానం అనుసరించాలని, రాజ్యాంగం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నడిపించే నేతలు నడుచుకోవాలని సూచించారు. మత కార్యక్రమంలో స్వయంగా ప్రధానమంత్రి హెూదాలో రాముడి విగ్రహం ప్రతిష్ట చేయడం ఒక మతానికి ప్రాతినిధ్యం వహించే సంకేతం దేశ ప్రజలకు వెళుతుందన్నారు. అయోధ్యలో రామజన్మ భూమి ట్రస్ట్ పాలక వర్గం ప్రతిష్ఠ చేయవచ్చునని, కానీ ప్రధాని హెూదాలో నరేంద్రమోడీ జనవరి 22న స్వయంగా అధికారికంగా ప్రారంభించే ఆలోచన సెక్యూలర్ రాజ్యాంగ నియమ నిబంధనకు విరుద్ధమన్నారు.కావున దేశ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఒకవేళ ప్రధాని మోడీ ఆ కార్యక్రమానికి వెళ్లదలుచుకుంటే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుతం అయోధ్యలోని రామ విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమంతో రాజకీయ లబ్ధి కోసం మోడీ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, రం గారెడ్డి జిల్లా అధ్యక్షులు బుంగా జయరాజు, గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభం రెడ్డిలు తెలంగాణ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో ఈ పండుగ కొత్త కాంతులు నింపాలని, అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



అనారోగ్యంతో బాధపడుతున్న సీబీడీ నజీర్ కుటుంబానికి టీఎస్ ఈఈయూ, సీఐటీయూ బేగంబజార్ డివిజన్ కమిటీ అధ్వర్యంలో రూ.33 వేలు ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి గోవర్ధన్, బేగం బజార్ డివిజన్ కమిటీ సభ్యుల తదితరులు అందజేశారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ





నవతెలంగాణ-బంజారాహిల్స్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతీ పేద కుటుంబం సంతోషంగా పండుగను పురస్కరించుకొని సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ నేత, సీపీ వేణు గోపాలస్వామిపారి బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు, నిరాశ్రయులకు, పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతీ నియోజక వర్గంలో పేదలకు, జీహెచ్ఎంసీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నేత మాధవిరెడ్డి కూడా పాల్గొన్నారు.

గవర్నర్ తమిళసైని కలిసిన అనూప్ చక్రవర్తి దంపతులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంక్రాంతి పండుగనూ పురస్కరించుకొని టీటీడీ ఎల్ఏసీ మెంబర్ అనూప్ చక్రవర్తి దం పతులు శనివారం రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్నీ రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ క్యాలెండర్, వెంకటేశ్వర స్వామి ఫొటో జ్ఞాపికను తన సతీమణి రాధఐత, కుటుంబ సభ్యులతో కలిసి గవర్నర్‌కు అందజేశారు. టీటీడీ ఎల్ఏసి మెంబర్‌గా అనూప్ చక్రవర్తి ఎన్నికైనందున, శ్రీమాన్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలను తెలుసుకొని గవర్నర్ అభినందించారు. గవర్నర్ చేస్తున్న వివిధ సేవ కార్యక్రమంలో భాగంగా గవర్న మెంట్ స్కూల్ పిల్లలకు శ్రీమాన్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ కిట్, నోట్ బుక్స్, స్టేషనరీ పరికరాలను ఆమెకు అందజేశారు.

ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సీఎం అఫిడవిట్ దాఖలు చేయాలి

● మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణను సమర్థి స్తు సీఎం రేవంత్ రెడ్డి అఫిడవిట్ దాఖలాలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ అన్నారు. శనివారం పార్సిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై జనవరి 17న సుప్రీం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మా సనం విచారణ జరుగుతోందని, ఎస్సీ వర్గీకరణ కీలక దశలో ఉన్న ఈ సమయంలో సోదరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణను సమర్థిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు. సుప్రీం కోర్టుకు ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ను, లా యంను నియమించాలని, ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ప్రధాన ప్రతిపక్ష హోదాలోకాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గేతో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయించాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా మొదటి ప్రాధాన్యత అంశంగా ప్రకటించిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని స్వయంగా ప్రకటించిన ఖర్గే ఆ ప్రక టనకు కట్టుబడి ఉంటే తక్షణమే తన వైఖరిని ప్రకటించాలన్నారు. ఈ అంశంపై ఈరోజే ముఖ్య మంత్రిఖర్గేతో చర్చించాలని, ఇప్పటికే ఎస్సీవర్గీకరణ పట్లఅన్ని రాజకీయపార్టీలు తమ అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా వ్యక్తం చేశాయి. ఇప్పటివరకు లేఖ రాయంది ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ అనే విషయాన్ని గుర్తించాలని కోరారు.

దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కాశీ సతీష్‌కుమార్ నియామకం



నవతెలంగాణ-ఓయూ

దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కాశీ సతీష్ కుమార్ మాదిగ ను దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్‌గా రఘుముద్రి పీటర్‌ను నియమించినట్లు జాతీయ కో ఆర్డినేటర్ ప్రొ.గాలి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ముందు నియామక పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత పౌరులందరికి అధికరణ 25,26 ప్రకారం మత స్వేచ్ఛ సమానంగా కల్పించిన దళి తులకు మాత్రం రాష్ట్ర పతి ఆర్డర్ 1950 పేరా 3 ప్రకారం హిందూ మతం నుండి క్రైస్తవ మతం లేదా ఇస్లాంలోకి మారితే15శాతం రిజర్వేషన్లు రద్దు అవడం రాజ్యాంగ వివక్షత అని దాన్ని వెంటనే తొలిగించి దళిత క్రైస్తవులకు ఓసీ , బీసీ, ఎస్టీ క్రైస్తవులకు ఇచ్చినట్లు దళిత క్రైస్తవుల 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వరంగల్‌లో ఫిబ్ర వరి లేదా మార్చిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'బాల భారతీయుల సేవ కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది'




నవతెలంగాణ-బంజారాహిల్స్

నేటి బాలలే రేపటి పౌరాలని, బాల భారతయుల ఆరోగ్య సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని వారి సేవల కోసం ప్రపంచ దేశాలు ఎదురుచూస్తున్నాయని ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకురాలు సుధారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చైర్ పర్సన్ సుధారెడ్డి అన్నారు. యునిసెఫ్ అంతర్జాతీయ కౌన్సిల్‌లో కొత్త మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆమె మాట్లాడారు. శనివారం బంజారా హిల్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యునిసెఫ్ ఇండి యాతో యుక్త వయస్సులోని సాధికారతను ప్రోత్సహించేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యంపై సంతకం చేశారు. ఇంటర్నేషనల్ కౌన్సిల్ అనేది 135 మంది ప్రయివేటు పరోపకారి భాగ స్వాములతో కూడిన ప్రత్యేక సంఘం ప్రపంచంలోని ప్రముఖ వ్యాపార కుటుంబాలు ప్రతిభా వంతులు నిపుణులు నైపుణ్యత కలిగిన వారు భారతదేశంలోని యువ ప్రపంచాన్ని ప్రపంచ దేశాలకు ఏ విధమైన సేవలందించాలని దృక్పథంతో పనిచేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పిల్లల రక్షణ,ఉపాధి సమస్యలపై దృష్టి సారించి, 14-19 ఏళ్ల వయస్సు గల బలహీనమైన యుక్తవయస్సులోని యువకుల సాధికారతకు కృషి చేస్తుందని చెప్పారు.

భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

మురుకుంట్ల అరవింద్ శర్మ



నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ప్రజలకు భోగి, మకర సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందడిలు,పైరుపచ్చల కళకళలకు జిల్లా నెలవు కావాలని ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రైతుల కృషి ఫలించి పంటలు ఇళ్లకు చేరేసంతోష సమయంలో ఈ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. రైతులకు పెట్టుబడిని వెంటనే అందించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తేనే అన్నదాతలకు అసలైన సంక్రాంతి పండుగ అనీ అన్నారు.ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహే శ్వరం నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ ఏడాది అంత రైతుల కు శుభం జరగాలని, అంతటా కొత్త వెలుగులు నిండి భోగభాగ్యాలతో కళకళలాడాలని జన జీవితాలకు కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలి

● ఏఐసీసీ మాజీ సభ్యులు చింతల యాదగిరి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఏఐసీసీ సభ్యు లు డాక్టర్ చింతల యాదగిరి అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ లో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు గుంజా వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో విద్యుత్ ఉపకేంద్రం రోడ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్యలు ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిందని రాజరిక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెం టీలను అమలు చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపా యలు ప్రజల సొమ్ము దోచుకున్నారని విమర్శించారు.మహిళలకు ప్రత్యేకించి మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు త్వరలోనే అమలు చేస్తారని అన్నారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్య దర్శి గూడా ఐలయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రాణాలను బలిదానం చేసిన పార్టీ అని అన్నారు. ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు మొదటి బహుమతి పి.లావణ్య రెండో బహు మతి యస్. మాధురి, మూడో బహుమతి వై.లావణ్య, లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏ. శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, మురళి, చింతల నెహ్రూ, యాదగిరి, మహిళా నాయకురాళ్ళు జె.మంగ, కౌసల్య,సులోచన, తిరుపతమ్మ,శోభ, పాల్గొన్నారు. అడ్వకేట్ సాయి పూజ మౌనిక జడ్జ్‌గా వ్యవహరించి విజేతలను ప్రకటించారు.

మేయర్‌ను కలిసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని శనివారం పలువురు కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఫ్లోర్‌లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహేందర్ రెడ్డి, సాంబశివరెడ్డి, ఎన్ఎంసి క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్లు, 16వ డివిజన్ బీఆర్ఎస్ మహిళా ప్రెసిడెంట్ రజితరెడ్డి, రాజీవ్‌గాంధీనగర్ స్థానికమహిళా నాయకులు, సీనియర్ నాయ కులు, పెద్దలు,యువ నాయకులు, నిజాంపేట్ గ్రామస్థులు పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందిన నేప థ్యంలో మేయర్‌కి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాచుపల్లి మండలం తెలంగాణ ముదిరాజ్ మహాసభ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బాచుపల్లి మండలం ఫిషర్మెన్ చైర్మెన్ నందిగామ సత్యనారాయణ ముదిరాజ్, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయండి



● కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌ఛార్జి బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి బండిరమేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారం దరికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ పార్టీ కం డువా కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విధివిధానాలు, సంక్షేమ పథకాల అమలు తీరుకి ఆక ర్షితులై వీరందరూ కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఒక్క కాంగ్రెస్ ప్రభు త్వం మాత్రమే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత మంది పార్టీలో చేరడానికి అవకాశం ముందన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ కార్యనిర్వాహక అధ్య క్షులు మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూమువేణు, తూము సంతోష్ సీని యర్ నాయకులు కే శ్రీనివాస్, నర సింహ యాదవ్, డివిజన్ ఉపా ధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, జె.నరసింహులు,ఎస్.ప్రతాప్,బి.బాల రంగప్ప, వెంకట రెడ్డి, శేఖర్ గౌడ్, రూపేష్, ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంశీ, సాయి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సమస్యల పరిష్కారానికి కృషి



మంత్రి పొన్నం ప్రభాకర్..

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరి సమస్యలు అన్ని సంఘాల వినతులు, దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ వివి ధ కుల సంఘాలు రూపొందించిన క్యాలెండర్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమాజిగూడలోని తన నివాసంలో ఆవిష్కరించారు. శనివారం రాష్ట్ర సగర సంఘం, కళ్ళు గీత కార్మికసంఘం, ఈడిగ సంఘంతో పాటు వివిధ సంఘాల నాయకులు మంత్రిని కలవగా అం దరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కటిగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతల వారీగా తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి వద్ద నుంచి వినతులను మంత్రి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం శేకర్ సాగర్, తెలంగాణ గౌడ కన్ను గీత వృత్తి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలి వెంకన్న గౌడ్, రాయల ఈడిగ శక్తి వ్యవస్థాపకులు నాగ శేషన్న గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్ విశ్వనాథ గౌడ్ జయసాగర్ గౌడ్ రవి ఉషన్న శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా భారీ మానవహారం





నవతెలంగాణ-ముషీరాబాద్

గాజాలో పాలస్తీనియన్లపై జరుగుతున్నమారణహోమం తక్షణమే ఆపాలని, షరతులు లేని కాల్పుల విరమణ జరగాలని కోరుతూ, పాలస్తీనా ప్రజలకు ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ప్రకటించాలని పలు వామపక్ష ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య సంఘాలు, పౌరహక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, ట్రాన్స్‌జెండర్ సంఘాలు, మైనారిటీ సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు విజ్ఞప్తి చేసాయి. పాలస్తీనా ప్రజలతో అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం "గ్లోబల్ డే ఆఫ్ యాక్షన్ ఫర్ గాజా" పురస్కరించుకొని హైదరాబాద్, ట్యాంక్ బండ్, మఖ్దూమ్ మొహియుద్దీన్ విగ్రహం వద్ద శనివారం భారీ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల ఫోరం రాష్ట్ర కో- ఆర్డినేటర్ వి.ఎస్. బోస్ మాట్లాడుతూ. ఇజ్రాయెల్ బాంబు దాడులతో సామాన్య పాలస్తీనియన్స్ చిన్న పెద్ద తేడాలేకుండా ప్రాణాలు కోల్పోతున్నారని, వారి భూమి, జీవనోపాధి నాశనం చేస్తున్నారని, ప్రాణాలు దక్కినవారికి బలవంతపు తొలగింపులు, స్థానభ్రంశం వంటి దుశ్చర్యకు ఇజ్రాయెల్ పాల్పడుతుందని తెలిపారు. తీవ్రమైన మానవ, పర్యావరణ హక్కుల ఉల్లంఘనలతో పాటు ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతుందని ఆరోపించారు. గాజాలోని సామాన్య ప్రజలను ఇండ్ల నుండి బలవంతంగా తరమడం, ఆహారం, నీరు, ఇతర సామాగ్రి ప్రవేశించకుండా కఠినమైన దిగ్బంధనాన్ని ఇజ్రాయెల్ విధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజా ప్రజలపై ఇజ్రాయెల్ ప్రభుత్వం సాగిస్తున్న మారణహోమం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. మానవహారాన్ని పోలీసులు అడ్డుకోవడంతోఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది, పోలీసులు వి. ఎస్.బోస్, బి. స్టాలిన్, డా. సోమసుందర్ మర్ల, అనిల్, లక్ష్మణ్, తన్వీర్ తదితరులను అరెస్ట్ చేసారు. అరెస్టులను నిరసిస్తూ నిరసనకారులు వాగ్వాదానికి దిగారు. మహిళా సమాఖ్య రాష్ట్ర నేత డి. కృష్ణ కుమారి, వీక్షణం ఎడిటర్ వేణు గోపాల్, పిఓడబ్ల్యూ సంధ్య, పౌరహక్కుల నేత జయ వింధ్యల, ప్రో. పద్మజ షా, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, సిపిఐ నేతలు నిర్లేకంటి శ్రీకాంత్, సిహెచ్. శ్రీనివాస్, సత్య ప్రసాద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మర్రి చెన్నారెడ్డి జయంతి



నవతెలంగాణ-ఓయూ

మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నరెడ్డి 105వ, జయంతిని శనివారం లాలపెట్ లేబర్ అడ్డ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నేత నేతికర్ రాంలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. రాష్టానికి అయిన చేసిన సేవాలు కొనియాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమన్ని నిర్వహించి ఆర్టీసీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వకుల భరణం కృష్ణ మోహన్, ఉపేందర్, ఆల్ ఇండియా అరేకటిక సంఘం అధ్యక్షుడు ప్రేమ్ లాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనూష, చిరంజీవి, శివ లాల్, ప్రవీణ్ లాల్, హరినాద్, తో పాటుగా కాంగ్రెస్ నేతలు, పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రజలకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాం క్షించారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ నేతలు సుంకు.రాంచందర్, ఇంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

కేర్ ఆస్పత్రిలో అధునాతన చికిత్స

నవతెలంగాణ-ధూల్‌పేట్

వాల్వ్ స్పేరింగ్ అయోర్టిక్ రూట్ రీప్లేస్‌మెంట్‌తో విజయవంతంగా పూర్తి చేసి ఓమైలురాయిగా నిలిచిందని నాంపల్లి కేర్ ఆస్పత్రి కార్డియో థొరాసిక్, హార్ట్, లంగ్ చీఫ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కె.వి. రాజశేఖరరావు అన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లా డుతూ 76 ఏళ్ల మహిళా రోగి రంగు సుబ్బమ్మ గత కొన్ని నెలలుగా ఛాతీ నొ ప్పి, శ్వాస ఆడక పోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంది. అనేక వైద్య కేంద్రాల్లో శస్త్ర చికిత్స చేసిన వాయిదా వేశారు. వైద్యుల బృందం ఛాలెం జ్‌గా తీసుకుని వైద్య బృందం బృహద్ధమని మూల శస్త్రచికిత్సను నిర్వహించే చికిత్స ప్రణాళికతో ముందుకు వచ్చిన్నారు., దీని సంక్లిష్టతలను రోగి, కుటుంబ సభ్యులకు వివరించారు. వాల్వ్-స్పేరింగ్ బృహద్ధమని రూట్ రీప్లేస్‌మెంట్ (డేవిడ్ విధానం) స్థానిక బృహద్ధమని కవాటం యొక్క సంరక్షణను కలిగి ఉంటుంది,



శాస్త్రీయ సంగీతజ్ఞులచే త్యాగరాజ కీర్తనలు ఆలాపన

నవతెలంగాణ-కల్చరల్

నిత్యం సినీ పాటలతో హెూరేత్తే శ్రీ త్యాగరాయ గానసభ శనివారం మహా మహా శాస్త్రీయ సంగీతజ్ఞులు ప్రవర్ధమాన బాల గాయకుల గాన మాధుర్యంతో పులకరించింది. సుస్వర సంగీత వేదిక సారథ్యంలో విఖ్యాత వాగ్గేయ కారుడు త్యాగరాజ స్వామి విరచిత కీర్తనలు పలువురు గానం చేశారు. త్యాగరాజ పంచ రత్న కీర్తనలు బృంద గానం చేయగా మరి కొందరు వ్యక్తి గతంగా ఆలపించారు.సంస్థ స్థాపకులు లలిత చంద్ర శేఖర కుమార స్వామి తమ లక్ష్యాలు తెలుపుతూ దేశ సంస్కృతి సంగీతం ను ఆసియా ఖండంలో వ్యాప్తి కి కృషి చేస్తోందని తెలిపారు. ఎంతో మందిని శాస్త్రీయ సంగీతం వైపు ఆకర్షించడం తమ ధ్యేయమన్నారు



భవానీ పంచపదుల మణిహారం సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్చరల్

డాక్టర్ భవానీ కృష్ణమూర్తి రచించిన లలితా సహస్రం భవానీ పంచపదులు మణిహారం సంపుటి ఆవిష్కరణ సభ శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై కాలేజ్ ఆఫ్ కే.పీ. అస్ట్రోలజీ నిర్వహణలో జరిగింది.ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వక్త డాక్టర్ అనంత లక్ష్మి పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు లలితా దేవి కి సహస్ర నామాలు రూపాలు ఉన్నాయన్నారు. భవానీ తన పంచ పదుల స్తోత్ర మణిహారంలో అమ్మవారి నామాల విశిష్ఠతను వివరించారని ప్రతి వారూ ఇంటిలోని దేవుని మందిరంలో ఈ సంపుటిని ఉంచుకొని నిత్య పారాయణ చేయాలని సూచించారు. వేదికపై ఆధ్యాత్మిక వేత్తలు నిట్టల కిరణ్మయి,పాండురంగ విఠల్, బాల సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొనగా సుధ కొలచలను అధ్యక్షత వహించారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో తొలుత కవి సమ్మేళనం అనంతరం కవి సత్కారం జరిగింది.

'సమాజ సేవలో నిమగ్నమైన నాయకుడు ధనుంజయ్'



నవతెలంగాణ-కాప్రా

మంచి వ్యక్తిత్వము , సమాజ సేవలో నిమగ్నమైన నాయకుడు ధనుంజయ్ గౌడ్ అని మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్ , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ధనుంజయ్ గౌడ్ దశదినకర్మకు శనివారం వారు హాజరై ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవ్వరు ఆపదలో ఉన్నా వారికి సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న నాయకుడు ధనుంజయ్ గౌడ్ అని వారి సేవలను కొనియాడారు. పార్టీలో క్రియశీలకంగా పని చేసి మంచి గుర్తింపు తెచుకొన్న నాయకుడని, మధుసూదన్ రెడ్డి నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ఔను.. కలిసిపోతున్నారు..

- చిన్న చిన్న అంశాలకే దంపతుల మధ్య మనస్పర్థలు, గొడవలు
- వేధిస్తున్నారంటూ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు
- దంపతులకు కౌన్సెలింగ్..
- ఒక్కటవుతున్న భార్యాభర్తలు..



నవతెలంగాణ-చైతన్యపురి

క్షణికావేశంలో దంపతుల మధ్యమనస్పర్థలు.. తగాదాలు ఒకరి పై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఉన్న కుటుంబాలను ఒక్కటి చేయడమే లక్ష్యంగా సరూర్ నగర్ మహిళా పోలీసులు కృషి చేస్తున్నారు. రామకృష్ణాపురానికి చెందిన ఓ యువ జంట మధ్య మనస్పర్థలు తలెత్తాయి. అది కాస్తా పెరిగి పెద్దదై చివరకు విడాకుల వరకు వెళ్లింది. ఇరువురు సరూర్ నగర్ మహిళా పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దంపతులిద్దరిని కూర్చోబెట్టి కౌన్సెలింగ్ ఇచ్చారు. శాశ్వతంగా విడిపోదామనుకున్న వారు ఒక్కటవుతున్నారు. హస్తినాపురానికి చెందిన సాఫ్ట్‌వేర్ దంపతులు. పిల్లల పెంపకం విషయంలో ఇద్దరు గొడవపడ్డారు. పెద్దలు నచ్చజెప్పినా వినిపించుకోలేదు. శాశ్వతంగా విడిపోయేందుకు నిర్ణయించుకున్నారు. భర్త వేధిస్తున్నాడని భార్య... కాదు భార్యే తనను వేధిస్తుందని భర్త ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసు కున్నారు. పోలీసులు ఇద్దరిని కూర్చోబెట్టి ఒకటికి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఒక్కటయ్యారు. ఇలా ఒకటి కాదు... రెండు కాదు ఏకంగా 1799 జంటలను కలిపారు.

2649 ఫిర్యాదులు..

అదనపు కట్నం కోసం, పిల్లల పెంపకం లో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, సంపాదన లేదని, మందు తాగుతున్నాడని.. ఇలా వివిధ కారణాలతో ఘర్షణ పడుతున్నారు. వేద మంత్రాల సాక్షిగా ఒక్కటైన యువ జంటలు చిన్న చిన్న అంశాలను పెద్దగా భావించి ఎడబాటును కొని తెచ్చుకుంటున్నారు. కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగా ఒకరిపై మరొకరు కేసులు నమోదు చేసుకుంటున్నారు. ఇలా ఈ ఏడాది 2023లో 2649 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఎఫ్ఎస్ఐఆర్‌కు ముందే పోలీసులు వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.విడిపోదామనుకున్న వారు కౌన్సెలింగ్ తో మనసు మార్చుకుంటున్నారు. ఇలా 2023 ఏడాదిలో 1799 జంటలు ఒక్కటయ్యారంటే ఆశ్చర్యం వేయకమానదు.

సహనం కావాలి..



రోజుకు 10-15 యువ దంపతుల నుంచి ఫిర్యాదులు వస్తుంటాయి. సంసారంలో సహనం లేక వివాహమైన రెండు మూడేండ్లకే గొడవపడుతుంటారు. ఒకరిని ఒకరు అర్థం చేసుకోక క్షణికా వేశంలో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఆగ్రహంగా వచ్చిన వారికి కూడా నచ్చజెప్పడంతో 70 శాతం జంటలు ఒక్కటై వెళ్తుంటారు. కౌన్సిలింగ్ ఇచ్చినా మొండిగా వ్యవహరించే వారిపైనే ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేస్తాం. సాధ్యమైనంత వరకు జంటలను కలిపేందుకే కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిపిస్తుంటాం.

\- పి.సురేఖ,సరూర్ నగర్,
సీఐ,మహిళా పోలీస్ స్టేషన్.



ఆటోలో ప్రయాణం చేస్తున్న సమయంలో తన కాలి వెండి పట్టీలను పోగొట్టుకున్న ఓ ప్రయాణికురాలి ఫిర్యాదుతో వెంటనే రంగంలో దిగిన బంజారా హిల్స్ నేర విభాగపు పోలీసుల అధికా రులు, సిబ్బంది విచారణ చేపట్టారు. ప్రయాణికురాలు ప్రయాణించిన ఆటో నెంబర్ ఆధారంగా వెంటనే గుర్తించి సదరు మహిళలకు ఆమె పట్టీలు అందించారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్



సంక్రాంతి పండుగ నేపథ్యంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పతంగులు, పూలు.



IN THE COURT OF THE HON'LBE JUNIOR CIVIL JUDGE R.R. DIST AT: CHEVELLA
O. S. No. 206 OF 2022

BETWEEN:
M.R.SUDHEER MOHAN .....Plaintiff
AND
M. MAHESH & others .... Defendants

SUMMON

To,
M.VEKATESH S/o Chandraiah R/o H. No.4-2-181Gayatthri Nagar Colony Road No.10, Bandlaguda Jagir Village, Gndipet Mandal, R.R. Distt -500 86 ... Defendant No.10

The above plaintiff have filed a suit for perpetual injunction against the Defendant No.10 & others. The above case is posted on 22-01-2024 for your appearance. Hence are hereby required to appear in person or through your pleader on the above said date by 10:30 AM before the above aforesaid the Hon'ble Court, failing which the above matter will be heard and deciding accordingly as per law.

(By orders of the Court)
GANGADHAR PATIL
P.ANITHA
NIKITHA PATIL
ADVOCATES
#FlatNo.305, 3 rd Floor Salwa Complex Core Hospital lane, Upper ally, Hyderabad-048
Cell 9948092971, 9391132971
Gangadharpatil41@ gmail.com

IN THE HONOURABLE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S No. 2795 OF 2021

Between:
ICICI BANK LIMITED ...Plaintiff
AND
HAKEEM KHAN ...Defendant
To
HAKEEM KHAN S/o Omer Khan, Age: Major, Occ : Pvt Employee H No 9-4-138/76, Grammer Colony, Tolichowki Golkonda, Hyderabad Hyderabad. ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **01-02-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR, Advocate Office at 105, Plot 31, Hanmanth Reddy Complex, ChittareddyColony, Tadbund XRoad, Secunderabad-09

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.NO. 4843 OF 2023

Between:
1. CH. Padma W/o. C.Prabhu Aged about 48 year, Occ: Household, R/o. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S.
2. C. Prabhu S/o. Late C. Narsimha, Aged about; 68 years Occ; Business, R/o. H.No. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S. ....Plaintiffs

AND

1. Smt. Anitha ....Defendant

To,
Smt. Anitha w/o. Dr. Raja, Aged about; 54 years, Occ; household, R/o. H.No. H.No.23-5-652, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S ....Defendant

NOTICE

Please take notice that in the above said Suit has filed in OS No.4843 of 2023 on the file of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, at Hyderabad. The plaintiff has filed Suit for Declaration of title and Consequential Injunction and that the said above suit is posted on 28.02.2024 and you are the defendant No.1 in main suit and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the defendant No.1 may require to appear before the Hon'ble Court on 28.02.2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE,MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : KUKATPALLY
O.S.No. 1234 of 2022

BETWEEN:
M/s PRR Estate & another . . . Plaintiffs
AND
Sri Tirumala Sai Hotels Pvt. Ltd., &another . . . Defendants

NOTICE

1. Sri Tirumala Sai Hotels Pvt. Ltd., at #2-22-299/17, PRR Estates, Kukatpally Main Road, Kukatpally, Hyderabad-500072, rep. by its Director Mr.Girish Kumar Maddula,S/o Pandu Ranga Rao, aged about 49 years, (Defendant No.1)
2. Girish Kumar Maddula, S/o Pandu Ranga Rao, aged about 49 years, Director of Sri Tirumala Sai Hotels Pvt. Ltd.,R/o 25/279, Kenedy Road, Machilipatnam, Krishna District, A.P.– 521001. (Defendant No.2)

Please take notice that the above named Plaintiffs have filed the above Suit for Cancellation of Regd. Lease Agreement and its Supplementary Lease Agreement. In spite of sending summons several times to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble IV Junior Civil Judge, Medchal Malkajgiri District at Kukatpally on 09-01-2024 was pleased to order substitute service through this Newspaper publication to have proper notice to you. Further you are informed that the above matter is posted to 13-02-2024. Hence, this notice to you for your appearance either in person or through an Advocate at 10-30 a.m. on 13-02-2024. In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
Sd/-
C.S.N. RAJU
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF, 103, NIRVANA APARTMENTS, PAVANI ESTATES COMPLEX, KHAIRATABAD, HYDERABAD. PH: 040 - 23313927.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.NO. 927 OF 2022

Between:
P. Yellamma and others ....Plaintiffs
And
B. Babu and others ...Defendants

To,
D3. Ravula Nagaiah, S/o. not known,
D4. Ravula Jangaiah, S/o. not known,
D5. Ravula Beerappa, S/o. not known, Aged about 50 years,
D6. Ravula Balaiah, S/o. not known,
above All are R/o.. No. 3-1-90/1, Sivalayam Temple, Street Old Ramanthapur, Hyderabad. ....Defendants no. 3 to 6

NOTICE

Please take notice that in the above said case have filed O.S. no. 927 of 2022 on the file of on the file of Hon'ble 1 Additional District and sessions judge, Medchal - Malkajgiri District., at. Malkajgiri. The counsel for plaintiff has filed a suit in O.S. No. 927 of 2022 (old Os. No. 1234 of 2018 the file of Hon'ble III Addl District Judge, Ranga Reddy District, At: L.B. Nagar) in the above said case in which Defendants No. 3 to 6 of you were arrayed as Defendants, As the Hon'ble court has directed to issue the present newspaper publication. Therefore you may require to appear before the Hon'ble court on 20-02-2024 at 10:30 A.M either in person or through your Advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble court.

// BY ORDER OF THE HON'BLE COURT//
M/s. SURESH SHIV SAGAR, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheerbagh 'X' Roads, Hyderabad, Telangana

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
IA No. 1493 OF 2023 IN O.S.NO. 4843 OF 2023

Between:
1. CH. Padma W/o. C.Prabhu Aged about 48 year, Occ: Household, R/o. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S.
2. C. Prabhu S/o. Late C. Narsimha, Aged about; 68 years Occ; Business, R/o. H.No. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S. ...Petitioners/Plaintiffs

AND

1. Smt. Anitha. ...Respondent/Defendant

To,
Smt. Anitha w/o. Dr. Raja, Aged about; 54 years, Occ; household, R/o. H.No. H.No.23-5-652, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S. ...Respondent/Defendant

NOTICE

Please take notice that in the above said Suit in IA No. 1493 of 2023 in OS No.4843 of 2023 on the file of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, at Hyderabad. The Petitioner/plaintiff has filed Injunction Application and that the said above IA is posted on 28.02.2024 and you are the respondent No.1 in main IA and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the respondent No. 1 may require to appear before the Hon'ble Court on 28-02-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad)

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE – CUM – X ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
I.A.NO.136 OF 2023 IN O.S.NO.636 OF 2019

BETWEEN:-
A.Bhupat Kumar and another rep. by their GPA holder G. Uday Bhaskar ... Petitioners
AND
U. Sivarama Raju and another ... Respondents

To
1. U. Sivarama Raju, S/o. Venkata Rama Raju,Aged about 68 year, Occ: Engineer,R/o. H.No.97, Shanti Nagar, Hyderabad.
2. B. Gopala Krihna, S/o. B. S. Rao, Aged about 57 years, Occ: Business,R/o. H.No.97, Srinagar Colony, Hyderabad.

WHEREAS the above named Petitioners/Plaintiffs have made above application before this Court against you. You are hereby summoned to appear before the above Court in person or by an Advocate duly instructed on 31.01.2024 at 10.30 A.M. Take notice that in default of your appearance on the said date and time the case will be heard and determined in your absence.

//By order of the Court//
M/s. C. HANUMANTHA RAO,
V. VENU MADHAV
Advocates for Petitioners
Plot no.361, Road No.80, Jubilee Hills, Hyderabad-96.

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.No. 02 of 2014

Between :
Salah Bin Hansan ..Plaintiff
And
Ayesha Begum &others ..Defendants

To
D-4. Syed Zakir Ali S/o. late Syed Vilayath Ali R/o. H.No.6-3-785/4 & 6-3-786/A,Ameerpet,Hyd - 500016.
D-5. Ameena Begum D/o. late Syed Vilayath Ali R/o. H.No.6-3-785/4 & 6-3-786/A,Ameerpet, Hyderabad - 500016.
D-6. Aisha Begum D/o. late Syed Vilayath Ali R/o. H.No.6-3-785/4 & 6-3-786/A, Ameerpet, Hyderabad - 500016.
D-7. Ruqiya Begum D/o. late Syed Vilayath Ali R/o. H.No.6-3-785/4 & 6-3-786/A,Ameerpet, Hyderabad - 500016.

Take notice that the plaintiff herein has filed the above suit for declaration and recovery of possession against you and others. The said suit is posted to 25-01-2024 for your appearance and filing written statement. Hence you are hereby directed to appear before the above Hon'ble Court on 25-01-2024 by person or through an Advocate failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. D.SRINIVAS RAO, Advocate,
17-1-391/T/235, Saraswathi Nagar, Saidabad, Hyderabad.
Cell No. 9959074891
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HONOURABLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD.
I.A. No. 328 of 2022 in O.S. No. 3918 of 2022.

BETWEEN:
Mohammed Omar and Another .....Petitioner/Plaintiff
AND
S. Dayakar Reddy and Another. ......Respondent/Defendant

To,
Imaad Thouseef S/o Late Mohammed Shareefuddin, aged about 41 years, Occ: Business, R/o H.No. 17-9-173/7, Kurmaguda, Sayeedabad, Hyderabad - 500059, T.S. .....Respondent/Defendant No. 2

Please take notice that the Plaintiff instituted Suit for Cancellation of Registered Lease Deed against Respondent/Defendant No. 1 and yourself. The said matter is pending for your appearance and counter. You are informed to appear before the Hon'ble Court in person or through your pleader on **24-01-2024 at 10.30 am** otherwise the matter would be decided as per Law.

MOHD. LIAQATULLAH KHAN
ADVOCATE
#12-2-800/441/1, Dilshad Nagar, Mehdipatnam, Hyderabad-500028, T.S. Cell: 9701576169

IN THE COURT OF THE HONOURABLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD.
I.A. No. 329 of 2022 in O.S. No. 3918 of 2022.

BETWEEN:
Mohammed Omar and Another .....Petitioner/Plaintiff
AND
S. Dayakar Reddy and Another. .....Respondent/Defendant

To,
Imaad Thouseef S/o Late Mohammed Shareefuddin, aged about 41 years, Occ: Business, R/o H.No. 17-9-173/7, Kurmaguda, Sayeedabad, Hyderabad - 500059, T.S. .....Respondent/Defendant No. 2

Please take notice that the Plaintiff instituted Suit for Cancellation of Registered Lease Deed against Respondent/Defendant No. 1 and yourself. The said matter is pending for your appearance and counter. You are informed to appear before the Hon'ble Court in person or through your pleader on **24-01-2024 at 10.30 am** otherwise the matter would be decided as per Law.

MOHD. LIAQATULLAH KHAN
ADVOCATE
#12-2-800/441/1, Dilshad Nagar, Mehdipatnam, Hyderabad-500028, T.S. Cell: 9701576169

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
E.P. No. 19 OF 2023 IN O.S.No. 995 OF 2021

BETWEEN:
K.N. Rajendra Naidu and another ..... Decree Holder
A N D
Kodali Srinivas and another ..... Judgment Debtor

To,
Judgment Debtor Nos.1 and 2,
1. Kodali Srinivas,S/o. late.K. Anjaneyulu,aged about: 53 years, Occ: Business,
2. Kodali Navaneetha Lakshmi, W/o. Sri. Kodali Srinivas, aged about: 50 years, Occ: School correspondence both are R/o. Euro Kids Play School,Chandanagar, Seriling ampally Mandal,R.R. District.

Whereas in the above Execution Petition filed by the Decree Holder against you for implement the decree for eviction of the premise No.4-89/3/1 in plot No.161 and 162 LIG category consisting of Ground floor 3/4 th area, first and second floor 6500 Sq. feet situated at Huda Colony, Chandanagar, Serilinga mpally Mandal, Ranga Reddy district. The Hon'ble Court was pleased to order notices to you by way of substituted service/paper publication. Hence you are hereby summoned to appear before this Honble court either in person or through an Advocate duly instructed on 16-02-2024 at 10.30 A.M, and further you are hereby directed to file your defense and to produce the relevant documents, otherwise the above suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. K. KONDALA RAO
Ch. VENKATESHWARLU &
C.ADITHYA,
Advocates,
Counsel for the Plaintiffs.
Flat No.103,Dr. K.L. Rao Residency,Vidyanagar, Hyd – 44.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE cum XIV Addl METROPOLITAN MAGISTRATE :: AT: HAYATH NAGAR, RANGA REDDY
O.S No. 8 OF 2023

Between:
UNION BANK OF INDIA Peddamberpet Branch ...Plaintiff
AND
Je Ikkat Handlooms ...Defendant
To
Je Ikkat Handlooms Rep by its Prop. Chilkuri Yashoda, Age Major, Occ Business, H.No 9-36/37, Prajay Gulmanohar Peddamberpet Vill and Hayath Nagar Mandal Ranga Reddy Dist ...Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **05-02-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR, Advocate Office at 105, Plot 31, Hanmanth Reddy Complex, ChittareddyColony, Tadbund XRoad, Secunderabad-09

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-cum-VI ADDL. M.M COURTS: MEDCHAL-MALKAJGIRI AT : L.B. NAGAR
O.S. NO. 851 of 2023

Between :-
1. Diviti Narsimlu S/o Diviti Venkataiah
2. Diviti Raja S/o Diviti Venkataiah
3. Diviti Kumar S/o Diviti Venkataiah
4. Ambati Laxmi D/o Diviti Venkataiah .....Plaintiffs

And

The Tahsildar, Uppal Mandal, Uppal, Medchal-Malkajgiri Dist. 500 039 (T.S.) .....Defendants

To
All Concerned

The General Public are hereby informed that the above Suit is filed against you for Declaration seeking that the Plaintiffs are the only Legal Heirs of Smt Diviti Anjama who died intestate on 21.07.2018 leaving behind three sons and one daughter as her only Legal Heirs i.e. plaintiffs herein as the plaintiffs father Diviti Venkataiah predeceased and the said deceased Smt Diviti Anjamma was absolute owner of the scheduled properly bearing H.No. 2-24-101/1/A (Plot No. 14, Northern Part admeasuring 100 sq Yards or 83.6 sq mts in Sy No. 551 & 548, situated at (Block No. 24) Laxminarayana Nagar Colony, IDA Uppal, Uppal Mandal, under GHMC Uppal Circle Medchal-Malkajgiri Dist.-39 (TS) and bounded by:
North: Plot No.15
South: Plot No.14 Southern Part
East : 26" wide Road
West: Plot No.9

The above case is posted on **02.02.2024** for your appearance. If anybody is having any objections/ claim in respect of the above suit may appear before the Hon'ble Court on **02.02.2024** at **10.30** am in person or through Advocate, failng which the matter will be decided ex-parte.

// By the order of the Hon'ble Court//
W.SATYANARAYANA
Advocate
2-24-103/57, Laxminarayana Nagar Colony, IDA, Uppal, Hyderabad.
Cell: 9440132754

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
IA No. 1493 OF 2023 IN O.S.NO. 4843 OF 2023

Between:
1. CH. Padma W/o. C.Prabhu Aged about 48 year, Occ: Household, R/o. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S.
2. C. Prabhu S/o. Late C. Narsimha, Aged about; 68 years Occ; Business, R/o. H.No. H.No.23-5-652/2/2, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S. ...Petitioners/Plaintiffs

AND

1. Smt. Anitha. ...Respondent/Defendant

To,
Smt. Anitha w/o. Dr. Raja, Aged about; 54 years, Occ; household, R/o. H.No. H.No.23-5-652, Gowlipura, Shah Ali Banda, Lal Darwaza, Hyderabad, T.S. ...Respondent/Defendant

NOTICE

Please take notice that in the above said Suit in IA No. 1493 of 2023 in OS No.4843 of 2023 on the file of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, at Hyderabad. The Petitioner/plaintiff has filed Injunction Application and that the said above IA is posted on 28.02.2024 and you are the respondent No.1 in main IA and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the respondent No. 1 may require to appear before the Hon'ble Court on 28-02-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad)

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE R. R DISTRICT AT KUKATPALLY
O. S. No. 1 OF 2024

BETWEEN:
Rapur Dasaratha Rami Reddy and 2 others. .....Plaintiffs
AND
1. The Tahsildar/The Mandal Revenue Officer, Sherilingampally Mandal, R. R. District.
2. The Tahasildar/The Mandal Revenue Officer, Saidabad Mandal, Hyderabad.
3. All concerned .....Defendants

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of the deceased Rapur Savithri, W/o. Rapur Dasaratha Rami Reddy and further declare that the plaintiffs are the absolute owners and possessors of the Suit Schedule A Property that the open Plot bearing No. 45-B admeasuring 300.00 Square Yards forming part of Sy. No. 77 situated at Raghavendra Nagar, Kondapur Village of Sherilingampally Mandal, under GHMC limits of Sherilingampally, R. R. District, Suit Schedule B Property that the residential Flat bearing No. 201 admeasuring 1420.00 Sq. Fts., situated in second floor of residential apartment of SRI NIDHI forming part of Sy. No. 60, 71 to 77 situated at Kondapur Village of Sherilingampally Mandal, under the GHMC limits of Sherilingampally, R. R. District and Schedule C Property that the Flat No. 102, bearing Municipal No. 16-11-20/1/9/A/102 in First Floor, having plinth area of 935.00 Square Feet together with (including common area and a Car Parking Space in the Parking Area of the said Building Complex known as "VIJETHA CORNER", in the premises bearing Municipal No. 16-11-20/1/9/A, (New Plot No. 6, forming part of Survey No. 8) (Out of total admeasuring 242.00 Square Yards or Equivalent to 202.00 Square Meters), Situated at Moosarambagh, Hyderabad, Telangana State. The above suit is posted on **06.02.2024**. If any person or persons having any question/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble court at 10:30 a.m. in person or through advocate, failing which the matter will be decided on merits

//By order of the Hon'ble court//
M/s. V.LAXMAN,
V. RAJU GOUD,
D.BHUVANESHWARI
Advocates,
Flat No.G1, Vijetha Laxmi Residency. Saleemnagar, Malakpet, Hyderabad-36.
Counsel for Plaintiffs

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

తిరుపతిరెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు



- కొలను శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కలిసి సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలను శ్రీనివాస్ రెడ్డి రెడ్డితో పాటు జూలకంటి లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఉపాధ్యక్ష, కార్యదర్శి నియామకాలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా గడ్డం విజయ్ చంద్ర, జనరల్ సెక్రటరీగా దూసకంటి పద్మారావును, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నియామకాలు చేపట్టారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి కొలన హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావుకు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ ఎమ్మెల్యే కొలను హనుమంత రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

డిప్లొమా స్టూడెంట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిరిసిల్లలో నాతో పాటుగా ముందు నడిచిన ఎస్‌ఆర్‌ఆర్‌ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు అని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ సంవత్సరంతో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన శనివారం తెలంగాణ భవన్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థుల కోసం రాజన్న సిరిసిల్లలో జేఎన్టీ యూహెచ్ కళాశాలను తీసుకరావడం జరిగిందని గుర్తు చేశారు. డిఎస్ఎఫ్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డిఎస్ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. పాలి టెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరి ష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేత, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించి, దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ముందు ఉండాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితానిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమాను 2020లో పోరాడి సాధించిన న్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్ పెట్టించడం జరిగింద న్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసింది అని తెలిపారు.

డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇన్‌చార్జి అభిషేక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇన్‌చార్జి టకుమాళ్ళ ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌చార్జి మాసం శ్యామ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇన్‌చార్జి రేణిగుంట్ల సందీప్, అఖిల, సోను పాల్గొన్నారు.

పండుగ వేళ ఏం కొనలేక.. ఏం తినలేక

- నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు
- సామాన్యుల ఇక్కట్లు
- ధరల నియంత్రణ గాలి కొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులు



నవతెలంగాణ-బాలానగర్

కూరగాయలు కొనేందుకు మార్కెట్‌కు వెళ్తున్న వినియోగదారులకు వాటి ధరలు చూసి గుండెల్లో దడ పుడుతోంది. భారీగా పెరిగిన ధరలతో సామాన్యులు కూరగాయలు కొనాలంటేనే వణికిపోతున్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, దీనికి తోడు కూరగాయల ధరలపై నియంత్రణ కూడా లేకపోవడంతో పండుగ వేళ ఏం కొనలేక.. ఏం తినలేని సామాన్యుల పరిస్థితి దాపురించింది. మరోవైపు ఏటా వేసవిలో కూరగాయల ధరలు పెరగడం పరిపాటేనంటూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. అయితే, ఆ మేరకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది

పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారం

నిత్యం పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్యుల నడ్డివిరుస్తున్నాయి. నిత్యావసర ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడింది. ధరల పర్యవేక్షణ కమిటీ ప్రతీ మూడు నెలలకు ఒకమారు సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ ధరల నియంత్రణ లేకుండాపోతోంది. కమిటీ గురించి ఎవరికీ పట్టింపు లేకుండా పోయింది. పెరుగుతున్న ధరలను నియంత్రించడం లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో టమాట ధరలు విపరీతంగా పెరిగాయి. పచ్చిమిర్చి ధర కూడా దాదాపుగా అదేతీరుగా ఉంది. దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో రూ. 80కి పైగానే పలుకుతోంది. బియ్యం క్వింటాలు ధర రూ. 6వేలు దాటుతోంది. ఇంతా ఉన్నా అధికార యంత్రాంగం ఏమాత్రం దృష్టి సారించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ధరలు దాదాపు రెండు నెలలుగా పెరుగుతున్నాయి. ధరలపై నియంత్రణ లేకపోవడం వల్ల వచ్చే రోజుల్లో మరింత పెరిగే అవకాశాలున్నట్లు వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. పప్పుల ధరలు సైతం మండి పోతున్నాయి. ఇవన్నీ ప్రజలు ప్రతినిత్యం వంటలకు వాడాల్సిన సరుకులు కాగా ఇవి ఒక్కసారిగా రెండింతలు పెరగడంతో సామాన్యులకు పెనుభారంగా తయారయ్యాయి. పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర వేదనకు గురవుతున్నారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఊహించని విధంగా రోజురోజుకు పెరిగిన ధరల ధాటికి మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతోంది.

సంపాదన అంతా ఇంటి ఖర్చులకే సరిపోతుంది

ప్రతిరోజూ పనిచేస్తే రూ.300 నుంచి రూ.400 వరకు సంపాదిస్తున్నా. కుటుంబంలో ఆరుగురు సభ్యులు ఉన్నాం. వచ్చిన ఆదాయం మొత్తం ఖర్చులకే సరిపోతుంది. పొదుపు మాట దేవుడెరుగు, పిల్లల ఆరోగ్యాలు, చదువులకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు తమలాంటి పేద కుటుంబాలను ఏమాత్రం పట్టించుకోకుండా, నిత్యావసరాల ధరలను పెంచడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. ఏడాదంతా కష్టపడితే ఏ మాత్రం మిగలని పరిస్థితి మాది. ఇలాంటి తరుణంలో అప్పులు తెచ్చుకుంటున్నాం. ప్రభుత్వాలు ఇష్టానుసారంగా నిత్యావసర సరుకులు ధరలను పెంచి తమలాంటి సాధారణ కుటుంబాలనడ్డి విరుస్తున్నాయి. ఇలాగైతే తాము ఎలా బతకాలో తెలియని పరిస్థితి దాపురించిందని, ఆయా ప్రభుత్వాలు ధరలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురం కోరుతున్నారు.



ప్రియాన్న చిరంజి, రాజు కాలనీ

పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది

నిత్యవసర ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. దీంతో మాకు జీవనం మరింత భారంగా మారుతోంది. రోజుల వ్యవధిలోనే సరకుల ధరలు 20 నుంచి 30 శాతం పెరుగుతున్నాయి. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, అనారోగ్య సమస్యలతో తీవ్ర అవస్థలు పడుతున్నాం. భార్యాభర్తలు ఇద్దరూ పని చేస్తున్నా కుటుంబపోషణ కష్టతరంగా ఉంటోంది. దీంతో తాము ఏం తిని బతకాలని సామాన్యులు వాపోతున్నారు. నిత్యావసర ధరల పెరుగుదలపై నియంత్రణ విధించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.



దేవలక్ష్మి, బాలానగర్

జింకలవాడ బస్తీలో నూతన కార్యవర్గం ఎన్నిక



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకాలవాడ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నూతన అధ్యక్షుడు ఎస్.రాములు, కార్యదర్శిగా సిహెచ్ బాల నరసింహులును కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా శాలువతో సన్మానించి, ఎన్నికైన నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అనంతరం కాలనీవాసులు బస్తీలోని పలు సమస్యలు వివరించగా కార్పొరేటర్ స్పందించి, అధికారులతో సంప్రదించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు ఎస్.రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బస్తీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బస్తీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జింకలవాడ సంబంధించిన పెద్దలు రాజ్ కుమార్, జి. వెంకటేష్ పోలీస్ వెంకటేష్ సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ.. ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్ల అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని, ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లకు పండగ సమయానికి చేరుకుని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని.. ధాన్యం ఇండ్లకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకునే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇండ్లల్లో పిండివంటలు, పశువుల ప్రదర్శనలు సంక్రాంతి శోభను సంతరించుకుని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలిపటాలు ఎగరేసే సమయంలో విద్యుత్ వైర్లు, ఇండ్లపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గులు సాంప్రదాయానికి ప్రతీక



- డీవైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ముగ్గులు సంప్రదాయానికి ప్రతీక అని కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ ఐద్వా, సీఐటీయూ, ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, మహిళా సంఘం మండల కార్యదర్శి ఆర్.స్వాతి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పసుల అంజయ్య మాట్లాడుతూ..చాలా సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ పోటీలలో ఈ ప్రాంతంలో ఉన్న యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా సంఘం డివైఎఫ్ఐ, సీఐటీయూ ఆటల పోటీలు మాత్రమే కాకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, భ్రూణహత్యల పై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేయాలన్నారు. మహిళల్ని, యువకుల్ని, కార్మికుల్ని ఐక్యత పోరాటం అనే నినాదంతో భగత్ సింగ్ ఆశయలాను ముందుకు తీసుకెళ్తూ మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానీయం అనే నినాదంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలకు గుర్తు చేస్తూ ఉగ్రవాదానికి, మతోన్మాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో ప్రజా సంఘాలు చేసే పోరాటానికి యువతి, యువకులు మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు జమున, కొమరమ్మ, డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, పాషా, జయరాజ్, లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు కరుణాకర్ పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన, అల్వాల్ కార్పొరేటర్ విజయ శాంతితో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. అల్వాల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్య విభాగం పై ఉన్నదని ఆయన తెలియజేశారు. చుట్టూ ప్రహరీ గోడ టైల్స్ కూడా అమర్చాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. లోటు బడ్జెట్‌తో చేయలేనని సర్కారు బాధ్యత వహించాలని కాంట్రాక్టర్ ఎమ్మెల్యేకు విన్నవించారు. ముందుగా అనుకున్న అంగీకార పత్రం ప్రకారం పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ రఘునాథ స్వామి, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ డాక్టర్ రామ్ కుమార్, స్థానిక ఆస్పత్రి డాక్టర్ ప్రసన్న కుమారి, సిహెచ్ ఓ రాము, వీరయ్య, జంగయ్య, అరుణ మరియా, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు స్థానిక బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, మల్లేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శనగర్, గురుమూర్తి నగర్‌లలో

నెలల తరబడి చెత్తా చెదారం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆదర్శనగర్, గురుమూర్తి నగర్ ప్రధాన రహదారి రోడ్డు కానుకొని నెలల తరబడి చెత్త, చెదరాలు తొలగించకపోవడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతుండడంతో ఇండ్లల్లో ఉండలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కలు, గేదెలు, పందులు, చెత్తా, చెదారాలను చెల్లాచెదురు చేయడంతో ఇండ్ల ముందరికే చెత్త వచ్చి నిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం పూట ఆటోలో చెత్త, చెదరాలు వేస్తే సమస్య ఉండదని తెలిపినా కూడా తమ ఇండ్ల పక్కనే పడేసి వెళ్తున్నారని మండిపడ్డారు. కొన్ని సందర్భాల్లో ఘర్షణలు కూడా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా దోమలు, ఈగలు వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, డివిజన్ ప్రజాప్రతినిధులు, ఇప్పటికైనా తమ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒంటెద్దు పోకడతో పోతున్న కేంద్రం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఐడీపీఎల్ చింతల్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శనివారం కలిశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత 106/2 – HIT and RUN చట్టాన్ని వ్యతిరేకిస్తూ లారీ డ్రైవర్లు తలపెట్టిన బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదవాడి పొట్టకొడుతూ కార్పొరేట్లకు దోచిపెట్టే విధంగా ఒంటెద్దు పోకడలకు పోతుందన్నారు. ఈ విధానాలతో పేద ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి అసంబద్ధ చట్టాలను రద్దు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ - బీఆర్‌టీయూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, ఎండి.సయ్యద్ అసద్, ప్రధాన కార్యదర్శి ఆర్.వినోద్ కుమార్, సంయుక్త కార్యదర్శిలు డి.ఎల్లా కుమార్, మసూం సయాద్, సభ్యులు గోండ్ శివాజీ, ఎండీ.గౌస్ పాల్గొన్నారు.

నూతన పాస్టర్స్ సభ్యులకు శుభాకాంక్షలు



- ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ

నవతెలంగాణ- కూకట్‌పల్లి


శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన, నూతన పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పాత పాస్టర్స్ కమిటీ మూడు సంవత్సరాల గడువు పూర్తవ్వడంతో, నూతన కమిటీని నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన పాస్టర్స్ కమిటీ గౌరవ అధ్యక్షులు పాస్టర్ పి. ఇశ్రాయేలు, ప్రెసిడెంట్ పాస్టర్ యం.రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ యం.సురేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ పాస్టర్ యం.దేవదాస్, పాస్టర్ యం.పి.రాజు, పాస్టర్ సి.హెచ్ ఫిలిప్, పాస్టర్ సునీల్ మోడి, సలహాదారులు, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో వెంకన్న హిల్స్ ఫేస్ -1 లో మంచినీటి పైపులైన్లో, మురికి నీళ్లు వస్తున్నాయని కాలనీ వాసులు తెలియజేయడంతో హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, మంచినీటి సరఫరా చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గొల్ల శ్రీను, మురళి, శ్రీను, సోమశేఖర్, మల్లేశ్వరరావు, వరప్రసాద్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు శనివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిశారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా భోగ భాగ్యాలు, అష్టైశ్వర్యాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించలన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



అమ్మ పాత్రలకు కేరాఫ్ 'రూప'

తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రవేశించి నటనతో మెప్పించి తనకుంటూ ఓ విలక్షణమైన గుర్తింపు తెచ్చుకున్న నటీమణుల్లో రూప ఒకరు. టాలీవుడ్ అమ్మగా...అమ్మ పాత్రలకు కేరాఫ్‌గా ఆమె నిలుస్తున్నారు. ఇటీవల వస్తున్న ఎక్కువ సినిమాల్లో తల్లిపాత్రల్లో ఆమె పేరే వినబడుతోంది. చక్కటి అందం..చెదరని చిరునవ్వు... స్పష్టంగా ఉండే మాటతీరు... సడలని ఆత్మవిశ్వాసంతో నిండుగా కనిపించే ఆమె పరిచయం నేటి మానవిలో...



రంగుల కల సినిమా రంగంలో ఎవ్వరికీ అంత తేలికగా అవకాశాలు రావు. దానికి నటనలో నిపుణత ఉండాలి. ఎంతో కష్టపడాలి. బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి. ఇండస్ట్రీలో తెలిసిన వారుండాలి. అలాంటిది ఎలాంటి బ్రాక్‌గ్రౌండ్ లేకుండానే టాలీవుడ్‌లో రాణిస్తున్నారు వైష్ణవిశ్రీ రూపలక్ష్మి. అయితే ఆమెకు అవకాశాలు ఊరకే రాలేదు. షూటింగ్ ఉందని పిలిచి గంటల తరబడి వేచివుండమని చెప్పి ఆ తర్వాత వెళ్లిపొమ్మన్న సంఘటనలు కూడా ఉన్నాయి. 'నటన వచ్చా.. నటించగలదా?..చూద్దాంలే' అనే నిట్టూర్పులు విడిచిన వారూ ఉన్నారు. కొన్ని సినిమాల్లో నటించాక కూడా ఆడిషన్స్‌కు రావాలని కోరిన ఘటనలు కోకొల్లలు. అయితే ఇవేవీ ఆమె పట్టించుకోలేదు. మొదట్లో ఏదో మొక్కుబడిగా నుంచుని వెళ్లిపోయే చిన్న పాత్రలకే పరిమితం చేసినా భరించారు. నమ్మిన సినిమా రంగంలో ఆర్టిస్టుగా రాణించాలనే చిన్ని ఆశే ఆమెను 'బలగం' సినిమా ద్వారా నేడు టాలీవుడ్‌లో మంచి నటిగా నిలబెట్టింది.

కుటుంబ నేపథ్యం

చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన రూపలక్ష్మి తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం. సొంత తల్లిదండ్రులు గోపాలనాయుడు, నాగమ్మ. పెంచిన తల్లిదండ్రులు వైష్ణవిశ్రీ, సీతారామ్. రెండు నెలల వయసులోనే ఆమెను ఓ ఎకనామిక్స్ లెక్చరర్‌కు దత్తత ఇచ్చేశారు. అక్కడ పెరిగిన ఆమెకు యుక్తవయస్సు రాగానే పెండ్లి చేశారు.

'మదర్' ఫేమ్‌కు కేరాఫ్

అందం, అభినయమే కాదు, ఆత్మవిశ్వాసంతో తనకు నచ్చిన, మెచ్చిన, వచ్చిన పాత్రల్లో తల్లిగా నటిస్తూ మెప్పిస్తున్నారు. టాలీవుడ్‌లో హీరో, హీరోయిన్లకు తల్లి పాత్రల్లో నటిస్తూ తెలుగు పరిశ్రమలోనే నేడు బిజీ క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఉన్నారు. దూరదర్శన్, ఈటీవీ సీరియళ్లలో బుల్లితెరపై నటిగా మెప్పించి, షార్ట్‌ఫిలిమ్స్‌లో రాణించిన ఆమె వెండితెరపైనా తన అభినయాన్ని పండిస్తూ 'బలగం' ద్వారా మంచి నటిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

బుల్లితెరలోనూ మెప్పించారు

చిన్నప్పటి నుంచే రూపకు సినిమాల్లో నటించాలనే కోరిక బలంగా ఉంది. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు అద్దం ఎదురుగా డ్యాన్సులు చేయటం, డైలాగులు చెప్పటం ప్రాక్టీస్ చేసేవారు. సెలవు రోజుల్లో సినిమాలు బాగా చూసేవారు. ఆ తర్వాత తమ్ముడి స్నేహితుడి ద్వారా వచ్చిన అవకాశాలతో ఓ టీవీ ఛానల్లో పలు ధారావాహిక కార్యక్రమాల్లో నటించారు. పలు షార్ట్‌ఫిలిమ్స్‌లో అనేక పాత్రలను పోషించి గుర్తింపు తెచ్చుకున్నారు. వీటి ద్వారా వచ్చిన పరిచయాలతో సినిమాల్లో మొదట్లో ఇలా కనిపించి అలా వెళ్లిపోయే పాత్రలకు అవకాశం వచ్చింది.

కామెడీ పంచులను కూడా

జయ జానకి నాయక, వినయ విధేయ రామ, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ తదితర సినిమాల్లో రూప ఎక్కువ నిడివి ఉన్న పాత్రలను పోషించారు. ఆయా పాత్రల్లో ఆమె నటించి మెప్పించారు. పలు సందర్భాల్లో కామెడీని సైతం పండించారు. శ్రీ విష్ణు హీరోగా నటించిన 'నీది నాది ఒకటే కథ'లోనూ తల్లి పాత్రలో ఆమె డైలాగులు ఆలోచింపజేస్తాయి. కామెడీ పంచులను కూడా ప్రేక్షకులు ఆదరించారు. జాంబిరెడ్డి, సరిలేరు నీకెవ్వరు, మహర్షి, నర్తనశాల, టెన్త్‌క్లాస్ డైరీస్ వంటి చిత్రల్లో ఆమె పాత్రకు పేరొచ్చింది. హరీష్ శంకర్, బోయపాటి శ్రీనివాసరావు వంటి అగ్ర దర్శకులు పలు సినిమాలకు అవకాశం వచ్చేలా చేశారు.

బలాన్నిచ్చిన 'బలగం'

తెలుగు సినీ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించిన



'బలగం' చిత్రం ఆమెకు మరింత పేరు తెచ్చిపెట్టింది. తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతాల్లోని కథను ఓ కుటుంబం పెద్ద దిక్కు మరణాన్ని ఇతివృత్తంగా చేసుకుని సినిమా సాగుతుంది. అంత్యక్రియలు, దశదినకర్మ పిట్టకు పిండం పెట్టడం, ఆత్మీయుల మధ్య సాగే కలహాలు, అనుబంధాలు, మనస్పర్ధలు, భావోద్వేగాలు వంటి అంశాల్లో ప్రతి సందర్భంలోనూ ఆమె పాత్రలో ఒదిగిపోయి నటించారు. సందేశాత్మకంగానూ, హాస్యపూరితంగానూ ఎమోషనల్ కామెడీ గ్రామాకు సాగుతుందీ సినిమా. హీరోగా ప్రియదర్శి (సాయిలు), హీరోయిన్‌గా కావ్య కళ్యాణ్‌రామ్ (సంధ్య) నటించారు. మరణించిన తండ్రి కొమరయ్య (సుధాకర్‌రెడ్డి)కి కూతురిగా రూపలక్ష్మి (లక్ష్మి) పాత్రలో జీవించేశారు. ముఖ్యంగా తండ్రి కొమరయ్య శవానికి చివరగా స్నానం చేయించే సీన్‌లో భౌతికకాయాన్ని హత్తుకుని ఏడ్చేసీన్ ప్రేక్షకులకు సైతం కన్నీళ్లు తెప్పించింది. రూప అందులో అంతగా ఒదిగిపోయారంటే అతిశయోక్తి కాదు. దర్శకుడు ఈ సీన్ చెప్పకపోయినా ఇది ఉంటే బాగుంటుందని ఆమె చెప్తే అంగీకరించారు. హీరోయిన్‌కు తల్లిగా, హీరోకు మేనత్తగా ప్రతిసందర్భంలోనూ ఆమె పాత్రలో ఒదిగిపోయారనే చెప్పొచ్చు. దర్శకుడు వేణు యెల్దండి ఇచ్చిన రోల్‌కు ఆమె వంద శాతం న్యాయం చేశారు.

పాత్ర ఏదైనా తనదైన ముద్ర

పల్లెటూరి అమ్మాయిగా మాస్ రోల్‌లోనైనా, సిటీ యువతిగా లేటెస్ట్ ట్రెండ్‌తో ఆకట్టుకునేలానూ, అమ్మతనానికి వన్నెతెచ్చేలా మెప్పిస్తున్నారు. భాషలు, యాసల్లో మాట్లాడుతూ సీరియళ్లలో చెల్లెలు, అక్క, విలన్ పాత్రలు పోషించారు. చిన్న హీరోల నుంచి నేడు పెద్ద హీరోలకు తల్లి పాత్రల్లో నటించే వరకు ఎదిగారు. జ్ఞాపకశక్తి, ఏది చెప్పినా ఇట్టే పట్టేసే తత్వం ఆమెలో ప్రత్యేకత. తన పుట్టిన పల్లెల్లో ఉండే కుటుంబ నేపథ్యం, సంప్రదాయాలు, ప్రేమానురాగాలను తన పాత్రల్లో పండిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఇప్పటి వరకు 50కిపైగా సినిమాల్లో నటించారు.



> **ఆత్మ విశ్వాసంతో ముందుకు**
>
> కెరీర్ పరంగా సినిమాల్లో ఎలాంటి ఛాలెంజింగ్ పాత్రలు వచ్చినా చేయటానికి సిద్ధంగా ఉన్నాను. మంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణించాలని వుంది. అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాను. పెద్ద హీరోలకు తల్లి పాత్రల్లో నటించాలని అవకాశాలు వస్తున్నాయి. కష్టాలను ఎదిరించా. ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా. ఆత్మవిశ్వాసంతోనే ముందుకు సాగుతున్నా. జీవితంలో మహిళ సంతృప్తిగా ఉండే స్థానం అమ్మ.. అందుకే అలాంటి పాత్రల్లో నటిస్తున్నాను.

రాబోయే సినిమాలు

కరుణాకరణ్ దర్శకత్వంలో వస్తున్న మట్కా, ఎన్టీఆర్ నటిస్తున్న దేవర, నాగార్జున 'నా సామిరంగ' వంటి పలు తాజాగా సినిమాల్లో ఆమె నటిస్తున్నారు. మరికొన్ని సినిమాల్లో కూడా నటించబోతున్నారు.

- వి.ఎస్. రూపలక్ష్మి

సంభాషణ : **యడవల్లి శ్రీనివాసరావు**

గొంతు సమస్యలకు...

సాధారణంగా సీజన్ మారినప్పుడల్లా జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. అందులోనూ ప్రస్తుత చలికాలంలోనే సమస్య మరీ తీవ్రంగా ఉంటోంది. కనీసం ఇంటికి ఒకరైనా ఈ సమస్యతో బాధ పడుతున్న వారు ఉన్నారు. అయితే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు కొన్ని వంటింటి చిట్కాలు పాటిస్తే.. కాస్త ఉపశమనం లభిస్తుంది. అవేంటంటే...

- గొంతు నొప్పితో బాధపడేవారు ఒక చెంచా ఉప్పు లేదా వంట సోడాను గ్లాస్ గోరువెచ్చని నీటిలో వేసి కలియబెట్టాలి. ఆ నీటిని పుక్కిలించాలి. ఇలా రోజుకు నాలుగైదు సార్లు చేస్తే ఉప్పు యాంటిసెప్టిక్‌గా పనిచేసి గొంతును శుభ్రం చేసి నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తుంది. బీపీ ఉన్నవాళ్లు మాత్రం ఈ పని చేయరాదు.
- వేడి నీటిలో కాస్త తేనె వేసి తీసుకుంటే గొంతునొప్పి నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఒక గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి రోజూ తీసుకుంటే గొంతు సమస్యలు తొలగిపోతాయి.
- దాల్చిన చెక్క పొడి, తేనె కలిపిన మిశ్రమాన్ని తింటే దగ్గు, జలుబుతో కూడిన గొంతు నొప్పి నుంచి రిలీఫ్ లభిస్తుంది.
- మిరియాల పొడిని కాస్త తేనెలో కలిపి తినటం లేదా పాలల్లో మిరియాలపొడి కలిపి తాగినా గొంతు సమస్యలు తగ్గుతాయి.
- గొంతులో మంటగా ఉంటే వెల్లుల్లి పాయను తింటే గొంతులో మంట తగ్గుతుంది.
- గొంతులో గరగర వంటి సమస్యలు పోవాలంటే ఉల్లిగడ్డ రసం సేవించడం లేదా అల్లంతో చేసిన టీ గానీ, అల్లాన్ని నీటిలో ఉడికించి ఆ నీటిని గాని సేవిస్తే గొంతు సమస్యల నుండి బయటపడొచ్చు.



బకాయిలు రాక..పెట్టుబడుల్లేక..

(మొదటిపేజీ తరువాయి)

చేతినిండా పని లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వస్త్ర పరిశ్రమలో సంక్షోభం పేరుతో పాలిస్టర్ యజమానులు తీసుకున్న నిర్ణయం పవర్‌లూమ్ కార్మికుల జీవితాలను తీవ్రంగా ప్రభావం చేయనుంది. రోజువారీ వేతనాలతో పనిచేసే నేత కార్మికులు ఉపాధి లేక వీధిన పడనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమకు అందించే ఆర్డర్లు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు ప్రకటించినప్పటికీ సందిగ్ధత కొనసాగుతోంది. 600లోపు మర మగ్గాలు నడిచే టెక్స్‌టైల్ పార్కుకు, 25వేలకు పైగా మరమగ్గాలు నడిచే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సమానంగా ఆర్డర్లు ఇస్తామని అధికారులు చెప్పడం పట్ల సిరిసిల్ల పట్టణ పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

ఎం.రమేష్, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బంద్ అయితే వేల కుటుంబాలు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉంది. పాలిస్టర్ బట్టకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని పవర్‌లూమ్ యజమానులు పరిశ్రమను బంద్ పెట్టడం సరికాదు. యజమానులు, జౌళి శాఖ అధికారులు ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూడాలి. పరిశ్రమపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. తక్షణమే ప్రభుత్వం కల్పించుకొని పవర్‌లూమ్స్ యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకోవాలి.

కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

జ్యూడిషియల్ విచారణ కోసం హైకోర్టు చీఫ్ జడ్జికి లేఖ రాశామనీ, అనుమతి రాగానే విచారణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఏడాది చివరి కల్లా 4.5 లక్షల ఎకరాల నుంచి 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖలో గత పాలకులు ఓ ప్రణాళిక లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల అప్పులు పెరిగాయే తప్ప కొత్తగా అయకట్టు సాగులోకి రాలేదన్నారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా అవసరమైన నిధులను ఖర్చు చేసి కొత్త ఆయకట్టు సృష్టించాలని సూచించారు. కృష్ణ, గోదావరి పరివాహకంలో 18 ప్రాజెక్టుల్లో మిగిలిన పనులను సత్వరమే పూర్తి చేయడంతో పాటు రాబోయే ఐదేండ్లలో ఏ ప్రాజెక్టు కింద ఎన్ని ఎకరాలు కొత్తగా సాగులోకి వస్తాయో సమాచారం సిద్ధం చేయాలని ఆదేశించారు. వేసవి కాలంలోపు రాష్ట్రంలోని చెరువుల పూడికతీత, జంగిల్ కటింగ్ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మంథని నియోజక వర్గానికి నీరందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు కోయిన ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీ నీటితో పాటు విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని తెలిపారు. ఈ సమీక్షలో నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఈఎన్సీ మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నేతృత్వంలో 'అయోధ్య' వేడుక : ఉద్ధవ్ థాకరే డిమాండ్

ముంబయి : అయోధ్యలోని రామాలయంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ట వేడుకను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో జరిపించాలని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే శనివారం డిమాండ్ చేశారు. అయితే ఆలయ ట్రస్టు ఆమెను అతిథిగా ఆహ్వానించింది. ఈ వేడుక ప్రధాని మోడీ నేతృత్వంలో సాగుతున్న సంగతి విదితమే. అయోధ్యలో రామాలయ నిర్మాణం జాతి గర్వించదగ్గ విషయని ఉద్ధవ్ అన్నారు. దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ వేడుకను రాష్ట్రపతితో నిర్వహించాలని కోరారు. గుజరాత్‌లో సోమనాథ ఆలయాన్ని పునరుద్ధరించినపుడు కూడా దేశ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో లాంఛనంగా పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారని ఉద్ధవ్ గుర్తు చేశారు. నాసిక్‌లోని కాలారామ్ ఆలయానికి ముర్మును ఆహ్వానిస్తామని చెప్పారు.

ప్రాణం తీసిన ప్రమాదాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / అలంపూర్/ శంషాబాద్, వికారాబాద్ ప్రతినిధి

సంక్రాంతి పండుగకు జనమంతా పట్టణం నుంచి పల్లెబాట పట్టగా..ఈ ప్రయాణాలు రోడ్డు ప్రమాదాలతో విషాదకరంగా మారాయి. శనివారం రెండు బస్సులు అదుపు తప్పాయి. ఓ ప్రయివేట్ ఓల్వో బస్సు బోల్తా పడటంతో మంటలు చెలరేగి మహిళ సజీవ దహనమైంది. మరోచోట ఆర్టీసీ బస్సు పొదల్లోకి దూసుకెళ్లింది. స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయటపడ్డారు. ఇంకో చోట కల్వర్టులో కారు, ఆటో, బైక్ పడిపోయాయి. ఈ ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలు గద్వాల, వికారాబాద్ జిల్లాల్లో జరిగాయి. స్థానికులు, పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..

హైదరాబాద్ మియాపూర్ నుంచి శుక్రవారం రాత్రి 12 గంటలకు అమేజాన్ జగన్ ఓల్వో బస్సు కడపకు బయలుదేరింది. బస్సులో ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. బస్సు జోగులాంబ గద్వాల జిల్లా (బీచుపల్లి) కృష్ణానది దాటగానే ఎర్రవెల్లి మండలం పదవ బెటాలియన్ వద్ద తెల్లవారుజామున అదుపు తప్పి బోల్తాపడింది. వెంటనే మంటలు చెలరేగడంతో డ్రైవర్లు అప్రమత్తమై ప్రయాణికులను కిందకు దింపారు. పెట్రోలింగ్ పోలీసులు, స్థానికులు సహాయ చర్యల్లో పాల్గొన్నారు. అయితే, హైదరాబాద్ మెహిదీపట్నానికి చెందిన మాలతి(40) చెయ్యి కిటికీలో ఇరుక్కుపోవడంతో మంటల్లో కాలిపోయింది. ఆమెను కాపాడేందుకు తోటి ప్రయాణికులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.

పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

వికారాబాద్ జిల్లా తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వికారాబాద్ నుంచి తాండూర్‌కు వెళ్తోంది. ఈ సమయంలో బస్సులో సుమారు వంద మంది ప్రయాణికులు ఉన్నారు. అనంతగిరి ఘాట్ చివరి మలుపు వద్దకు రాగానే బస్సు బ్రేక్స్ ఫెయిల్ కావడంతో బస్సు పొదల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ముగ్గురి కాళ్లు విరిగాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను 108లో వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో కల్వర్టులో కారు, ఆటో, బైక్ పడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. కాప్రా ఈసీఐఎల్ శ్రీరాంనగర్ కాలనీకి చెందిన బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిఫిక్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మేరువ



ఆదిశేష రెడ్డి(57) తన తల్లి ఎం.రాములమ్మ(88)తో కలిసి కారులో నేషనల్ హైవే 44పై వెళ్తున్నారు. ఘాన్సీమియాగూడ గ్రామ పరిధిలోని కల్వర్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి రాగానే ముందు వెళ్తున్న ఆటోను కారు డ్రైవర్ వేగంగా ఢీకొట్టాడు. దాంతో కారు, ఆటోతోపాటు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే క్యాష్ బ్యారియర్లు సిమెంట్ దిమ్మెలను ఢీకొని కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన గుంతలో పడిపోయాయి.

ఈ ప్రమాదంలో కారులోని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఆటో డ్రైవర్ రాయన్నగూడ సిద్ధయ్య, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న గొల్ల ఆంజనేయులు, బాలిక గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కల్వర్టు గుంతలో నుంచి వాహనాలను బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శంషాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.శ్రీనాథ్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

రాహుల్, ఖర్గేలతో సీఎం రేవంత్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

భేటీ అయ్యారు. ఈ భేటీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత 67 రోజులు 15 రాష్ట్రాల గుండా సాగే భారత్ జోడో న్యాయ్ యాత్రపై చర్చించారు. అలాగే లోక్‌సభ ఎన్నికల సమయాత్తంపై మంతనాలు జరిపారు. తరువాత తెలంగాణలోని ప్రస్తుత పరిస్థితులు, లోక్‌సభలో గెలుపు అవకాశాలను రేవంత్ వివరించారు. అలాగే ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక, ఇతర అంశాలను అగ్రనేతల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ నెల రోజుల పాలన, ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల కూర్పుపై ఖర్గే, రాహుల్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు.

కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీ, భట్టిలతో సుదీర్ఘ మంతనాలు

అంతకుముందు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీలతో ఏ. రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. కేసీ వేణుగోపాల్ నివాసంలో గంటపాటు సాగిన ఈ భేటీలో... ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై తుది కసరత్తు చేశారు. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్, గవర్నర్ కోటాలో రెండు, స్థానిక సంస్థలు, పట్టభద్రుల కోటాలో మరో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికను ఫైనల్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ఆరు స్థానాలకు దాదాపు డజన్‌కు పైగా నేతలు పోటీ పడుతున్నారు. అయితే ఈనెల 15 నుంచి సీఎం రేవంత్ దావోస్ పర్యటనకు వెళ్లనుండడం, ఈనెల 18తో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగుస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశం చర్చించింది. అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం, జిల్లాల వారీగా ప్రాధాన్యత, పార్టీ కోసం అసెంబ్లీ ఎన్నికల్లో తమ సీటు త్యాగం చేసిన నేతల జాబితాను పరిశీలించారు. త్వరలో లోక్‌సభ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థుల విషయంలో లోతుగా చర్చించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం సరిగా లేకపోవడం, మైనార్టీ వర్గానికి పెద్ద పీట వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఒకవేళ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించలేని నేతలను నామినేటెడ్ పదవులతో బుజ్జగించాలని నిర్ణయం చేశారు. అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ముఖ్యనేతలు కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలతో నిర్వహించిన భేటీలో చర్చించిన ముఖ్యాంశాలను భట్టికి వివరించినట్లు తెలిసింది. అనంతరం ఖర్గే కార్యాలయం నుంచి రేవంత్‌కు ఫోన్‌కాల్ రావడంతో హుటాహుటిన రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసానికి రేవంత్ బయలు దేరి వెళ్లారు.

నేడు మణిపూర్‌కు సీఎం

నేడు మణిపూర్‌లోని తౌబల్ నుంచి ప్రారంభమయ్యే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టిలు పాల్గొననున్నారు. ఇందుకోసం ఆదివారం ఉదయం పార్టీ చీఫ్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ మెంబర్లు, అన్ని రాష్ట్రాల పీసీసీలు, ముఖ్యనేతలు ప్రత్యేక విమానంలో మణిపూర్ చేరుకోనున్నారు. అనంతరం కాసేపు రాహుల్‌తో కలిసి యాత్రలో పాల్గొననున్నారు. రాత్రి తిరిగి ఢిల్లీ చేరుకుంటారు. అర్థరాత్రి తర్వాత దావోస్ వేదికగా ఈ నెల 15 నుంచి 18 వరకు సాగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకు బయలుదేరి వెళ్లనున్నారు.

టికెట్ ఆశిస్తోంది వీళ్లే...

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం సీట్లు వదులుకున్న అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్‌లలో ఇద్దరికి అవకాశం ఉంది. అలాగే గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండ రాం, విద్యారంగ నిపుణులు జాఫర్ జావేద్ (ముఫకంజా కాలేజ్ చైర్మెన్)ల పేర్లు వినిపిస్తున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్, షబ్బీర్ అలీలు సైతం మైనార్టీ కోటాల్లో ఎమ్మెల్సీ పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. వీరితో పాటు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, జానా రెడ్డి, బలరాం నాయక్, సంపత్ కుమార్, మధుయాష్కీ, జగ్గారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్‌లు ఎమ్మెల్సీలుగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. పొడెం వీరయ్య కూడా తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక కైట్ ఫెస్టివల్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. చదువుతో పాటు ఆట పాటలవైపు యువతను మళ్లించేదుకు తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పతంగుల పండుగను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, టూరిజం డైరెక్టర్ కె. నిఖిల, స్పోర్ట్స్ కమిషనర్ లక్ష్మి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ, క్లిక్ ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్,, వీణా రాణి రెడ్డి, విఠల్ జోషి, అజిత్, పవన్ సోలాంకీ తదితరులు పాల్గొన్నారు.

40 దేశాలకు చెందిన క్రీడాకారుల రాక

మూడు రోజుల పాటు (ఈ నెల 15 వరకు) కొనసాగనున్న ఉత్సవాల్లో 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ, 60 మంది జాతీయ కైట్ ప్లేయర్లు పాల్గొని తమ పతంగులను ఎగుర వేశారు. తెలంగాణ సాంప్రదాయ వంటలతో పాటు పంజాబ్, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాల కు చెందిన మహిళలు ఇంట్లోనే తయారు చేసిన 400 రకాల స్వీట్లను ఫుడ్ కోర్టుల్లో ప్రదర్శించి విక్రయిస్తున్నారు. ఫెస్టివల్ లో భాగంగా హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్‌తో పాటు కళారూపాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను. ఏర్పాటు చేశారు. ప్రదర్శన తిలకించటానికి వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పించారు. మూడు రోజులపాటు జరిగే వేడుకలకు దాదాపు 15 లక్షల మంది హాజరువుతారని భావిస్తున్నారు.

ఇండియా కూటమి పగ్గాలు ఖర్గే చేతికి!

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీల వేదికకు నాయకత్వం వహించేందుకు ఖర్గేనే నియమించాలని సమావేశం నిర్ణయించింది. అయితే లోక్‌సభ ఎన్నికల చర్చలు చురుగ్గా సాగుతున్న వేళ 'ఇండియా' గ్రూపు నేతలు శనివారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ.. వారి అభిప్రాయం తెలుసుకున్న తర్వాతే నాయకత్వ బాధ్యతలపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. కన్వీనర్‌గా ఎవరు ఉండాలనే దానిపై తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు. చైర్మెన్ తరువాత ప్రతిపక్ష ఫోరానికి కన్వీనర్ పదవి కీలకం. సమావేశానంతరం మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా 'ఎక్స్'లో స్పందిస్తూ "సీట్ల పంపకాల చర్చలు సానుకూలంగా సాగడంపై అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇండియా ఫోరం నేతలు శనివారం సమావేశమై పొత్తుపై చర్చలు జరిపారు. సీట్ల పంపకాల చర్చలు సంతృప్తికరంగా సాగుతున్నాయని అన్ని పార్టీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఇండియా ఫోరం పార్టీలు సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాల గురించి కూడా చర్చలు జరిగాయి. రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అన్ని ఇండియా ఫోరం పార్టీలను వారి సౌలభ్యం మేరకు పాల్గొనాలని కోరాను. దేశంలోని సామాన్య ప్రజలను పీడిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను లేవనెత్తడానికి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆహ్వానించాను" అని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.

ప్రముఖ సంగీతవేత్త ప్రభా ఆత్రే కన్నుమూత

పూనే : ప్రముఖ హిందూస్తానీ శాస్త్రీయ సంగీత కళాకారిణి, పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ ప్రభా ఆత్రె శనివారం గుండెపోటుతో తన నివాసంలో కన్నుమూశారు. ఆమె వయస్సు 92 సంవత్సరాలు. బహుముఖ ప్రజ్ఞావంతురాలైన ఆమె మూడు పద్మ అవార్డులను అందుకున్నారు. శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు అయిన ఆమె విద్యావేత్త, పరిశోధకురాలు, సంగీత దర్శకురాలు, రచయిత్రి కూడా. సైన్స్, లా గ్రాడ్యుయేట్ అయిన ఆమె సంగీతంలో డాక్టరేట్ చేశారు. 2022 జనవరిలోనే ఆమెకు పద్మ విభూషణ్‌ను ప్రభుత్వం అందచేసింది. ఆమె కన్నుమూతతో భారత సంగీత ప్రపంచం వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు సంగీత దిగ్గజాలను కోల్పోయింది. మంగళవారం ఉస్తాద్ రషీద్ ఖాన్ మరణించిన సంగతి తెలిసిందే. కాగా, ఆమెకు నిద్రలోనే గుండెపోటు వచ్చిందని, వెంటనే దీనానాథ్ మంగేష్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆమె మరణించినట్లు సన్నిహితలు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు కొంతమంది విదేశాల నుండి రావాల్సి వున్నందున వారు వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



సూర్యదేవర నాగవంశీ, దిల్‌రాజు

తొలి రోజు రూ.94 కోట్లతో రికార్డ్

మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) నిర్మించిన చిత్రం 'గుంటూరు కారం'. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. శుక్రవారం విడుదలైన ఈ చిత్రం తొలి రోజున రూ.94 కోట్ల వసూళ్లను సాధించింది రికార్డ్ క్రియేట్ చేసింది.

ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'మేం ఊహించిన దాని కంటే గొప్ప రెస్పాన్స్ రావటం చాలా సంతోషంగా ఉంది. కలెక్షన్స్ చాలా బాగా వచ్చాయి. చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉన్న సినిమా, రీజినల్ తెలుగు సినిమా వచ్చింది. ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల మిక్స్ టాక్ వచ్చినప్పటికీ ఈవినింగ్ షోస్ కల్లా ఆ టాక్ అంతా సమసిపోయింది. చక్కగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే పండుగలాంటి సినిమా. కుటుంబంతో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. అందరూ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారనే గ్యారంటీ మాది' అని అన్నారు.

'రాత్రి ఒంటి గంట షోస్ మిక్స్ టాక్ వచ్చింది. నేను క్రాస్ చెక్ చేసుకోవటానికి సుదర్శన్ థియేటర్‌కి వెళ్లి సినిమా చూశాను. మహేష్ బాబు క్యారెక్టర్‌ను బేస్ చేసుకుని చేసిన సినిమా ఇది. తల్లీ, కొడుకు మధ్య ఉండే ఫ్యామిలీ ఎమోషనల్ మూవీ. కుటుంబం అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, చివరలో వచ్చే మాస్ సాంగ్ ఇలా అన్నింటిని ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. పండుగ తర్వాత సినిమా ఎంత కలెక్ట్ చేసిందనేది తెలుస్తోంది. మరో నాలుగు రోజులు పండుగ ఉంటుంది. బాగుండే సినిమాను ఎవరూ ఆపలేరు. అది చరిత్ర. ప్రతి ఏడాది సంక్రాంతికి నిర్మాతల మధ్య చిన్న పాటి వార్స్ అనేవి జరుగుతుంటాయి. ఇది వ్యాపారం. ఇక్కడ బిజినెస్ ఛాలెంజెస్ మాత్రమే ఉంటాయి. ఎవరికీ ఎవరూ శత్రువులు లేరు' అని నిర్మాత దిల్ రాజు చెప్పారు.

హను-మాన్‌కి అన్యాయం

మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి 'హనుమాన్' సినిమాని ఈనెల 12వ తేదీ నుంచి ప్రదర్శన కోసం తెలంగాణాలో కొన్ని థియేటర్లు వారితో అగ్రిమెంటు చేసుకున్నారు. కానీ ఈ అగ్రిమెంటును బేఖాతరు చేస్తూ నైజాం ఏరియా థియేటర్లలో ఈ సినిమా ప్రదర్శన చేయలేదు. దీనిపై మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్, చిత్ర నిర్మాత నిరంజన్ రెడ్డి ఫిర్యాదు చేశారు' అని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ అన్నారు. 'అగ్రిమెంటు ప్రకారం ఈ సినిమాని ప్రదర్శన చేయకపోవడం వలన డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు ఆపార నష్టం జరిగింది. కాబట్టి ఈ థియేటర్లు వెంటనే సినిమా ప్రదర్శనను ప్రారంభించడంతో పాటు ఇప్పటి వరకు జరిగిన నష్టం భరించాలి. ఇటువంటి చర్యలు తెలుగు సినిమా పరిశ్రమ మనుగడకే ప్రమాదం. ఈ చర్యను నిర్మాతల మండలి తీవ్రంగా ఖండిస్తోంది. థియేటర్లు 'హనుమాన్' సినిమాకి సత్వర న్యాయం చేయాలని మండలి కోరుతోంది' అని తెలిపారు.

నా సామి రంగ.. సీసా మూత ఇప్పు

నాగార్జున తాజాగా నటించిన చిత్రం 'నా సామిరంగ'. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.

లేటెస్ట్‌గా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'సీసా మూత ఇప్పు' పాటని విడుదల చేశారు. ఈ పాటని ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా కీరవాణి కంపోజ్ చేశారు. చంద్రబోస్ అందించిన లిరిక్స్ మాస్‌ని అలరించేలా ఉన్నాయి.



రాజ్ తరుణ్, నాగార్జున, అల్లరి నరేష్

మల్లికార్జున్, రేవంత్, సాయిచరణ్, లోకేష్, హైమత్, అరుణ్ కౌండియా కలసి ఈ పాటని చాలా హుషారుగా ఆలపించారు. ఈ పాటలో నాగార్జున డ్యాన్స్ మూమెంట్స్ మాస్‌ని కట్టి పడేస్తున్నాయి. నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కలసి డ్యాన్స్ చేయడం ప్రేక్షకులకు కన్నుల పండగలా ఉంది. ఈ పాటకు థియేటర్స్ దద్దరిల్లిపోవడం ఖాయం. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ ఉన్న ఈ సినిమా సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ కథానాయికగా నటించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. నేడు (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.



కాలభైరవ గాత్రం ప్రత్యేక ఆకర్షణ..

ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్ 3లోని హనుమాన్ చాలీసా అన్న్ వెర్షన్ కోసం సంగీత దర్శకుడు కాల భైరవ గాత్రం అందించారు. దీంతో ఈ వెర్షన్ సరికొత్త ప్రాముఖ్యతను సంతరించుకుని ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్ 3కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రావణుడి మధ్య తీవ్రమైన ముఖాముఖిని కలిగి ఉన్న ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ కొత్త సీజన్ త్వరలో విడుదల కానుంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ పవిత్ర హనుమాన్ చాలీసా హృదయపూర్వక వెర్షన్‌ను ఆవిష్కరించింది. ఈ పాటను నిర్మించడమే కాకుండా తన గాత్రాన్ని అందించిన కాల భైరవ ప్రతిభతో ఉన్న ఈ సంగీత ప్రదర్శనలో రోహిత్, మనోజ్ శర్మ, అరుణ్ కౌండిన్య, హైమత్ మహమ్మద్, లోకేశ్వర్, రవి ప్రకాష్, సాయి సాకేత్‌లు కూడా తమ గాత్రాన్ని అందించారు. అద్భుతం అనిపించారు. డిస్నీ హాట్‌స్టార్‌లో ప్రసారం కానున్న హనుమాన్ సీజన్3ని గ్రాఫిక్ ఇండియా, శరద్ దేవరాజన్, జీవన్ జె. కాంగ్, చారువి అగర్వాల్ నిర్మించారు. ప్రముఖ కళాకారుడు శరద్ కేల్కర్ రావణ్‌కి గాత్రదానం చేశారు. ఈ సీజన్3లో హనుమంతుడు అచంచలమైన భక్తి, సాటిలేని బలాన్ని వ్యక్తపరుస్తూ, అతని పురాణ విజయాలు, ఉల్లాసకరమైన సాహసాలను వీక్షిస్తూ దృశ్యమాన ప్రయాణాన్ని ప్రారంభించండి. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ఈనెల 12 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం కానుంది.

ఇది ప్రేక్షకుల విజయం

తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబో విడుదలైన సినిమా 'హను-మాన్'. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి నిర్మించారు. సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఈ నేపథ్యంలో హీరో తేజ సజ్జా మీడియాతో మాట్లాడుతూ,'హను-మాన్ ఇంత గొప్ప విజయాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. అన్నిచోట్ల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా ఇతర భాషల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంది. ఇంత ఎక్స్‌ట్రార్డినరీ ఓపెనింగ్స్, నెంబర్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది. నా కెరీర్‌లో ఇదొక బెంచ్ మార్క్ చిత్రంగా నిలిచిపోతుంది. ఈ విజయం ప్రేక్షకులందరిది. ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు.



తేజ సజ్జా


నవచిత్రం



ఫైనల్లో సాత్విక్ జోడీ

• సెమీస్‌లో కొరియా షట్లర్లపై గెలుపు • మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్

ప్రపంచ బ్యాడ్మింటన్‌లో సాత్విక్, చిరాగ్ విధ్వంసం కొనసాగుతోంది. మలేషియా ఓపెన్‌లో వరల్డ్ నం.5 దక్షిణ కొరియా జోడీ ఓ గేమ్‌లో 20-14తో ముందంజ నిలువగా.. ఇక గేమ్‌పై ఎవరికీ పెద్దగా ఆశలు లేవు. కానీ ఎటువంటి అవకాశాలు కనిపించని స్థితిలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొని వరుసగా ఆరు గేమ్ పాయింట్లను కాచుకుని నిలువటం అసాధారణం. ఆ పనే సాత్విక్, చిరాగ్ జోడీ చేసి చూపించింది. 20-14తో దీమాగా ఉన్న ప్రత్యర్థులను చిత్తు చేసి 22-20తో గేమ్‌ను గెల్చుకున్నారు. మలేషియా ఓపెన్ ఫైనల్లోకి ప్రవేశించారు.



నవతెలంగాణ-కౌలాలంపూర్: భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ మరో సూపర్ సిరీస్ విజయం దిశగా సాగుతున్నారు. సహచర భారత స్టార్ క్రీడాకారులు తంటాలు పడుతుండగా, గత ఏడాది ఏకంగా ఆరు టైటిళ్లు సాధించిన సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ.. ఈ ఏడాది ఆరంభంలోనే ఏకంగా సూపర్ సిరీస్‌పై కన్నేశారు. మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్ 1000లో ఫైనల్లోకి చేరుకున్నారు. శనివారం జరిగిన సెమీఫైనల్ పోరులో దక్షిణ కొరియా షట్లర్లు, ఆరో సీడ్ కాంగ్ మిన్, సియో జోలపై సాత్విక్, చిరాగ్ జోడీ వరుస గేముల్లో గెలుపొందారు. 21-18, 22-20తో సత్తా చాటి పురుషుల డబుల్స్ టైటిల్ పోరుకు చేరుకున్నారు. వరల్డ్ నం.5 దక్షిణ కొరియా షట్లర్లపై సాత్విక్, చిరాగ్‌లకు ఇది నాల్గో విజయం కావటం విశేషం.

ఇంకొక్క అడుగే : పారిస్ ఒలింపిక్స్ ఏడాదిలో సాత్విక్, చిరాగ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారు. ఏడాది ఆరంభంలోనే మలేషియా ఓపెన్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. సూపర్ సిరీస్ 1000 టోర్నీ ఫైనల్స్‌కు చేరుకుని.. ఆసియా చాంపియన్‌షిప్స్‌తో పాటు ఒలింపిక్స్ పసిడి రేసులో ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు. ఇక మలేషియా ఓపెన్ మెన్స్ డబుల్స్ విభాగంలో మనోళ్లకు తిరుగులేదు. వరుస మ్యాచుల్లో అలవోక విజయాలు నమోదు చేశారు. సెమీఫైనల్లోనూ అదే పునరావృతం అయ్యింది. దక్షిణ కొరియా షట్లర్లు సైతం మంచి ఫామ్‌లో ఉండటంతో ఉత్కంఠ తప్పదు అనిపించింది. కానీ సాత్విక్, చిరాగ్‌లు వరుస గేముల్లోనే లాంఛనం ముగించారు. 47 నిమిషాల్లోనే టైటిల్ పోరు బెర్త్ సొంతం చేసుకున్నారు. తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్ ఆధిపత్యం నడిచింది. ఈ గేమ్‌లో ఆరో సీడ్ జోడీ నుంచి ప్రతిఘటన కనిపించలేదు. 5-0తో దూకుడుగా మొదలెట్టిన సాత్విక్, చిరాగ్‌లు విరామ సమయానికి 11-8తో ఆధిక్యం నిలుపుకున్నారు. ద్వితీయార్థంలో 13-12, 14-13తో ప్రత్యర్థులు అంతరం కుదించినా..ఆ తర్వాత దూసుకెళ్లారు. వరుస పాయింట్లతో మెప్పించారు. 21-18తో ఉత్కంఠకు తావులేకుండా తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నారు. రెండో గేమ్‌లో వరల్డ్ నం.2 సాత్విక్, చిరాగ్‌లు వెనుకంజ వేశారు. 3-3 తర్వాత దక్షిణ కొరియా షట్లర్లు ముందంజ వేశారు. 11-8తో విరామ సమయానికి ఆధిక్యం సాధించారు. ద్వితీయార్థంలోనూ ప్రత్యర్థులను వరుస పాయింట్లు గెల్చుకున్నారు. 14-20తో రెండో గేమ్‌ను కోల్పోయే స్థితిలో నిలిచిన సాత్విక్, చిరాగ్‌లు ఆఖర్లో అద్భుతమే చేశారు. ప్రత్యర్థిని గేమ్ పాయింట్ వద్ద నిలిపి.. వరుసగా ఎనిమిది పాయింట్లు సొంతం చేసుకున్నారు. 20-20తో స్కోరు సమం చేయటంతో పాటు 22-20తో రెండో గేమ్‌ను, ఫైనల్స్ బెర్త్‌ను దక్కించుకున్నారు. వరుసగా ఆరు గేమ్ పాయింట్లను కాచుకుని, ఒత్తిడిలో సత్తా చాటిన సాత్విక్, చిరాగ్‌లు ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శనకు ట్రైలర్ చూపించారు. మ్యాచ్ మూడో గేమ్‌కు వెళ్తుందనే ఆశలతో కనిపించిన దక్షిణ కొరియా షట్లర్లు.. సాత్విక్, చిరాగ్ దూకుడుకు దాసోహం అయ్యారు. నేడు జరిగే టైటిల్ పోరులో మెన్స్ డబుల్స్ కిరీటం కోసం సాత్విక్, చిరాగ్‌లు ఫేవరేట్‌గా బరిలోకి దిగనున్నారు.

ఆటలు

ఇక్కడే ముగిస్తారా?

• సిరీస్ విజయంపై రోహిత్‌సేన గురి
• అఫ్గాన్‌తో భారత్ రెండో టీ20 నేడు

రాత్రి 7 నుంచి జియోసినిమాలో..

నవతెలంగాణ-ఇండోర్ : మొహాలిలో చలిలో స్వల్ప స్కోర్లు నమోదు కాగా.. నేడు ఇండోర్‌లో వెచ్చని వాతావరణంలో భారీ స్కోర్లు లాంఛనమే. టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన భారత్ నేడు విజయంతో ఇక్కడే సిరీస్ విజయం ముగించాలని భావిస్తోంది. రోహిత్ శర్మకు తోడు విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ సైతం నేడు బరిలోకి దిగనున్నారు. ఇండోర్ టీ20లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. స్పిన్నర్ రషీద్ ఖాన్ లేకపోయినా.. అఫ్గాన్ జట్టు బలంగానే ఉంది. గ్లోబల్ టీ20, టీ10 లీగ్‌ల్లో క్రియాశీలంగా ఆడే అఫ్గాన్ క్రికెటర్లు పొట్టి ఫార్మాట్‌లో బలమైన జట్టే. సిరీస్‌పై ఆశలు నిలుపుకునేందుకు అఫ్గాన్ నేడు అమీతుమీ తేల్చుకోనుంది.



విరాట్ వస్తున్నాడు : 14 నెలల విరామం అనంతరం విరాట్ కోహ్లి టీ20ల్లో ఆడనున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొనసాగుతున్న కోహ్లి.. నేడు ఇండోర్‌లో టాప్ ఆర్డర్‌లో బ్యాట్ పట్టనున్నాడు. రోహిత్‌తో కలిసి ఓపెనర్‌గా వస్తాడా? నం.3 బ్యాటర్‌గా కనిపిస్తాడా అనేది చూడాలి. కోహ్లి, యశస్వి జైస్వాల్ రాకతో టాప్ ఆర్డర్‌లో ఇద్దరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మలకు తుది జట్టులో చోటు ఉండకపోవచ్చు. శివం దూబె, వాషింగ్టన్ సుందర్‌లతో బౌలింగ్ విభాగం బలం పెరగటంతో పాటు బ్యాటింగ్ లోతు పెరిగింది. నం.8 వరకు భారత్‌కు బ్యాటింగ్ బెంగ ఉండదు. నేటి మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది.

ఇక టెన్నిస్ సందడి

• నేటి నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ • బరిలో జకోవిచ్, మెద్వదేవ్, స్వైటెక్, ఒసాక

నవతెలంగాణ-మెల్‌బోర్న్ : గ్రాండ్‌స్లామ్ సందడి షురూ. ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్ నేటి నుంచి ఆరంభం. ప్రపంచ అత్యుత్తమ రాకెట్ స్టార్స్ గ్రాండ్‌స్లామ్ ట్రోఫీ అందుకునేందుకు మెల్‌బోర్న్ పార్క్‌లో సమరానికి సై అంటున్నారు. సహజంగానే మహిళల సింగిల్స్‌లో టైటిల్ కోసం స్టార్స్‌తో పాటు అన్‌సీడెడ్ క్రీడాకారిణీలు పోటీలో నిలువగా.. మెన్స్ సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్‌ను ఢీకొట్టేందుకు మిగతా ఆటగాళ్లు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.



జోకర్‌కు ఎదురుందా?! : రోజర్ ఫెదరర్, రఫెల్ నాదల్‌లతో ముక్కోణపు పోటీ నుంచి నొవాక్ జకోవిచ్ బయటపడ్డాడు. ఫెదరర్ ఆటకు వీడ్కోలు పలుకగా, గాయంతో నాదల్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు దూరమయ్యాడు. దీంతో రికార్డు 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో సెర్బియా యోధుడు జకోవిచ్‌కు ఎదురు లేదని అంటున్నారు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీని పది సార్లు సొంతం చేసుకున్న జకోవిచ్‌కు.. గత ఐదేండ్లలో మెల్‌బోర్న్‌లో టైటిల్ పోరులో ఓటమి లేదు. యువ ఆటగాళ్లు డానిల్ మెద్వదేవ్, అల్కరాజ్, జాన్ సిన్నర్‌లు జకోవిచ్‌కు పోటీ ఇస్తున్నారు. డానిల్ మెద్వదేవ్, అల్కరాజ్‌లు గతంలో గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో జకోవిచ్‌ను ఓడించారు. ఆ ఆత్మవిశ్వాసంతోనే ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌పై కన్నేశారు. డిఫెండింగ్ చాంపియన్ జకోవిచ్‌కు సులువైన డ్రా లభించింది. గ్రాండ్‌స్లామ్ మాజీ చాంపియన్లు ఆండీ ముర్రే, స్టానిస్లాస్ వావ్రింకాలు జకోవిచ్‌కు ఎదురైనా.. వరుస గాయాలు, ఫామ్‌లేమితో మునుపటి స్థాయిలో ప్రతిఘటించే పరిస్థితి లేదు.

ఫేవరేట్‌గా స్వైటెక్ : మెన్స్ సింగిల్స్ తరహాలో మహిళల సింగిల్స్ సర్క్యూట్‌ను ఎవరూ శాసించలేదు. సెరెనా విలియమ్స్ రికార్డు గ్రాండ్‌స్లామ్ విజయాలతో దిగ్గజంగా ఎదిగినా..ఎదురులేని జైత్రయాత్ర లేదు.



గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో అంచనాలకు అందని విభాగం మహిళల సింగిల్సే. సీడింగ్, ఫామ్, ర్యాంకింగ్‌తో సంబంధం లేకుండా అనామక క్రీడాకారిణిలు చాంపియన్లుగా అవతరించిన సందర్భాలు ఎక్కువే ఉన్నాయి. మాతృత్వ సెలవు నుంచి వచ్చిన జపాన్ స్టార్ నవొమి ఒసాక మెల్‌బోర్న్‌లో టైటిల్‌పై కన్నేసింది. అగ్రతార, వరల్డ్ నం.1 ఇగా స్వైటెక్ సైతం టైటిల్ కోసం పట్టుదలగా కనిపిస్తోంది. రిబకినా, సబలెంక, కోకో గాఫ్‌లు సైతం టైటిల్ రేసులో నిలిచారు. అనూహ్య ఫలితాలు వెలువడే మహిళల సింగిల్స్‌లో ఈ ఏడాది కొత్త చాంపియన్‌ను చూస్తామా? ఆసక్తికరం.

నాగల్ నిలిచాడు : గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో భారత స్టార్స్ డబుల్స్ విభాగంలో అద్భుత ఫలితాలు రాబట్టారు. కానీ సింగిల్స్ సర్క్యూట్‌లో భారత క్రీడాకారుల ప్రభావం అత్యల్పం. గత మూడేండ్లలో సింగిల్స్ విభాగంలో ఒక్క భారతీయ క్రీడాకారుడు సైతం ప్రధాన టోర్నీకి చేరుకోలేదు. చివరగా 2021 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సుమిత్ నాగల్ పోటీ పడ్డాడు. మూడేండ్ల తర్వాత మళ్లీ సుమిత్ నాగలే మెల్‌బోర్న్ పార్క్‌లో సందడి చేయనున్నాడు. అర్హత రౌండ్‌లో వరుసగా మూడో మ్యాచ్‌లో 6-4, 6-4తో విజయం సాధించిన సుమిత్ నాగల్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో వరల్డ్ నం.31 అలెగ్జాండర్ బబ్లిక్‌తో సుమిత్ నాగల్ తలపడనున్నాడు.



హైదరాబాద్ అదుర్స్

• మేఘాలయపై ఇన్నింగ్స్ విజయం



షిల్లాంగ్ (మేఘాలయ) : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్‌కు ఎదురులేదు. మేఘాలయపై ఇన్నింగ్స్ 81 పరుగులతో గెలుపొంది.. వరుసగా రెండో మ్యాచ్‌లో ఇన్నింగ్స్ విజయం నమోదు చేసిన హైదరాబాద్.. ప్లేట్ గ్రూప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మేఘాలయ తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగులకే కుప్పకూలగా.. రెండో ఇన్నింగ్స్‌లో 154 పరుగులకు ఆలౌటైంది. సచ్‌దేవ సింగ్ (53), కిషన్ (43) పోరాడినా మేఘాలయ ఇన్నింగ్స్ పరాజయం నుంచి తప్పించుకోలేదు. 36.1 ఓవర్లలో 154 పరుగులకు పరిమితమైంది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (3/45), చామ మిలింద్ (2/23), రవితేజ (2/22) రాణించారు. అంతకముందు, రోహిత్ రాయుడు (124 నాటౌట్, 226 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సులు), చందన్ సహాని (52), చామ మిలింద్ (50 నాటౌట్, 38 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగటంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలో 346/7 పరుగులకు డిక్లరేషన్ ప్రకటించింది. రోహిత్ రాయుడు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మూడో మ్యాచ్‌లో జనవరి 19 నుంచి సిక్కింతో హైదరాబాద్ తలపడనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.



ముగ్గురు ఎంపీల సస్పెన్షన్ రద్దు

- లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ తీర్మానం ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ముగ్గురు లోక్‌సభ ఎంపీల సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ తీర్మానాన్ని ఆమోదించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 143 మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ విధించగా వారిలో ముగ్గురు లోక్‌సభ ఎంపీలను ప్రివిలేజెస్ కమిటీకి పంపారు. ప్రివిలేజ్ కమిటీ రిపోర్ట్ వచ్చే వరకు వారి సస్పెన్షన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనిపై లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ ఇటీవల సమావేశమైంది. ప్రివిలేజెస్ సమావేశానికి ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు కె జయకుమార్, అబ్దుల్ ఖలీక్, విజయ్ వసంత్ హాజరై, సెషన్ సమయంలో దిగువ సభలో తమ ప్రవర్తనపై విచారం వ్యక్తం చేసిన తరువాత కమిటీ చర్యను ఉపసంహరించుకోవడానికి అంగీకరించింది. "సమావేశంలో బీజేపీ ఎంపీ సునీల్ కుమార్ సింగ్ నేతృత్వంలోని కమిటీ ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పంపింది. తదనంతరం లోక్‌సభ సెక్రెటేరియట్ వారి సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తుంది" అని ఓ ఎంపీ తెలిపారు.

పార్లమెంట్ భద్రతపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలన్న తమ డిమాండ్‌పై తమ ఆం దోళన తెలుపడంతో 14 రోజుల శీతాకాల సమావేశాల్లో లోక్‌సభ, రాజ్యసభ రెండింటికి చెందిన 146 మంది ప్రతిపక్ష ఎంపీలను ఆరు రోజుల పాటు సస్పెండ్ చేశారు. వీరిలో 100 మంది లోక్‌సభకు చెందినవారు. 46 మంది రాజ్యసభకు చెందినవారు. ఇందులో ముగ్గురు కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీలు, 11 మంది రాజ్యసభ ఎంపీల కేసులు ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేశారు.

ఆ ముగ్గురు ఎంపీలు అస్సాంలోని బార్‌పేట నియోజకవర్గం నుంచి ఖలీక్, కన్యాకుమారి నుంచి వసంత్, తమిళనాడులోని నమక్కల్ నియోజకవర్గం నుంచి జయకుమార్ డిసెంబరు 18న లోక్‌సభ నుంచి సస్పెండ్ చేయబడిన 33 మంది ఎంపీల్లో ఉన్నారు. వారు ముగ్గురూ ప్రిసైడింగ్ అధికారి కుర్చీ వద్దకు చేరుకున్నారు.

ఇదిలా ఉండగా, షెడ్యూల్ ప్రకటించబడిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశానికి ముందు, 11 మంది రాజ్యసభ ఎంపీల పునరుద్ధరణపై ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. వీరి కేసులు ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేయబడ్డాయి. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నేతృత్వంలోని ప్రివిలేజెస్ కమిటీ సమావేశానికి ప్రయత్నించినప్పటికీ కోరం లేకపోవడంతో మంగళవారం విచారణ చేపట్టలేకపోయింది.

యుద్ధోన్మాది బైడెన్‌కు ఓటేయ్యం !

- అమెరికాలో నిరసనల వెల్లువ

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షులు జో బైడెన్‌కు అక్కడి ప్రజల నుంచి ప్రతిఘటన ఎదురౌతోంది. గాజాలో మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు అన్ని విధాలా మద్దతిస్తున్న అమెరికా తీరును ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మారణకాండకు మద్దతిస్తున్న 'యుద్ధోన్మాది బైడెన్'కు ఓటేయ్యం అంటూ నినదిస్తున్నారు. ఈ ఏడాది నవంబరు 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బైడెన్ పలు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచార పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పెన్సిల్వేనియాలో శుక్రవారం ఆయన పర్యటించగా అక్కడి ప్రజానీకం పెద్ద సంఖ్యలో వ్యతిరేకత తెలియజేశారు. గాజాలో దాడులు ఆపండి..మన బిడ్డలను చంపడం ఆపండి..యుద్ధోన్మాది బైడెన్‌కు ఓటేయ్యం అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శించి ఆయనకు నిరసన తెలియజేశారు. ఇదివరకు ఆయన పర్యటించిన అన్ని చోట్లా ఇదే రీతిలో వ్యతిరేకత వ్యక్తమైంది. కొన్ని సభల్లో ఆయన మాట్లాడుతుండగానే 'గాజాలో కాల్పులు విరమణ పాటించాలి' అంటూ సభికులు పెద్ద పెట్టన నినాదాలు కూడా చేశారు.

అమెరికా అధ్యక్షుడు ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలని, మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు మద్దతు ఉపసంహరించుకోవాలని అమెరికన్లు డిమాండ్ చేస్తున్నారు. పెన్సిల్వేనియాలో నిరసనల వెల్లువతో గత్యంతరం లేక బైడెన్ అక్కడి నుంచి వెనుదిరిగారు. మరోవైపు అమెరికా ఆర్థిక స్థితి కూడా రోజురోజుకీ అధ్వాన్నంగా మారుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం రంకెలు వేస్తోందని, నిత్యావసరాల ఖర్చులు పెరిగిపోయి ప్రజలు, కష్టజీవులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో 81 ఏళ్ల జో బైడెన్, ప్రతిపక్ష నేత డొనాల్డ్ ట్రంప్ కంటే కూడా తక్కువ అప్రూవల్ రేటింగ్‌ను పొందుతున్నారు. అమెరికాలోని నల్లజాతియులు, మైనార్టీల నుంచి బైడెన్ క్రమంగా ఆదరణ కోల్పోతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడౌవుతోంది. 2020లో జో బైడెన్ గెలవడానికి సహకరించిన వీరంతా ప్రస్తుతం జో బైడెన్ పాలనపై అసంతప్తితో రగిలిపోతున్నారు. రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపిస్తాయో వేచి చూడాలి.

షిండే శివసేన గూటికి మిలింద్ దియోర !

ముంబై : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ ఎంపి మిలింద్ దియోర మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆధ్వర్యంలోని శివసేన గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. మిలింద్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సౌత్ ముంబై లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నారు. కానీ మిత్రపక్షమైన శివసేన (యుబిటి) ఆ టికెట్‌ను అరవింద్ సావంత్‌కి ఇచ్చేందుకు సిద్ధమైంది. సౌత్ ముంబై నుంచి అరవింద్ సావంత్ ఇప్పటికే రెండుసార్లు ఎంపీగా గెలిచారు. ఈ నేపథ్యంలోనే సౌత్ ముంబై సీటును ఇతర పార్టీలకు ఇచ్చేది లేదని సావంత్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మిలింద్ దియోరా షిండే ఆధ్వర్యంలో శివసేనలో చేరినప్పటికీ ఆయనకు టికెట్ ఇస్తారనే గ్యారెంటీ లేదు. సౌత్ ముంబై లోక్‌సభ సీటుకు బిజెపి అభ్యర్థి పోటీలో దిగే అవకాశం ఉంది. అయితే మిలింద్‌కు రాజ్యసభ సీటును సిఎం షిండే ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

అమెరికాలో శీతాకాల తుపానుతో కకావికలం

షికాగో: అమెరికాను శీతాకాల పెను తుపాను బెంబేలెత్తిస్తోంది. ఈ తుపాను కారణంగా మిడ్‌వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 2,400 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో 2000 సర్వీసులను రద్దు చేశారు. ఈ మేరకు అక్కడి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ పేర్కొంది. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. షికాగోలోని ఓ-హారే అంతర్జాతీయ విమానాశ్రయంలో 40 శాతం విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షికాగో మిడ్‌వే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో 60శాతం ఇన్‌బౌండ్, ఔట్ బౌండ్ విమానసేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ తుపాను ప్రభావం డెన్వర్, మిలావ్‌కీ మిచెల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపైనా ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.

తుపాను ప్రభావంతో అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలుల తీవ్రత వల్ల దాదాపు 150 మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు తెలిపారు. గ్రేట్ లేక్స్ ప్రాంతం (లేక్ సుపీరియర్, లేక్ మిచిగాన్, లేక్ హురాన్, లేక్ ఎరియే, లేక్ ఒంటారియో) లో దాదాపు 2,50,000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. ఇల్లినాయ్‌లోనూ ఇదే పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయానికే తుపాను షికాగో నగరంలోకి ప్రవేశించింది. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో అర అడుగు మేర మంచు పేరుకుపోయింది.

నేపాల్‌లో నదిలో పడిన బస్సు

- ఇద్దరు భారతీయులతో సహా 12 మంది మృతి

ఖాట్మండు : నేపాల్‌లోని లుంబిని ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వున్న బస్సు రాప్తి నదిలోకి పడిపోవడంతో 12 మంది మరణించారు. మరో 23 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో ఇద్దరు భారతీయులు వున్నారు. నేపాల్‌గంజ్ నుండి ఖాట్మండుకు బస్సు వస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఖాట్మండు పోస్ట్ వార్తా సంస్థ పేర్కొంది. గాయపడిన వారందరినీ నేపాల్‌గంజ్ మెడికల్ టీచింగ్ ఆస్పత్రిలో చేర్చినట్లు డిప్యూటీ ఇనస్పెక్టర్ సుందర్ తివారీ చెప్పారు. ప్రమాదానికి గల కారణమేంటనేది ఇంకా తెలియరాలేదు. దర్యాప్తు కోసం బస్స డ్రైవర్ లాల్ బహదూర్ నేపాలీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉద్యోగాలు కోల్పోయిన మదర్సా టీచర్లు

యూపీలో 21 వేల మందిపై ప్రభావం

యోగి సర్కారు గౌరవ వేతనాన్ని నిలిపివేసిన ఎఫెక్ట్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉపాధ్యాయుల ఆగ్రహం

లక్నో : యూపీలోని యోగి సర్కారు వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నది. అక్కడి మదర్సాలను టార్గెట్‌గా చేసుకొని కుట్రపూరితంగా ప్రవర్తిసస్తున్నది. ప్రభుత్వం గౌరవ వేతనాన్ని నిలిపివేసిన తర్వాత అక్కడి మదర్సాలలో 21వేల మందికి పైగా ఆధునిక సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోయారు. దీంతో అక్కడి మదర్సా ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోడీ సర్కారు తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు. "మేము పాలక ప్రభుత్వానికి చెందిన ఓటర్లం కాదు. లేకుంటే సుమారు 21,216 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలను లాక్కొని మాపై ఈ క్రూరత్వం చేసేది కాదు" అని మదర్సా ఉపాధ్యాయుడు మహ్మద్ ఆజం అన్నారు. ఆయన 1993 నుంచి చాలీ చాలని జీతంతో మదర్సాలో బోధిస్తున్నారు. అంటే, దాదాపు 31 ఏండ్ల సర్వీసు తర్వాత ఆయన ఉద్యోగం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ వయసులో నాకు సరైన ఉద్యోగం దొరకటం కష్టమని ఆయన వాపోయాడు. "2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు, ప్రధాని మోడీ మదర్సాలను ఆధునీకరించాలని అన్నారు. ముస్లిం యువత ఒక చేతిలో ఖురాన్, మరొక చేతిలో కంప్యూటర్ పట్టుకోవాలని ఉద్ఘాటించారు. అయితే, ఈ తొమ్మిదేండ్లలో సమాజం మొత్తానికి ఇది సుదూర కల" అని ఆజం తెలిపాడు.

యూపీలోని యోగి ప్రభుత్వం గౌరవ వేతనం (లేదా అదనపు డబ్బు) నిలిపివేయాలని నిర్ణయించింది. ఇది కేంద్రంలోని మదర్సా ఆధునికీకరణ పథకం (ఎంఎంఎస్) కింద మదర్సాలలో ఆధునిక సబ్జెక్టులను బోధించడానికి నియమించబడిన ఉపాధ్యాయులకు అందిస్తున్నది. 2016 నుంచి రాష్ట్రంలో. ఉపాధ్యాయుల వేతనాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసిన దాదాపు ఆరేండ్ల తర్వాత ఈ నిర్ణయం వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,442 మదర్సాలలోని దాదాపు 21,216 మంది ఉపాధ్యాయుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. గణితం, ఇంగ్లీష్, హిందీ, సైన్స్, కంప్యూటర్ సైన్స్ వంటి ఆధునిక సబ్జెక్టులు చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల ఆశలపైనా నీళ్లు చల్లింది. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ మదర్సా ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మెన్ ఇఫ్తేకర్ అహ్మద్ జావేద్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఆరేండ్ల క్రితం ఎంఎంఎస్ కింద కేంద్రం తన సహకారాన్ని నిలిపివేసిన తర్వాత, ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించేందుకు అదనపు రాష్ట్ర వాటాను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 5న ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. "2017లో కేంద్రం మా జీతాలను నిలిపివేసినప్పటికీ, ఆధునిక ఉపాధ్యాయులు తమ బకాయిలను పొందాలనే ఆశతో మదర్సాలలో విద్యార్థులకు బోధన కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 'అదనపు డబ్బు' మాత్రమే ఆధారం. వాటిపై ఆధారపడిన 21,000 మంది ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యుల ఆదాయం ఆగిపోయింది. మదర్సా విద్యార్థులకు ఆధునిక విద్యను అందించాలనే ప్రధాని మోడీ భావన ముగిసింది" అని ఇఫ్తేకర్ అహ్మద్ జావేద్ అన్నారు.

ఎస్పీక్యూఈఎం బడ్జెట్‌ను తగ్గించిన మోడీ

మదర్సాలలోని విద్యార్థులకు ఆధునిక విద్యను అందించే ప్రయత్నంలో, కేంద్రం 1993-94లో దివంగత హెచ్చార్డీ మంత్రి అర్జున్ సింగ్ చేత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (హెచ్చార్డీ) కింద మదర్సాలలో నాణ్యమైన విద్యను అందించే పథకాన్ని (ఎస్పీక్యూఈఎం) ప్రారంభించింది. అయినప్పటికీ, దీనిని పాలక ప్రభుత్వం మదర్సాలు, మైనారిటీలలో విద్యను అందించే పథకం (ఎస్పీఈఎంఎం)గా పేరు మార్చింది.



ఎంఎంఎస్ కింద గ్రాడ్యుయేట్ అయిన ఆధునిక ఉపాధ్యాయులకు నెలకు రూ.6వేలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన వారికి రూ.12వేలు చెల్లిస్తారు. జీతాలకు బదులుగా, ఈ ఉపాధ్యాయులు "అదనపు డబ్బు" పొందుతున్నారు. గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు రూ. 2000, పోస్ట్-గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు రూ. 3,000 జీతాలు ఉంటాయి. ఇవి కూడా సక్రమంగా రావని ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా 7,742 పాఠశాలల్లో దాదాపు 10 లక్షల మంది విద్యార్థులకు హిందీ, ఆంగ్లం, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం వంటి సబ్జెక్టులను బోధిస్తున్నారు. నమోదైన మదర్సాలలో 560 ప్రభుత్వ సహాయంతో ఉన్నాయి.

ముఖ్యంగా, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను రూ. 50 కోట్ల చొప్పున పెంచుతూ వచ్చింది. 2008-2009లో ఈ పథకానికి బడ్జెట్ రూ.125 కోట్లు. 2015-16లో బడ్జెట్ రూ.375 కోట్లు. అయితే మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌ను కేవలం రూ.120 కోట్లకు తగ్గించిందని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపించారు. ఆ మొత్తం (రూ. 120 కోట్లు) కూడా విడుదల కాలేదని యూనియన్ నాయకులు ఆరోపించారు.

ఈ ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తూ యోగి సర్కారు తీసుకున్న నిర్ణయం, మదర్సా పిల్లలకు 'ఒక చేతిలో కంప్యూటర్లు, మరో చేతిలో ఖురాన్' ఉండేలా చూస్తామని ప్రధాని చేసిన హామీని బీజేపీ అనుసరిస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిరసనల ఉధృతికి ఉపాధ్యాయుల నిర్ణయం

రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఆధునిక ఉపాధ్యాయులు లక్నోలోని ఎకో గార్డెన్‌లో గత నెల రోజులుగా "పెండింగ్ జీతాలు" డిమాండ్ చేస్తూ నిరసనలు చేస్తున్నారు. ఇప్పుడు, తాము ఆధారపడిన అదనపు డబ్బును నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గురించి తెలుసుకున్న ఉపాధ్యాయులు తమ నిరసనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నారు. "మాకు న్యాయం జరిగే వరకు పోరాడతాం. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నీ క్లియర్ చేసే వరకు మేము ఒక్క అంగుళం కూడా కదలము. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ మా బకాయిలను చెల్లించాలి" అని నిరసన చేస్తున్న ఉపాధ్యాయులు తెలిపారు.

కేజ్రీవాల్‌కు నాలుగోసారి

మద్యం పాలసీ కేసులో ఈడీ మళ్లీ సమన్లు

- ఈనెల 18న విచారణకు హాజరు కావాలని ఆదేశం

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ నాలుగోసారి సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఆయనకు ఇప్పటికే మూడు సార్లు సమన్లు అందినా.. దర్యాప్తు సంస్థ ముందు ఆయన విచారణకు హాజరు కాలేదు. దీంతో ఈడీ ఆయనకు మళ్లీ సమన్లు పంపింది. ఈ నెల 18న విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మూడు నెలల్లోపే ఆయనకు ఈడీ నుంచి నాలుగో సారి సమన్లు అందటం గమనార్హం.

రాజ్యసభ ఎన్నికలు, రిపబ్లిక్‌డే ఏర్పాట్లను కారణాలుగా పేర్కొంటూ తాను ఈనెల 3న విచారణకు ఈడీ ముందు హాజరు కాలేనంటూ కేజ్రీవాల్ తనకు మూడోసారి అందిన సమన్లకు ఇప్పటికే స్పందించారు. అలాగే, ఈడీ చర్యలపై న్యాయపరమైన అభ్యంతరాలను, ప్రశ్నలను సైతం ఆయన లేవనెత్తారు. కాగా, తాజా నోటీసును జారీ చేయటం ద్వారా ఆయనకు పంపిన సమన్లు 'చట్టానికి



అనుగుణంగా లేవు కాబట్టి ఉపసంహరించుకోవాలని' అన్న కేజ్రీవాల్ వాదనను ఈడీ తిరస్కరించింది.

ఈడీని దుర్వినియోగపరుస్తున్న బీజేపీ

ఈడీ సమన్లపై ఆప్ స్పందించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కేజ్రీవాల్ ప్రచారంలో పాల్గొనకుండా ఉండేందుకు బీజేపీ ఈడీని దుర్వినియోగపరుస్తున్నదని ఆప్ ఆరోపించింది. ఈనెల 18 నుంచి కేజ్రీవాల్ గోవాలో పర్యటించి పార్టీ నాయకులు, వాలంటీర్లతో సమావేశం కావాల్సి ఉన్నదని స్పష్టం చేసింది. ఈడీ ముందు హాజరుకావాలా, వద్దా అన్నదానిపై లీగల్ అడ్వైజర్లతో తాము చర్చిస్తున్నామనీ, దాని ప్రకారం తాము ముందుకెళ్తామని ఆప్ నాయకుడు, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు.

తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో విలియం లాయ్ విజయం

తైపే : తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో పాలక డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డిపిపి)కి చెందిన విలియం లాయ్ చింగ్-టె ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా వున్న లాయ్, కెఎంటి, టిపిపిల నుండి ముక్కోణపు పోటీని ఎదుర్కొన్నారు. పోలైన ఓట్లలో లాయ్‌కు 40.2 శాతం ఓట్లు వచ్చాయి. శనివారం కేంద్ర ఎన్నికల కమిషన్ పాక్షికంగా ఫలితాలు వెలువరించింది. ప్రతిపక్ష కెఎంటికి చెందిన హూ యూ ఓటమిని అంగీకరించారు. ఆయనకు 33.4శాతం ఓట్లు లభించాయి. విజయం సాధించిన లాయ్‌ను అభినందించారు. డిపిపిని అధికారం నుండి తొలగించలేకపోయినందుకు కెఎంటి మద్దతుదారులకు క్షమాపణలు చెప్పారు. విజయం సాధించిన వెంటనే లాయ్, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయం రచించినందుకు తైవాన్ ప్రజలను అభినందిస్తున్నట్లు తెలిపారు.

తైవాన్ ఎప్పటికీ చైనాలో అంతర్భాగమే: చెన్

తైవాన్ చైనాలో ఎప్పటికీ అంతర్భాగమేనని చైనా ఆంతరంగిక (తైవాన్ వ్యవహారాల) కౌన్సిల్ ప్రతినిధి చెన్ పునరుద్ఘాటించారు. తైవాన్ ద్వీప ప్రాంత నాయకత్వం, చట్ట సభ ఎన్నికల ఫలితాలపై ఆయన జిన్హువా వార్తా సంస్థతో మాట్లాడారు. ఈ ఫలితాలు తైవాన్ జలసంధి ప్రధాన స్రవంతి ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించలేవని అన్నారు.ప్రధాన భూ భాగంతో ఈ దీవికి మధ్య సంబంధాలు, మౌలిక భౌగోళిక దృశ్యాన్ని, అభివృద్ధి ధోరణిని ఏ విధంగానూ మార్చలేవన్నారు. తైవాన్ జలసంధి అంతటా ఉన్న ప్రజల భాగస్వామ్యాన్ని, జాతీయ పునరేకీకరణ ఆకాంక్షపై ఎలాంటి ప్రభావం చూపబోవన్నారు.

దాడులు చేసి తీరుతాం !

- తేల్చి చెప్పిన హౌతీ రెబెల్స్

సానా : తమ లక్ష్యాలపై అమెరికా, బ్రిటన్‌లు దాడి చేసినా, అవి తమని నిరోధించలేవని, ఇజ్రాయిల్‌పై తమ దాడులు కొనసాగుతాయని హౌతీ రెబెల్స్ శనివారం స్పష్టం చేశారు. త్వరలోనే మరిన్ని దాడులు జరుగుతాయని చెప్పారు. ఈ మేరకు వారొక ప్రకటన జారీ చేశారు. రాజధాని సానా, వ్యూహాత్మక ఓడరేవు నగరమైన హుద్దైదాతో సహా ఉత్తర యెమెన్‌లో చాలా భాగం రెబెల్స్ నియంత్రణలోనే వుంది. యెమెన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించి, ఇజ్రాయిల్ దురాక్రమణకు మద్దతుగా అమెరికా, బ్రిటన్‌లు సాగించిన ఈ వైమానిక దాడులను హౌతీ తీవ్రంగా నిరసించింది.

నేపాల్‌లో నదిలో పడిన బస్సు

- ఇద్దరు భారతీయులతో సహా 12 మంది మృతి

ఖాట్మండు : నేపాల్‌లోని లుంబిని ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వున్న బస్సు రాప్తి నదిలోకి పడిపోవడంతో 12 మంది మరణించారు. మరో 23 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో ఇద్దరు భారతీయులు వున్నారు. నేపాల్‌గంజ్ నుండి ఖాట్మండుకు బస్సు వస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఖాట్మండు పోస్ట్ వార్తా సంస్థ పేర్కొంది. గాయపడిన వారందరినీ నేపాల్‌గంజ్ మెడికల్ టీచింగ్ ఆస్పత్రిలో చేర్చినట్లు డిప్యూటీ ఇనస్పెక్టర్ సుందర్ తివారీ చెప్పారు. ప్రమాదానికి గల కారణమేంటనేది ఇంకా తెలియరాలేదు.

బీజేపీ ఎంపీల మెడపై కత్తి

- 40% మందికి టిక్కెట్లు హుళక్కే ?
- అభ్యర్థులకు 'అర్హతలు' నిర్ణయిస్తున్న కమలదళం
- అయినా కొందరికి మినహాయింపు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ఎంపీలలో ఆందోళన పెరిగిపోతోంది. వారిలో 40% మందికి ఈసారి టిక్కెట్లు దక్కకపోవచ్చునని వార్తలు వస్తున్నాయి. పార్టీ టిక్కెట్ కోరుకునే వారికి బీజేపీ కొన్ని కఠినమైన అర్హతలు నిర్దేశిస్తోంది. ఇదే ఆశావహుల్లో టెన్షన్ రేపుతోంది.

సార్వత్రిక ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతున్న కమలదళం అభ్యర్థుల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గట్టెక్కిన సీనియర్ నేతలకు మళ్లీ అవకాశం ఇవ్వబోతున్నారు. అలాగే సంక్లిష్టమైన నియోజకవర్గాలలో మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల తరహాలోనే సీనియర్లను దింపుతారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచినప్పటికీ వరుసగా మూడుసార్లు విజయం సాధించిన వారికి, 70 సంవత్సరాల వయసు పైబడిన వారికి కూడా మరోసారి అవకాశం దక్కవచ్చు. కొన్ని రిజర్వ్‌డ్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలను సైతం అర్హతా నిబంధనల నుండి మినహాయిస్తారట. ప్రస్తుతం ఇలాంటి ఎంపీలు 130 మంది వరకూ ఉన్నారు.

ఆ స్థానాల పైనే దృష్టి

ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు బీజేపీ నాయకత్వం ప్రధానంగా 344 స్థానాలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. ఈ స్థానాల్లో బీజేపీ ఏదో ఒక ఎన్నికలోనో లేదా గడచిన మూడు ఎన్నికల్లోనో విజయం సాధించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక శాతం ఓట్ల తేడాతో 27 స్థానాలను, రెండు శాతం ఓట్ల తేడాతో 48 సీట్లను గెలుచుకుంది. వీటిలో అత్యధిక స్థానాల్లో అభ్యర్థులను మార్చే అవకాశం ఉంది. ఇక ప్రస్తుత ఎంపీలలో 61 మంది 70 సంవత్సరాల పైబడిన వారే. వీరిలో వరుసగా మూడుసార్లు గెలుపొందిన 20 మందిని మినహాయించి మిగిలిన వారందరినీ మారుస్తారని సమాచారం.

199 స్థానాల్లో ఎప్పుడూ ఓటమే

గత ఎన్నికల్లో 224 స్థానాల్లో బీజేపీ 50% కంటే ఎక్కువ ఓట్లు పొందింది. వీటిలో 42 సీట్లలో బీజేపీ అభ్యర్థులు తమ ప్రత్యర్థులను భారీ మెజారిటీతో...అంటే 35-52% ఓట్ల తేడాతో ఓడించారు. వీటిని సురక్షితమైన స్థానాలుగా పార్టీ భావిస్తోంది. ఈ స్థానాల్లో ఈసారి యువతకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని బీజేపీ యోచిస్తోంది. గత మూడు ఎన్నికల్లో టిక్కెట్ల పంపిణీ, అనుసరించిన వ్యూహాలను కమలనాథులు విశ్లేషిస్తున్నారు. 95 నియోజకవర్గాల్లో పార్టీ వరుసగా మూడుసార్లు గెలిచింది. 173 స్థానాల్లో రెండుసార్లు, 76 స్థానాల్లో ఒకే ఒకసారి విజయం సాధించింది. మొత్తంగా 344 స్థానాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు బీజేపీ గెలుపొందింది. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే 199 స్థానాల్లో ఆ పార్టీ ఒక్కసారి కూడా గెలవలేకపోయింది.

కేంద్ర మంత్రులకు బాధ్యతలు

కొన్ని కీలక రాష్ట్రాల్లో భాగస్వామ్య పార్టీలతో తెగతెంపులు చేసుకున్న తర్వాత గత ఎన్నికల్లో బీజేపీ కొన్ని సీట్లను కోల్పోయింది. వీటిపై మరింత దృష్టి సారించి ఉంటే మెరుగైన ఫలితాలు వచ్చి ఉండేవని పార్టీ వ్యూహకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే హోం మంత్రి అమిత్ షా సహా సుమారు యాభై మంది కేంద్ర మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఒక్కొక్కరికి రెండు నుండి మూడు స్థానాలు కేటాయించారు. పశ్చిమ బెంగాల్, అసోం, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. తెలంగాణలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ముఖాముఖి పోరు తమకు లాభించవచ్చునని పార్టీ వర్గాలు అంటున్నాయి.

పార్టీ బలహీనంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఫిబ్రవరి మొదటి వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది. ప్రధాని, హోం మంత్రి వంటి అగ్రనేతల పేర్లను కూడా అప్పుడే ప్రకటించవచ్చు. రాజ్యసభకు చెందిన సీనియర్ మంత్రులను, ఆయా రాష్ట్రాల్లో బలమైన నేతలను పార్టీ బలహీనంగా ఉన్న చోట్ల బరిలో దింపవచ్చునని సమాచారం.

ఉత్తర భారత్ కప్పేసిన మంచు దుప్పటి

- ఢిల్లీలో భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ : ఉత్తర భారత్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్ మీదుగా ఈశాన్య భారత్ వరకు విస్తరించి ఉన్న పొగమంచు దృశ్యాలతో కూడిన ఉపగ్రహ చిత్రాలను భారత వాతావరణ శాఖ (ఐఎండి) విడుదల చేసింది. శీతల గాలుల ధాటికి వయస్సు పైబడినవారు, చిన్న పిల్లలు వణికిపోతున్నారు. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ..హర్యానాలోని నార్నాల్‌లో శనివారం కనిష్ఠంగా 3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పంజాబ్‌లోని అమృత్‌సర్, లుథియానా, పాటియాలలోనూ వరుసగా 7.2, 4.9, 5.4 డిగ్రీ సెల్సియస్ చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఛండీగఢ్‌లో శనివారం తెల్లవారుజామున 6.8 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాజస్థాన్‌లోనూ చలిపులి పంజా విసురుతోంది. ఇక్కడి అల్వార్, కరౌలీ ప్రాంతాల్లో శనివారం ఉదయం అత్యల్ప ఉష్ణోగ్రత 3.9గా నమోదైంది. జైపూర్‌లో 8.5 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. బీహార్‌లోనూ చలి ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు రాష్ట్ర మంతటా 10 డిగ్రీల కంటే తక్కువగానే నమోదు కావడం విశేషం. కాగా హర్యానా, ఢిల్లీ, మధ్యప్రదేశ్, బీహార్, అస్సామ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కూడా పొగమంచు కురిసిందని ఐఎండి తెలిపింది.

ఢిల్లీ, పంజాబ్‌కు రెడ్ అలెర్ట్ జారీ

దేశ రాజధాని ఢిల్లీని చలి వణికిస్తోంది. రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. శనివారం ఢిల్లీలోని శివారు ప్రాంతమైన అయా నగర్‌లో మెహ్రౌలి - గుర్గావ్ రోడ్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 3 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గింది. వరుసగా రెండోరోజైన శనివారంరోజు కూడా అత్యంత చలి తీవ్రత ఎక్కువగా ఉన్న రాత్రిగా నమోదైంది. చలి, దట్టమైన పొగమంచు పరిస్థితుల దృష్ట్యా భారత వాతావరణ శాఖ శనివారం (ఐఎండి) రెడ్ అలర్ట్ ప్రకటించింది. వాతావరణ పరిస్థితుల రీత్యా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి వెళ్లే 18 రైళ్లు 1 నుంచి 6 గంటలపాటు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగమంచు మంచు వల్ల దృశ్యమానత సరిగ్గాలేకపోవడం వల్ల ఢిల్లీ విమానాశ్రయంలోని పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈరోజు ఉదయం 5.30 గంటలకు ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ ప్రధాన వాతావరణ కేంద్రం వద్ద 200 మీటర్ల దృశ్యమానత ఉంది. ఇక ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకున్న దృశ్యాలు కనిపించాయి. శనివారం ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలినాణ్యత స్థాయిలు 365గా నమోదైనట్లు సెంట్రల్ కాలుష్య నియంత్రణా బోర్డు (సిపిసిబి) సమాచారం తెలిపింది. ఢిల్లీతోపాటు పంజాబ్ రాష్ట్రానికి ఐఎండి రెడ్ అలర్ట్ జారీ చేసింది. పొగమంచు కారణంగా హర్యానా, చండీగఢ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. కాగా, శుక్రవారం రాత్రి ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 3.9 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. లోడి రోడ్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 3.4 డిగ్రీలు, సఫ్దర్‌జంగ్‌లో 3.6, రిడ్జ్‌లో 3.9 పాలంలో 5.8 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు ఐఎండి తెలిపింది.

వైసీపీకి ఎంపీ బాలశౌరి రాజీనామా

మచిలీపట్నం: వైసీపీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం లేఖను పంపారు. ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితునిగా పేరున్న బాలశౌరి రాజీనామా ప్రాధాన్యత సంతరించుకుంది. బాలశౌరికి, మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని)కి మధ్య ఆధిపత్య పోరు సాగింది. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య (ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు) భవన్ నిర్మాణానికి (యూనియన్ బ్యాంకు కార్యాలయం) ఎంపి చొరవతో రూ.40 కోట్లు మంజూరైనా కార్పొరేషన్లో ప్లాన్ అప్రూవల్ కాకుండా నాని అడ్డుపడ్డారనే విమర్శలు వచ్చాయి. ఎన్నికల నేపథ్యంలో వైసిపి అధిష్టానం విడుదల చేసిన నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల రెండో జాబితాలో నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను మచిలీపట్నం ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. మూడో జాబితా విడుదలైనా మచిలీపట్నం ఎంపీ బాలశౌరికి పేరు లేకపోవడంతో ఆయన కినుక వహించారు. ఈ క్రమంలోనే వైసిపికి రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మళ్లీ మచిలీపట్నం ఎంపీ స్థానం నుండే పోటీ చేసేందుకు ఆయన జనసేన పార్టీ, టీడీపీ నేతలను సంప్రదిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

పిఓకెలో బ్రిటీష్ హై కమిషనర్ పర్యటన

- నిరసన తెలియచేసిన భారత్

న్యూఢిల్లీ : పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె)లో బ్రిటీష్ హై కమిషనర్ జేన్ మారియట్ పర్యటనను భారత్ తీవ్రంగా, అభ్యంతరకరకరంగా పరిగణించిందని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నెల 10న బ్రిటన్ విదేశాంగ శాఖ అధికారితో కలిసి మారియట్ పిఓకె ప్రాంతంలోని మీర్పూర్ నగరంలో పర్యటించారు. భారత్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను ఇలా ఉల్లంఘించడం ఆమోదయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. ఈ ఉల్లంఘనపై భారత్‌లో బ్రిటీష్ హై కమిషనర్‌కు భారత విదేశాంగ కార్యదర్శి తీవ్ర నిరసన తెలియచేశారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని విదేశాంగ శాఖ ట్వీట్ చేసింది. గతేడాది అక్టోబరు 7న పిఓకెలో అమెరికా రాయబారి ఇదే రీతిలో పర్యటించారు. ఆ పర్యటనను కూడా భారత్ తీవ్రంగా ఖండించింది.